# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Sixth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 22nd August, 1969.*

The House met at Half-Past Eight of the Clock.

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

### FIRING AT CUMBUM

151

* 98 (1263) Q.--Sri P. Subbaiah (Yerragondipalem)--Will the hon. Chief Minister be pleased to state :

(a) whether a firing took place at Cumbum on 3-10- 1968 ;

(b) if so, how many dead ; and

(c) whether a judicial probe is ordered into the incident ?

The Minister for Home deputised the Chief Minister and answered the questions.

( Sri J. Vengala Rao ): (a) Yes, Sir.

(b) Two persons died, Sir.

(c) No Sir. But the Additional District Magistrate, Kurnool has conducted a magisterial enquiry into the incident.

### DEATH OF CHINA OBAIAH

152—

* 1006 (1528-X) Q. Sarvasri A. Madhava Rao (Nellore) and C. Jangareddy (Parkal) :—Will the hon. Chief Minister be pleased to state :

(a) whether it is a fact that one China Obaiah, Vice-President of Cumbum, Kurnool district was shot dead on the day following Vijayadasami day of this year, by a person from the mosque, while he was accompaying a procession' and besides him another person also was shot dead ;

(b) is it a fact that post-mortem certificate has not been released so far ;

(c) whether any police firing order was given by the Magistrate on duty and is it also a fact that the Deputy Superintendent of Police who was following the procession ordered the constables to enter the mosque soon after noticing the pelting of stones and that the Sub-Inspector did not allow the constables to enter and in the meanwhile the culprit escaped in a vehicle belonging to Agricultural University; and

(d) whether the Government is aware that the situation is tense and what are the steps taken to control the situation ?

Sri J. Vengala Rao :—(a) On account of opening of fire by police on the intervening night of 2/3rd October, 1968 at Cumbum village, Kurnool District two persons died one of whom was Kethu Obaiah, Vice-President of Cumbum Panchayat.

(b) No, Sir. There has not been any unreasonable delay in the issue of post-mortem certificate.

(c) The Sub-Divisional Magistrate, Markapur, who was present on the scene, did not give orders for opening of fire. The mob armed with pegs advanced towards police and the mosque hurling stones. The police constables received stone hits and fell down. Apprehending danger to his life or imminent likelihood of sustaining grievous injuries, the Armed Reserve P. C. 634 fired twice in self defence one shot in the air and the other into the crowd. A bullet accidentally hit Kethu Obaiah. Four others also sustained injuries of whom one died later. Immediately after the firing, the Dy. Supdt. of Police asked the Circle Inspector of Police to enter the Mosque and search for the offenders. As the Circle Inspector of Police did not move immediately, the Dy. Supdt. of Police himself entered the mosque and searched for the miscreants. Then the Circle Inspector of Police also went into the mosque. But the miscreants escaped through the rear exit of the mosque. There is no evidence to hold that the "culprits" escaped in a vehicle belonging to the Agricultural University.

(d) Adequate reinforcement was rushed to Cumbum to control the situation. The position has returned to normal now.

శ్రీ పి. సుబ్బయ్య:—ఆర్డర్ మేజిస్ట్రేట్ యిచ్చినటువంటి ఫైండింగ్స్ చెప్పగలరా ?

శ్రీ జె. వెంగళరావు:—అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, కర్నూల్ విచారించి ఫైండింగ్స్ యిట్లా యిచ్చారు.

1. That the opening of fire by the Police constable 634 was in self defence and was justified and the force used was minimum necessary;

2. Kethu Obiah was hit accidentally by a bullet emanated from the rifle of the A.R.P.C. 634.

3. The Inspector of Police did not go throngh the bandobust arrangements made in the previous years ond requisitioned sufficient force,

4. The deployment of avilable force by the D. S. P. was not satisfactorily planned and organised.

5. That the Police Officers were panick stricken and did not handle the situation arising out of the firing with the requisite firmness and fore-sight

6. The S. D. M. Markapnr who should have tackled the situation led from his post on the plea of some injuries which were late proved to be only minor. His departure from Cumbum was wholly unwarranted.

శ్రీ సి. హెచ్. వెంగయ్య (పత్తిపాడు): —అధ్యక్షా, సరే, మేము ఏదీ అడిగినప్పటికీ అది అసత్యం అని మంత్రిగారు చెబుతారనుకోండి. పోలీసు [illegible] బయటివారు చేసినారని, దీనికి పోలీసువారు మేము చేసినామని ముందుకు వస్తున్నారు అని దానిని ప్రభుత్వం బలపరుస్తున్నదని చాలా విస్తృతంలు ముఖ్యమంత్రిగారికి యిచ్చినారు. దానిమీద [illegible] జరిగిందా? రెండవది సి. ఐ. డి. విచారించినమీదట ఫోటోలు అతను యిదికాల్చలేదని రిపోర్టువచ్చినది. ఆరిపోర్టు సభముందు పెట్టడానికి సిద్ధముగా ఉన్నారా?

శ్రీ జె. వెంగళరావు: —అధ్యక్షా, వెంగయ్యగారు చెప్పారు, ఏమి చెప్పినా నేను సత్యంగాదని అంటున్నాను. నేను రిపోర్టు చదివి వినిపించాను. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సక్రమంగా బందోబస్తు లేకపోవడంగురించి డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ రిపోర్టు యిచ్చారు. డి. ఎస్. పి. సరియైన ప్రికాషన్సు తీసుకోలేదని చెప్పారు. డిస్ట్రిక్ట్ [illegible] వెళ్ళిపోయారు అని, డ్యూటీ సక్రమముగా చేయలేదని, రిపోర్టు ఉన్నది. చర్య తీసుకోనవలసినదని ఐ. జి. పి. కి రివిన్యూ [illegible] జరిగింది. వారి చేసినది సమర్థించలేదు. దీనిలో [illegible] వచ్చింది. సి. ఐ. డి. ఎంక్వయిరీచేశారు. డి. ఐ. జి. అనంతపూర్ ఎంక్వయిరీ చేశారు. బుల్లెట్ [illegible] అని ప్రూఫ్ అయినది. అదికూడా కరెక్టు కాదు.

Sri G. Sivayya (Puttur) :—Sir, the Minister has not answered specifically to these points, Whether there was firing from the mosque, whether the post mortem certificate has been obtained, and if not the reasons for the delay. Another thing is the Sub Inspector of Police did not allow the constable to enter...to enable the culprits to escape. ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు: —అది 3 వ తారీఖున తెల్లవారు ఝామున జరిగింది. 4 వ తారీఖున పోస్టుమార్టెం కోసం పంపించడం జరిగింది. 10 వ తారీఖునాడు సర్టిఫికేటు వచ్చింది. మాస్కులోనుంచి ఫైరింగ్ అయినదని అన్నారు. అది కరెక్టు కాదు. కానిస్టేబిల్ 684 రైఫిల్‌నుంచి ఫైర్ కావడం వల్ల ఓబయ్య అనే ఆయన చచ్చిపోయాడు. సబ్ ఇన్‌స్పెక్టర్ అన్నారు. అది సరికాదు. సర్కిల్ యినిస్పెక్టర్ అక్కడ ఉన్నాడు. అతను డ్యూటీ సక్రమంగా చేయలేదు. సర్కిల్ యినస్పెక్టర్‌ను ఎంటర్ కమ్మని డి. ఎస్. పి ఆర్డరు యిస్తే ఎంటరు కాలేదు డి.ఎస్.పి. స్వయముగా మాస్కులో ఎంటరై చూసాడు. ఎవరూ దొరక లేదు.

మిస్టర్ స్పీకర్: —కాన్‌స్టబుల్ 684 పేరు ఏమిటి?

శ్రీ జె. వెంగళరావు: —పేరు గురించి ఫోగట్టా యిక్కడ లేదు.

Mr Speaker :—That is very important and he knows it. One constable has come forward and admitted that he was responsible for firing. Is it not? What is the name of the constable, I am asking?

Sri J. Vengal Rao :—He is Hindu, Sir.

Mr. Speaker :—Because that was a conflict..

Sri J. Vengal Rao :—It was a conflict between Hindus and Muslims. I am speaking subject to correction.
పేరు ఇక్కడ లేదు. నేను తప్పించి చెబుతాను. బయటవాళ్ళు ఇతను హిందూ అనుకుంటాము.

మిస్టర్ స్పీకర్ :—మీకు ఎవరికైనా తెలుసునా?

శ్రీ సి. హెచ్. వెంగయ్య :—ఆ కానిస్టేబిల్ హిందూ.

శ్రీ సి. వి. కె. రావు :—(కాకినాడ) అక్కడ ఉన్నటువంటి ఆఫీసర్లవల్ల డెరెలెక్షన్ ఆఫ్ డ్యూటీ జరిగిందంటున్నారు. రిపోర్టు వచ్చిందంటున్నారు. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు. డెరెలెక్షన్ ఆఫ్ డ్యూటీ అంటే ఫైరింగ్ కూడా తప్పే కదా? దాని గురించి ప్రోబ్ చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడే చెప్పాను. ఫైరింగ్ సెల్ఫ్ ప్రొటెక్షన్ కోసం జరిగింది అని. డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్ ఎంక్వయిరీలో ఉంది. డి. ఎస్. పి. సర్కిల్ ఇనస్పెక్టర్ డ్యూటీ చేయకపోవడం వల్ల సిట్యుయేషన్ మిస్ హ్యాండిల్ చేసినందువల్ల వారిద్దరిపైన యాక్షన్ తీసుకోవలసిందని ఐ. జి. పి. కి గవర్నమెంటు వ్రాసినది. యాక్షను ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి. ఆర్. డి. ఓ మీద యాక్షన్ తీసుకోవలసినదని రివిన్యూబోర్డుకి వ్రాశాము.

శ్రీ డి. వెంకటేశం :—జుడిషియల్ ఎంక్వయిరీలో, చనిపోయిన చిన్న ఓబయ్య ఫైరింగ్ కి కారకులని తేలినదా? లేక వారికి ఈ సందర్భంలో ఏదయినా అటాచ్మెంట్స్ ఉన్నాయా, లేవా?

శ్రీ జె. వెంగళరావు :—జుడిషియల్ ఎంక్వయిరీ జరగకముందే ఒక కంప్లయింట్ వచ్చింది. ఓబయ్య చనిపోయింది కానిస్టేబుల్ కాల్చడంవల్ల కాదు, బయటవారు మాస్కులోనుంచి ముస్లిం కాల్చారని వచ్చింది. సి. ఐ. డి. డి.ఐ.జి. ఎంక్వయిరీ చేశారు. అది ఒక్కటే కాకుండా అడిషనల్ మాజిస్ట్రేట్ కూడా ఎంక్వయిరీ చేసి అది కరెక్టు కాదు. కానిస్టేబిల్ బులెట్ వెళ్ళినదానివల్లనని అడిషనల్ డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్ కన్ఫర్మ్ చేశారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :— కాల్పులు జరిగి యిప్పటికి 10 మాసాలయినది. మంత్రిగారు సమాధానం యిస్తూ పోలీసులు తమ డ్యూటీ సక్రమంగా నెరవేర్చలేదని వారిపైన చర్యలు తీసుకోమని ఎంక్వయిరీలో వ్రాశారని చెప్పారు. రివిన్యూబోర్డుకి ఆర్డర్సు పంపించామన్నారు. ఎప్పుడు పంపించారు? ఎంత టైము పట్టింది? ఇప్పుడు ఏ స్థితిలో ఉంది. ఇంకా ఎంత టైము పడుతుంది? సత్వరచర్య తీసుకుంటారా?

శ్రీ జె. వెంగళరావు :— ఎంక్వయిరీ అయిపోయింది. మేజిస్ట్రేట్ ఎంక్వయిరీతో కలెక్టరుగారు అగ్రీఅయినారు. గవర్నమెంటు కూడా అగ్రీ అయినది. దాని తరువాత ఐ. జి. పికి రివిన్యూబోర్డుకి వ్రాశాము.

శ్రీ ఎ. మాధవరావు:— అధ్యక్షా, ప్రొసెషన్ పోతూ వుంటే అక్కడ మాస్క్ మీద దాడి చేసినందువల్ల పోలీసు ఫైర్ ఓపెన్ చేశారన్నారు. పీస్ఫుల్ ప్రొసెషన్ పోతూ వుంటే మాస్క్ లోనుంచి ఏమైనా గలాటా జరిగినదా?

సి. ఐ. డి రికార్డ్స్ ఆఫ్ డ్యూటీ లో వున్నారు. డిప్యూటీ సూపరింటెండెంటు లోపలకి పోవాలనుకొన్నప్పుడు ... పోనివ్వకుండా లోపలనుంచి దీనినంతా జరిపారు అనే విషయమును గురించి ఆలోచించారా? బుల్లెట్‌ని ఎగ్జామినేషనుకు పంపించి దాని రిజల్టు పొందారా?

శ్రీ జె. వెంగళరావు: — ఈ ప్రొసెషను 2వ తేది రాత్రి 11 గంటలకు కన్యకా అమ్మవారి ఆలయమునుంచి బయలు దేరి మాస్క్ కి 12.10 గంటలకు వెళ్లినది. అక్కడనే ఒక అరగంట మేళాలు, డాన్సు పార్టీ చేస్తున్న సమయములో, వారు ముందుకు వెళ్లుతున్నప్పుడు మాస్క్ లోనుంచి సోడా బుడ్లు, రాళ్లు విసరడమువల్ల గాయాలు తగిలి. మిగతా మార్చి మాస్క్ మీదకు రావడముతో మాస్క్ లోకి ఎంటర్ అయి వారిని అరెస్ట్ చేయవలసినదని డి. యస్. పి. ఆర్డర్ ఇస్తే సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎంటరు కాకపోతే ఆ తరువాత డి. యస్. పి లోపలకు వెళ్లినారు. మేజిస్ట్రేట్ ఎంక్వయిరీ చేసి అదే బుల్లెట్ అని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అధ్యక్షా, ఏ మ్యూనల్ టెన్షన్స్ వచ్చినప్పుడు ఆఫీసర్సు కాస్త తొందరపడితే దానివల్ల ప్రభుత్వము అప్రతిష్ట పాలు కావస్తున్నది. అలాంటి ఆఫీసర్ల మీద ఏమి చర్య తీసుకోడానికి ప్రయత్నము చేస్తున్నారు? అనేక పర్యాయములు ఆ ఆఫీసర్సు పార్టిజాన్ అయిపోయి కాల్చి పారవేసిన చోట్లు వున్నవి. ఇటువంటి విషయాలలో జనరల్ గా ఏమైనా చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు: — సక్రమముగా కంట్రోల్ చేయలేక పోయారు. చిన్న దెబ్బ తగిలినంత మాత్రాన డ్యూటీ మరచిపోయి పారిపోయాడు. ఆర్. డి. ఒ సక్రమముగా డ్యూటీ చేయలేదని రిపోర్టు వచ్చినది. గవర్నమెంటు ఈ రిపోర్టుతో అగ్రీ అయినది. వారి మీద కఠినమైన చర్య తీసుకొంటున్నాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): — అధ్యక్షా, సి. ఐ. పైన, డెప్యూటీ కలెక్టరుపైన యాక్షను తీసుకోవాలని ఎప్పుడు నిర్ణయించారు? బోర్డు ఆఫ్ రెవెన్యూకు, ఐ. జి. పి. కి ఎప్పుడు పంపించారు?

శ్రీ జె. వెంగళరావు: — ఆ డేట్ లేదు. తెప్పించి చెబుతాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి): — అధ్యక్షా, ప్రొసెషన్ వస్తూ, మాస్క్ దగ్గరకు వచ్చిన తరువాత డాన్సు కార్యక్రమాలు జరిగినప్పుడు మాస్క్ లోనుంచి సోడాబుడ్లు వచ్చినందువల్ల తగాదాకు ఆస్కారము కలిగినది అంటున్నారు. ఆ మసీదుముందునుంచి ఇలాంటి ప్రొసెషన్స్ పోకుండా వుండే ఆచారము అక్కడు నట్లు మంత్రిగారికి తెలుసునా? ఈ డాన్సు కార్యక్రమానికి అక్కడ ఎక్కువ సేపు అవకాశము యిచ్చినందువల్ల ఇటువంటివి జరిగే సందర్భము ఏర్పడినది. గవర్నమెంటు ఏమి చర్యలు తీసుకొన్నది చెప్పగలరా?

శ్రీ జె. వెంగళరావు: — తగాదా దీనికోసము వచ్చినవి కాదని ఇందాక మనవిచేశాను. గత 12 సంవత్సరాలనుంచి ముస్లిమ్స్ హిందువుల మధ్య ఏదే ఇస్యూ వచ్చినప్పటికీ కమ్యూనల్ కలర్ ఇచ్చే పరిస్థితి జరుగుతోంది. అక్కడున్న ఆర్. డి. ఒ. పోలీసువారు సక్రమముగా యాక్ట్ చేయకపోవడమువల్లనే ఇది జరిగినదని మేజిస్ట్రేట్ రిపోర్టు వచ్చింది. దాని ప్రకారము చర్య తీసుకొంటున్నాము.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, అక్కడున్న ఆర్.డి.యస్.పి.గారు తమ ధర్మాన్ని నిర్వహించనట్లు ముఖావు అయినట్టు అన్నారు. రెవిన్యూ బోర్డుకు, ఐ.జి.పి.కి ఎప్పుడు వ్రాశారు? ఇప్పటికైనా వారిని సస్పెండ్ చేశారా?

శ్రీ జె. వెంగళరావు :— ఆ తేదీ లేదని చెప్పాను కదా. వారి మీద యాక్షను తీసుకోవాలని వ్రాశాము. ఏమి అయినది చెప్పమంటే రేపు ఉదయము చెబుతాను. సి.ఐ.; డి. యస్. పి. ని సస్పెండు చేయాలని ఐ.జి.పి.కి, ఆర్.డి.ఓ. ని సస్పెండు చేయాలని రెవెన్యూ బోర్డుకు వ్రాసి పంపించాము.

MACHIPURI-BHIMAVARAM ROAD

153 -

* 801 (7400) Q.-- Sarvasri R. R. Satyanarayana Rao and P. Seshavataram (Palacole):--Will hon. the Deputy. Chief Minister be pleased to state:

(a) whether in view of the dilapidated condition of Machipuri Bhimavaram part of Narasapuram Bhimavaram (*via*) Kopparu road in West Godavari district, any steps have been taken for the repair of the same ; and

(b) if not. when the steps will be taken?

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao): -(a) Yes, Sir.

(b) Does not arise in view of (a) above.

శ్రీ పి. శేషావతారం :—అధ్యక్షా, ఈ రోడ్డు బాగా పాడైపోయినది. భీమవరంనుంచి నర్సాపురం 17 మైళ్ళు. దీనిలో 8 మైళ్ళు తారు రోడ్డు వుంది. మిగిలిన 8 మైళ్ళు పాడైపోయినది. వెంటనే చర్య తీసుకొంటారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—సభ్యులు అక్కడ వెళ్ళి చాల కాలమైనదేమో. ఒక లక్ష 69 వేలు ఖర్చు అయినది. మార్చి 1969 నాటికి పని పూర్తి అయిపోయినది. దానిలో 17 మైలునుంచి 18 మైలు వరకు బ్లాక్ టాప్ బాగా వున్నది, అది బాగావున్నది. 10 మైలు నుంచి 17 మైలు వరకు వాటర్ బౌండ్ మెకాడమ్ రోడ్ వున్నది. బ్లాక్ టాప్ చేయించాలని ఎస్టిమేట్సు చేయిస్తున్నారు.

ROAD FROM KAKINADA TO SEELERU

154—

* 455 (2042)Q.--Sri Ch.Mallikharjuna(Yellavaram):—Will the hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government propose to provide highway road facilities from Kakinada in East Godavari district to Seeleru in the agency area of Visakhapatnam district and to convert the following forest roads into highway roads ; (i) the road from Pedavodisa Karra on the Addatheegala-Ramavaram road in the agency area of East Godavari district upto Marripakalu *via*.. Ch edipalem in the Visakhapatnam agency area: (ii the road between Gudem in the Vis khapatnam agency area and Chapagedda and to construct a new read of six miles length from Mrripakalu to Chapagedda ; and

(b) whether the Highways department has requested the forest department and taken over this road; if not when the same will be taken over?

Sri J. V. Narasinga Rao: (a) There is no proposal to provide highway from Kakinada to Sileru and to take over the forest roads to the control of Roads and Buildings Department.

(b) Does not arise.

(శ్రీ) పి. వి. [illegible] :— అధ్యక్షా, కాకినాడనుంచి అడ్డతీగలకు రావాలంటే చాలా కష్టము అవుతున్నది. గోకవరంనుంచి మర్రిపాకల రోడ్ వేస్తారు అంటున్నారు దానిని అమలు చేయడానికి అవకాశము వుంటే గిరిజన ప్రజలకు సౌకర్యవంతంగా వుంటుంది. అటువంటి సౌకర్యము కలిగే ఏర్పాటు చూస్తారా?

(శ్రీ) జె. వి. నరసింగరావు :— కాకినాడనుంచి సీలేరు వెళ్లడానికి రెండు మార్గాలున్నవి. 1.118 మైళ్లు రోడ్, 2.158 మైళ్ళు రోడ్, వరుసగా 3 145 మైళ్ళ రోడ్ అన్నగార్ తీసుకొనడమునకు 110 మైళ్ళు అవుతుంది. ఆ కాస్త నిర్మించడానికి ఖర్చు అవుతుంది 1 కోటి 50 లక్షలు. ఈ పని తీసుకోవాలని ఎంత ఉత్సాహము వున్నా ధనాభావమువల్ల తీసుకొనే పరిస్థితి లేదు

(శ్రీ) ఎమ్. వీరభద్రరావు (పత్తిపాడు) :— అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీ రోడ్లను డెవలప్ చేయడానికి ధనాభావము అంటున్నారు. ఇదే విధంగా అన్ని జిల్లాలలో చేస్తున్నారా? లేక తూర్పు గోదావరి జిల్లాకే ధనాభావము అంటున్నారా?

(శ్రీ) జె. వి. నరసింగరావు :— అన్ని జిల్లాలలో కోట్లు ఖర్చుపెట్టిన తరువాత కూడ ఏజన్సీ రోడ్డును పూర్తి చేయడానికి రాదాపు 162 లక్షలు కావలసివుంటుంది. సాధ్యమైనంతవరకు ప్రయత్నము చేస్తూ వచ్చాము. ఇది ఇండియా గవర్నమెంటు బాధ్యత. ఆర్టికల్ 2651 క్రింద ఏజన్సీ రోడ్డును డెవలప్ చేయవలసిన బాధ్యత వారిపైన వున్నది. స్వయముగాపోయి ఢిల్లీలో వారిని కలిసాను. ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించిన మినిష్టర్‌ను కలిసాను. ఇక్కడకూడ సంప్రదింపులు చేస్తున్నాను.

### DAM ACROSS DOMALAVARIGEDDA

155—

* 870 (1416) Q. Sri K. Govinda Rao (Put by Sri P. Subbaiah) Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether a Dam was constructed across the Domalavarigedda in the village of Marupalli in Srungavarapukota taluk, VisakhaPatnam district by the villagers themselves at their own cost in the year 1958 ;

(b) if so, whether the Government ordered that the dam should be got removed ;

(c) if so, for what reasons ;

(d) whether any extent of the registered ayacut is being affected by the construction of the said dam; and

(e) whether an old dam constructed by the then Vizianagaram Estate authorities was breached prior to 1958 ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :— (a) No Sir. The dam was constructed by one Sri Papala Jama Raju of S. Kota in 1958 at his own cost.

(b) No, Sir.

(c) Does not arise.

(d) No, Sir.

(e) Yes, Sir.

శ్రీ జి. వి. అప్పారావు (జామి) :— అధ్యక్షా, బి. కి. లేదు అని చెప్పారు. ఆనాడున్న జాయింటు కలెక్టరు కరీమ్‌గారు విచారణచేసి పంపిన రిపోర్టును రివర్స్ చేస్తూ కలెక్టరు పంపిన రిపోర్ట్ మంత్రిగారి దగ్గర వున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆ రిపోర్టు విషయము అట్లా వుండగా ఇది గ్రామస్థులు కట్టినదికాదు, ఒక రాజుగారు కట్టారు. ఇది వుండాలా తీసివేయాలా అని చాల తర్జనభర్జన జరిగింది. దానివల్ల క్రింది చెఱువులకు నీటి అభ్యంతరము వస్తుందనే సూచన వచ్చినది. తరువాత విచారణచేస్తే అట్లా లేదని అన్నారు. దీని విషయములో కూడ ఎస్టిమేట్ కమిటీ శ్రద్ధ తీసుకొనడము జరిగింది. ఇప్పుడు వేరే ఎస్టిమేటు వేసి కట్టాలని వుంది.

శ్రీ జి. వి. అప్పారావు :— దానిని ప్రభుత్వంవారు కట్టించే దానికి ఏర్పాటు చేస్తున్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— దానికి గొప్ప ప్రయత్నము జరిగినట్లు వున్నది, కట్టే దానికి ఆలోచనలో వున్నట్లు వున్నది.

శ్రీ జి. వి. అప్పారావు :— ఎస్టేటు టైములో అక్కడ గట్టు వుండేది. అది కొట్టుకుపోయిన తరువాత అనేకసార్లు ఎస్టేటు వారికి, గవర్నమెంటుకు చెప్పుకొన్నప్పటికి అప్పుడున్న పాముల పెమ్మరాజు అను వ్యక్తి......

Sri P. Thimma Reddy :—Sir, in this it is stated that the suit was dismmissed and the damage was in no way detrimental to the registered ayacuts and in view of the request of the Chairman, Estimates Committee, the Superintending Engineer, Investigation Circle, Guntur has been requested to take up investigation of the scheme.

### SUSPENSION OF PATWARI

156—

* 296 (7321) Q.—Sarvasri Vavilala Gopalakrishnayya (Sattenapalli) and K. Anjina Reddy (Hindupur) :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the Deputy Collector of Mahaboobabad, Warangal district conducted enquiry and placed under suspension Kodari Narayana, Patwari of Mahmoodpatnam of the said taluk on the charge of misappropriation of amounts collected illegally from the ryots in the name of Government Revenue assessment ;

(b) whether it is a fact that the very same village officer was again appointed as Gumastha patwari in that village by the Government ;

(c) if so, the reasons for such appointment; and

(d) whether the Government propose to refund the money illegally collected from the ryots ?

Sri P. Thimma Reddy :— (a) to (c) The Revenue Divisional Officer, Mahabubabad dismissed the Patwari of Mahmo dpatnam on 7-10-1967 on charges of misappropriation of Government money. The District Revenue Officer also confirmed the orders. When the Patwari filed an appeal before the Board of Revenue, the Board of Revenue stayed the orders of the Revenue Divisional Officer as confirmed by the District Revenue Officer Warangal Finally the Board of Revenue set aside the orders of the Revenue Divisional Officer as confirmed by the District Revenue Officer owing to certain irregularities in the proceedings of the subordinate authorities and remanded the case for fresh disposal.

The question of refunding the money will be considered after the charges against the patwari are finally disposed of.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ప్రొసిజరల్ ఇరెగ్యులారిటీస్‌లో జరిగిన ఫ్రాడ్ కూడ తప్పించుకుని పోయిందన్నమాట. ప్రొసిజరల్ ఇరెగ్యులారిటీస్‌లో జరిగినను వారిని రెవిన్యుబోర్డు రక్షించిందన్నమాట.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—రక్షించలేదు. చార్జెస్ పెట్టమన్నారు. లీగల్ కాంప్లికేషన్స్ ఉన్నాయి. ఆయనను తీసేయడం జరిగింది. కోర్టుకు అపీలు చేస్తే షో కాజ్ నోటీసు ఇచ్చి ఆ వివరాలు తీసుకొని విచారణ చేయకుండా డిస్‌మిస్ చేశారు కాబట్టి అతనిని రి-ఇన్‌స్టేటు చేసి విచారణచేసి తగు చర్యలు తీసుకున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—ఇది ఒకటే కాదండి. డబ్బు కాజేసిన కరణాలను పటేళ్లను కూడ తిరిగి ఆరు నెలల తరువాత అపాయింటు చేయడం జరుగుతోంది కనుక యీ డబ్బు అపహరించిన వారిపై కేసెస్ నడపడమే కాకుండా శాశ్వతంగా వారిని పెట్టకుండా ఆర్డరు జారీ చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చట్టం ఆ రకంగా ఉంది. అంతవరకూ యీ రకంగా చేయక తప్పదు. మార్పులు చేసే వరకు ఇలాగే చేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మార్పులు చేస్తారా అని అడుగుతున్నాను. అట్లాంటి చట్టమయినా తెండి. లేక ఆర్డర్సు అయినా ఇవ్వండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చూస్తాము.

శ్రీ కె. ముమస్వామి (సత్యవేడు) :—ఇది జరిగి సంవత్సరం కావస్తోంది. ప్రొసిజరు సరిగా లేదన్నారు. యీ రకంగా అయితే ఎన్‌కేస్ కావడానికి అవకాశములున్నవి. ఇట్లాగ కాకుండా కఠిన మయిన చర్యలు తీసుకొనడానికి ఆర్డర్స్ ఇస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అట్లాగేనండి.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :—అతనిని గుమాస్తాగా వేయడానికి ప్రభుత్వం ఎందుకు అంగీకరించింది ? తమరు తిరిగి గుమాస్తాగా ఆయనను వేయడం తప్పు. కనుక వెంటనే గుమాస్తా పని నుంచి తొలగించాలి తిరిగి విచారణ జరిగే వరకు అని ఆర్డర్సు ఇస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లీగల్‌గా పరిశీలించాలి,

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి :—అతనిపై నేరాలున్నాయి, అవి విచారణ చేయాలి అనేది అంశంగా ఉన్నప్పుడు ఇట్లాగ చేస్తే అప్పుడు నేరాలు సమర్థించుకొనడానికి అతనికి ఇచ్చే అవకాశమే కదా ఇది. మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఏదయినా ఒక చార్జిషీటు పెట్టినప్పుడు అతనికి సంపూర్ణమయిన అవకాశం ఇవ్వాలి తనసుతాను డిఫెండు చేసుకొనడానికి, ఆ అవకాశం ఇవ్వకపోవడం న్యాయంకాదు. తప్పు నిర్ణయం కానంతవరకు అతను తప్పు చేయలేదనే అనుకోవలసివస్తుంది, అది లా.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఆయన వారిని ఎటూ రక్షిస్తారు. వదలరు. రెవిన్యూబోర్డ్ అయినా ఆయనను రక్షిస్తుంది. కనీసం అన్యాయంగా వసూలు చేసిన డబ్బయినా ఆ రయితులకు ఇప్పించండి. ఆ అమవుంట్ ఎంత?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—విచారణ తేలిన తరువాత చూస్తాం. 100 రూ. లు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రయితులకు కూడ ప్రొటెక్షను ఇప్పించండి. అందులో తమరు రయితుల బాంధవ్యులు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సంతోషం. రొంబ థాంక్స్.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మిస్ ఎప్రొప్రియేషను జరిగిందనే విషయంలో ప్రయిమా ఫేసీ కేసున్నప్పుడు గవర్నమెంటు ఎడ్మినిస్ట్రేటివ్ ఆక్షన్ తెచ్చి అతనిని సస్పెండు చేయవచ్చా....

Mr. Speaker :—How can the Government take action, Mr. Rajeswararao? It is not in every case, Supposing it is brought to the notice of the Government that a particular Village Officer has misappropriated, what they do is it will be sent to the concerned authority for his information and necessary action. It is not in every case that the Government interferes, And it will be illegal. Only as Revisionary authority or final authority the matter might go before the Government and they might dispose of At the lower level, the Government cannot direct them to do a particular thing in a particular manner. It is improper.

Sri Ch. Rajeswara Rao :—The appropriate authority can take action when prima facie case is established.

Mr. Speaker :— Quite tru. Here the Village officer was removed from service and he preferred an appeal to the Dt. Revenue authority and he confirmed that. Later on he went in an appeal before the Rev. Board. He set aside the order and remanded it for further enquiry and action, It is at this stage now. Whether he should be kept under suspension or not is left to the R. D. O. concerned. Government can't direct him to keep him under suspension.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి:—ఆర్ డి. ఓ. ఆర్డరులను బోర్డు సెట్ ఎసైడ్ చేసిన మాట వాస్తవమే. కాని అతనిపై నేరాలు లేవని బోర్డు తేల్చ లేదు. తిరిగి గుమాస్తాగా తీసుకోవాలని....

మిస్టర్ స్పీకర్ :—సస్పెన్షన్‌లో పెట్టవలసింది,

The Government cannot direct him to keep him under suspension.

Sri Bh. Narasimha Reddy :—What is the method of reinstating that Patwari as gumastha?

Mr. Speaker :—On the orders of the Revenue Board he has bee reinstated.

శ్రీ బి. హెచ్. నరసింహా రెడ్డి: —ఏ ఆర్డరులో కూడ అలాంటి ఇంప్లిమెంటేషనులకు అవకాశంలేదు. ప్రయిమాఫేసి కేసులో ఉన్నది.

మిస్టర్ స్పీకర్ :—కండిషన్సు ఏమో మనకి తెలియదు.

శ్రీ ఆర్. మహానంద :—ఇప్పుడు కొత్తగా ఇచ్చిన రూల్సులో 54 వ రూలులో 3 వ దానిని బట్టి ఒక వేళ కేసును క్రిందికి పంపించి విచారణ జరిగితే ఆ సస్పెన్షనులో ఉన్న వాడిని కంటిన్యు జేసేట్లుగా ఉంది. అది అమలులోకి వస్తే యీ చిక్కేలేదు.

## DRINKING WATER TO PORUMAMILLA

157—

* 24 (6402) Q — Sri S. Vemayya (Put by Sri S. P. Nagi Reddy Mydukuru) :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that much inconvenience was felt by the public at Porumamilla village, Cuddapah district for want of drinking water facilities during last summer; and

(b) if so, the action taken by the Government to provide d... f...ilities to the villagers ?

(d) The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) :—(a) Yes, Sir.

(b) The Gram Panchayat had arranged for deepening of drinking water wells during June, 1968. Arrangements were also made to supply water through lorries from lower Sagileru and a Cistern of 1500 gallons capacity was constructed in a central place in the village for storing water.

శ్రీ కె. మునుస్వామి :- అధ్యక్షా, పోరుమామిళ్ల గ్రామంలో 10 మాసాలుగా మంచినీటి కొరత ఏర్పడింది. కొద్దిరోజులు మాత్రమే లారీలలో సప్లయిచేశారు. శాశ్వతంగా మంచినీటి కొరత తీర్చడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- గత సమ్మర్ గురించి అడిగారు. వాటర్ సప్లయి చేశారు, వర్షాలు కురిశాయి. ఇంకా ఎక్కువ కావలసిస్తే సప్లయి చేయడానికి కలక్టరుగారు సిద్ధంగా ఉన్నారు.

శ్రీ ఎస్. పి నాగిరెడ్డి :- అప్పుడప్పుడు లారీలలో సప్లయిచేసే కంటే శాశ్వతంగా నివారణ చేయడానికి ఏమయినా ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :- వర్షంరాకపోతే వారు మాకు వ్రాస్తే ఏమయినా చేయడానికి వీలుంటే చేస్తాము.

DRINKING WATER TO GAJAPATHINAGARAM PANCHAYAT

158—

* 87 (207) Sri P. Gunnayya (Pathapatnam) :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether investigation has been made for the supply of drinking water for Gajapathinagaram and Nellimarla major Panchayats in Visakhapatnam district ;

(b) if so, the estimated expenditure therefor , and

(c) when the said work will be completed ?

Sri T. Ramaswamy :— (a) Yes Sir, investigation of the piped water supply schemes for Gajapathinagaram and Nellimarla was completed and estimates were prepared by Assistant Engineer (RWS) Somepeta. The Estimates have been finalised by the Executive Engineer (RWS) and sent to the Superintending Engineer (P. R.) for technical approval.

(b) The estimated cost of the piped water supply schemes for Gajapathinagaram and Nellimarla is Rs. 0.99 lakhs and 1.86 lakhs respeciively.

(c) The schemes will be taken up during the Fourth Plan, if adequate funds become available.

(a) అవునండి. గజపతినగరం, నెల్లిమర్ల పంచాయితీలకు piped water supply schemes investigation complete అయింది. Assistant Engineer investigation చేసినారండి. Estimates ను Executive Engineer కూడా sanction చేసినారు. S. E. దగ్గర technical approval కోసం ఉన్నాయి అవి.

(b) ఈ piped water supply schemes కు అయ్యే ఖర్చు 99 వేల రూపాయలు గజపతి నగరానికిన్నీ 1 లక్ష 86 వేల రూపాయిలు నెల్లిమలకు అవుతుందండి.

(c) ఇవి మరి funds available గా ఉంటే Fourth Plan లో తీసుకోంటామండి.

శ్రీ పి. గున్నయ్య :—నాల్గవ ప్లాన్‌లో తీసుకోంటామని సెలవిస్తున్నారు. అక్కడ మంచినీళ్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అధ్యక్షా, అందుచేత మన term పూర్తి అయ్యేసరికి ఈ పని పూర్తి అవుతుందా లేకపోతే నాల్గవ ప్రణాళికాంతానికి పూర్తి అవుతుందా సెలవిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— 1969 లో పూర్తి అవుతుందని నేను చెప్పలేను. నాల్గవ ప్లాన్‌లో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామండి. నిధులు మన దగ్గర ఉంటె పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :— అధ్యక్షా, ఆ ప్రాంతము, ఈ ప్రాంతము అనకుండా chronic drinking water shortage villages చాలా ఉన్నాయి. గుంటూరు జిల్లాలోకూడా 40, 50 గ్రామాలలో ప్రతి సంవత్సరం లక్షా, 2 లక్షలు sanction చేసి లారీల ద్వారానో పైపుల ద్వారానో water supply చేయడం జరుగుతున్నది. కనుక permanent గా దీనిని solve చేయడానికి ప్రభుత్వము వెంటనే ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—దానికి ప్రయత్నాలు చేస్తున్నామండి. ప్రతి ఊరిలో కూడా బావులు త్రవ్వడానికి. ఎక్కడైతే నీళ్లు పడవో అక్కడ rigs పెట్టి ప్రయత్నాలు చేస్తున్నామండి.

Sri K. Brahmananda Reddy:—Sir there is a very strong proposal in the country that the provision in the Fourth Five Year Plan....

కొందరు గౌరవ సభ్యులు :—తెలుగులో చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి కూడా అందరు పెద్దలుకూడా నాల్గవ పంచవర్ష ప్రణాళికలో rural water supply, గ్రామీణ ప్రాంతాలకు త్రాగేటటువంటి నీటి supply సందర్భంగా provision తక్కువగా ఉన్నదని, దానిని హెచ్చుచేయవలసిందని, నాల్గవ ప్రణాళికలోనైనా దానిని complete చేయడానికి ప్రయత్నం చేయాలని చాలా బలంగా వాదన ఉన్నదండి. అది బహుశా, తుది Plan ఏర్పడినప్పుడు, ఇప్పుడు రాష్ట్రాలకు ఆ item క్రింద కేటాయించిన డబ్బుకంటె ఎక్కువ దొరికే అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను.

## DISTRICT EDUCATION COUNCILS

159—

* 622 (6978) Q— Sri A. Madhava Rao :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any proposal before the Government to set up District Councils for each District in the State for providing rapid expansion of Education of Girls and Women;

(b) if so, the number of District Councils organised in pursuance of the same during 1967 and so far during 1968-69 and the names of those districts; and

(c) if no steps were taken in the direction, the reasons for the same ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :—(a) Yes, Sir.

(b) & (c) The matter is under consideration.

## MILK PROJECT AT VIJAYAWADA

160—

*750 (1738) Q.—Sri T. V. S. Chalapathi Rao [Put by Sri R. Buchirama Seshayya Srestri (Jaggayyapeta)]:—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) what is the total expenditure incurred till 31st March, 1968 ;

(i) for acquiring the land ;

(ii) for levelling it up for the location of the Integrated Milk Project in Vijayawada ;

(b) what is the expenditure incurred for Civil Works, *i.e.*, construction of Buildings, etc., for that Project ;

(c) what is the expenditure incurred for the machinery relating to it; and

(d) what is the expenditure incurred on account of the administrative staff technical and non-technical staff employed for the machinery relating to it?

The Minister for Agriculture (Sri K. Venkataratnam):—(a) (i) Rs. 1.57 lakhs.

(ii) Rs. 5.52 lakhs for filling up of the site and for raising the ground level.

(b) Rs. 49.49 lakhs for construction of the main dairy buildings.

(c) Rs. 23.75 lakhs including erection charges and vehicles.

(d) The expenditure incurred on Technical and non-technical staff was Rs. 25,446-00 and 24,147-00 respectively.

(a) 1,57,000 గోతులు పూడ్చడానికి, భవంతు చేయడానికి 5 లక్షలు 52 వేలు.

(b) ప్రధానమైన భవన నిర్మాణమునకు 49 లక్షలు, 49 వేలు.

(c) యంత్రాలను అమర్చడానికి, వాహనములతో చేరి 23.75 లక్షలు.

(d) సాంకేతిక సిబ్బందిపై ఖర్చు 25,446, రూ. లు, సాంకేతికేతర సిబ్బందిపై ఖర్చు 24,147 రూ. లు.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—ప్రశ్నలో (c) లో "What is the expenditure for the machinery relating to it" అని ఉన్నది. దానికి కావలసినటువంటి machines కొనడానికి ఎంత ఖర్చు అయింది అని అంటె, అది చెప్పలేదండి.

శ్రీ కె. వెంకటరత్నం :—యంత్రాలను అమర్చడానికి వాహనములకు అయిన ఖర్చు 23.75 లక్షలని చెప్పాను.

శ్రీ బి. రత్నసభాపతి :—అది కాదండి. ఈ యంత్రాలు కొనడానికి ఎంత ఖర్చు అయింది? ఈ యంత్రాలను ఏ పద్ధతిపైన కొన్నారు. Tenders ఏమైనా పిలిచారా? ఎవరైనా tenders వేశారా? ఆ tenders మూలానా కొన్నారా లేక tenders call for చేసినా, quotations ఇచ్చినా, వాటిని దాచి పెట్టేసి వేరేవాళ్ళదగ్గర కొన్నారా? దీనిపైన మీకేమైన complaints వచ్చినాయా? ఇది ఏ ఆఫీసరు చేశారో వారు కొంత లంచము తీసుకొని tenders ను తీసుకోకుండా tenders బయటనుండి తీసుకొన్నారనే టటువంటి charges ఏమైన తమ దగ్గరికి వచ్చినాయా?

శ్రీ కె. వెంకటరత్నం :— Unicef వారు 51 లక్షల రూపాయలు ఖర్చు చేసి అటువంటి యంత్రాలు వారు ఇచ్చారు, ఒక్క విజయవాడకు ఆదే విధంగా హైదరాబాదుకు 30 లక్షలు రూపాయలు ఇచ్చారు. UNICEF వారు ఇచ్చినటువంటి విరాళంతోనే ఈ యంత్రాలు వచ్చినాయి. కాని అక్కడ బిగించడానికి చిన్న చిన్న ఖర్చులకు, వాటికోసం మిగతా ఖర్చ అయింది.

శ్రీ బి. రత్నసభాపతి:— నేను అడిగింది ఒకటి, వారు చెప్పింది ఒకటి. ఇప్పుడు చెప్పారు. 51 లక్షలు, 30 లక్షలు UNICEF వారు ఇచ్చారని. ఆ డబ్బు మనం వినియోగించాము. యంత్రాలు కొన్నాము. యంత్రాలు కొన్నప్పుడు tenders call for చేసినారా, call for చేసిన తరువాత, ఎంత డబ్బుతో యంత్రాలు కొన్నారు? Tenders తో సంబంధం లేకుండా tenders call for చేయకుండా ఎన్ని యంత్రాలు కావాలని tenders లో చూపించకుండా బయటనుంచి కొన్నవాళ్ళు ఎంత డబ్బును దుర్వినియోగం చేసినారని అడుగుతున్నాను.

శ్రీ కె వెంకటరత్నం:— ఈ యంత్రాలు ఇక్కడ డబ్బు పెట్టి ఇక్కడ కొన్నవి కావు. UNICEF వారు అక్కడ నుంచి వారే పంపించారు. కనుక ఈ యంత్రాలకు tenders పిలవడం అనేటటువంటి ప్రశ్నే ఉత్పన్నం కాదు. అని వారు అక్కడనుంచే పంపించారండి.

మిస్టర్ స్పీకర్:— వారు చెప్పేది, ఈ machines ఇక్కడ కొన్నామని చెప్పడంలేదు. అక్కడనుండి వారే ఇంత విలువైన machinery పంపించారని చెప్పుతున్నారు.

Sri B· Ratnasabhapathi.— It is not correct.

Mr· Speaker-— Let us verify, వారు చెప్పింది కరెక్టా కాదా అనేది,

వారు డబ్బు ఇస్తే ఆ డబ్బుతో ఇక్కడ కొన్నారా? లేదా వారు విలువైన machinary అని వారు అక్కడనుంచే పంపించారా? Enquire చేయవచ్చు.

కె. వెంకటరత్నం:— ఈ machinery ని UNICEF వారే పంపించారు. (c) లో వారు అడిగినదానికి యంత్రాలు అమర్చడానికి, వాహనములకైన ఖర్చు 23,75 లక్షలని అన్నాను. ఇక్కడమాత్రం కొన్నవల్లా ఈ యంత్రాలు అమర్చడానికి, ఇంకా ఏవైన కొంత వాటి ఖర్చులకుగాను, వాహనములు కొన్నవి వాటికిగాను 23 లక్షలు కానివ్వండి, UNICEF వారు పంపించింది. 81 లక్షలు రూపాయలు machinery పంపించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— 23 లక్షలకు ఏదో వస్తువులు కొన్నామని అన్నారు కదా. వాటికి tenders పిలిచారా? Minimum tenders కు ఇచ్చారా? అదైనా చెప్పండి. అది ఒప్పుకొన్నారు కదా?

శ్రీ కె. వెంకటరత్నం:— వేరుగా కొన్నటువంటివి ఉంటె, వాటి ఖరీదు ఇక్కడ ఉన్నట్లులేదు. వేరుగా చెప్పుతాను. దీనిలో మాత్రం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అది కాదండి. 23 లక్షలు ఖరీదు పెట్టి కొన్నామని చెప్పారుకదా. Main machinery కాదన్నారు. అదేమైనా free గా వచ్చింది; సంతోషమే. అదిగాక, ఇక్కడ పెట్టిన ఖర్చు machinery cars వగైరాలు ఉన్నాయి కదా. ఇవి కావాలని కోరినప్పుడు tenders పిలిచారా! ఆ tenders ప్రకారం తీసుకొన్నారా? ఎందుకంటె ఆ ఆఫీసరు మీద చాలా suspicion ఉన్నదండి అందరికి.

శ్రీ కె. వెంకటరత్నం: — అధ్యక్షా! వాహనాలు కొనడానికి tenders పిలవవలసిన అవసరం లేదు. మామూలు rates ఉన్నాయి. కంపెనీవారు ఇచ్చినటువంటి rates ఉన్నారు. ఆ rates ప్రకారం కొని ఉంటారు.

శ్రీ సి. వి. కె. రావు:— అది మినిష్టరుగారి అభిప్రాయమా? ప్రతిదానికి tenders పిలుస్తారు.

శ్రీ టి. ఎస్. మూర్తి (వరంగల్లు): — వాహనాలు ఒకే కంపెనీ supply చేస్తుందా?

శ్రీ కె. వెంకటరత్నం:— Details లేవు.

మిస్టర్ స్పీకర్: — పూర్తి information తెప్పించండి. Please supply details to the House then.

MACHINERY FOR WARANGAL MILK FACTORY

161—

* 646 (7380) Q. Sarvasri T. Purushotham Rao and C. Janga Reddy (Put by for T. S. Murthy) :—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that machinery purchased for milk project, Warangal is shifted to some other district;

(b) if so, what are the reasons;

(c) what is the cost of the machinery;

(d) how much amount is sanctioned for the Milk Project;

(e) whether the entire amount is utilised by the Milk Project; and

(f) if not, what are the reasons?

Sri K. Venkataratnam :—(a) No, Sir.

(b) Does not arise,

(c) Rs. 1,05,000.

(d) A sum of Rs. 5,71,200 was sanctioned during the years from 1963-64 to 1968-69,

(e) No. Sir. An amount of Rs. 4,02,592 was utilised.

(f) The entire amount could not be utilised due to the delay in obtaining possession of the land from the land owner for approach road and also due to the delay in the execution of Civil works on account of the death of the contractor to whom the work was entrusted.

(ఎ-) లేదండి. (బి-) ఉద్భవించదు. (సి-) లక్షా ఎదువేలు (డి-) 1963-64 నుండి 1968-69 సంవత్సరం వరకు రూ 5.71,200 మంజూరు చేయబడింది. (ఇ-) మొత్తం ఖర్చు కాలేదు. రూ. 4,02,570 ఖర్చు చేయబడినవి. (ఎఫ్-) అప్రోచ్ రోడ్ వేయటానికి యజమానుల నుండి భూమి స్వాధీనం చేసుకోవటంలో ఆలస్యం అయినది. కంట్రాక్టర్ మరణం మూలంగా సివిల్ వర్క్స్ నిర్వహణలో ఆలస్యం అయింది. పై రెండు కారణాల వల్ల మొత్తము డబ్బు అంతా వినియోగించటం జరగలేదు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి:— ఎప్పటికి అవుతుందని ఆలోచిస్తున్నారు?

శ్రీ కె. వెంకటరత్నం:— 1969-70 లో దీనికి డబ్బు పూర్తిగా కేటాయించాము. సామాన్యంగా యీ సంవత్సరంలో చాలా భాగము పూర్తి అవుతుంది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి:— అక్కడ పెట్టిన కోల్డ్ స్టోరేజ్ ప్లాంటుకు ఎక్విప్‌మెంట్ సరిగా రాకపోవటం వల్ల అది సరిగా పనిచేయటంలేదు. అందువల్ల వచ్చే పాలు చేదుగా ఉంటున్నవి. దాంతో పెరుగు చాలా అసహ్యంగా ఉంటున్నది. మేము రోజూ బాధపడుతున్నాము. వచ్చిన పాలు కూడ సరిగా సప్లయి జరగదు. ఎక్కడో అమ్ముకొంటారు. కార్డుహోల్డర్స్‌కు ఇవ్వరు.

శ్రీ కె. వెంకటరత్నం:— చాలా తక్కువ పాలు అక్కడ సప్లయి అవుతున్నది. 700 లీటర్స్ పాలు మాత్రమే అక్కడ వస్తున్నవి. అంతవరకే సేకరిస్తున్నారు. 1969-70 సం.లో దీనికి అదనంగా మంజూరు చేశాము. ఇదే కాకుండా నాలుగవ ప్రణాళికలో ములుగు అనేచోట ఎక్కువ ఖర్చుపెట్టి అక్కడ కూడ ఒక ఫ్యాక్టరీ, ఛిల్లింగ్ సెంటర్స్ పెట్టాలని ఆలోచిస్తున్నాము.

డా॥ టి. ఎస్. మూర్తి:— అక్కడ ఫేశ్చరైజేషన్ చేస్తున్నారు. ఫాట్ కంటెంట్ తగ్గించటం అదీ చేస్తున్నారు, అదిచేసే ప్రాసెస్ అక్కడ ఉన్నవారికి సరిగా తెలియదో ఏమోగాని ఆ పాలతో తయారవుతున్న పెరుగు మజ్జిగ సరిగా తినలేక వదలివేయటం జరుగుతున్నది. ఆ ఫేశ్చరైజేషన్ సరిగా చేసే పద్ధతి తెలిసినవారిని అక్కడకు పంపిస్తారా?

శ్రీ కె. వెంకటరత్నం:— సరిగా జరగలేదంటే— ఎంక్వయిరీ చేసి దానిని సరైన స్థితిలో వెంటనే పెడతాము.

## Forged chalan in Regional Transport Authority.

162—

*128 (538) Q.— Sri Ahmad Hussain (Sitarambagh):— Will hon. Minister for Transport be pleased to state :

(a) whether it is a fact that a case of forged chalan was detected in the office of the Regional Transport Authority, Hyderabad involving thousands of rupees; and

(b) if so, whether legal action has been taken and how many persons have been arrested?

The Minister for Transport (Dr. M. N. Lakshminarasayya):— (a) Yes, Sir.

(b) Investigation has been taken up by the Police Department and it is in progress. No arrests have been made so far.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ :—ఎంత అమౌంట్ అయినది?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—15,279 రు. ఉన్నది.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఈ దొంగచలాన్‌లు ఏ ప్రాంతం నుండి వచ్చాయి? ఆ సబ్‌ట్రెజరీలలో యీ దొంగ సంతకాలు ఎట్లా వచ్చాయి?—అది విచారించారా? గుంటూరు సబ్‌ట్రెజరీలో కట్టిన చలానా, బాపట్లలో కట్టిన చలానా? టాక్స్ కట్టినట్లు ఇక్కడ దాఖలు చేయవచ్చునుకదా. ఏ సబ్‌ట్రెజరీ పేరుతో యీ చలాన్స్ వచ్చాయి?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ పి. సుబ్బయ్య :—ఈ దొంగచలాన్‌లన్నీ ఎపుడు డిటెక్ట్ కాబడినవి? ఎపుడు యాక్షన్ ఇన్‌షియేట్ చేశారు?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—14-8-68 లో డిటెక్ట్ చేసి హేండోవర్ చేయబడింది.

శ్రీ పి. సుబ్బయ్య :—అంటే ఇప్పటికి సంవత్సరం అయిందికదా. అతని పైన యాక్షన్ తీసుకోలేదుకదా. ఎందుకు అలా ఉన్నారు?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—దానిని గురించి ప్రొట్రాక్టెడ్ ఇన్‌వెస్టిగేషన్ కావాలిగనుక దీనిని పోలీసువారు క్రెయిమ్ బ్రాంచికి పంపించారు.

శ్రీ ప్రగడ కోటయ్య :—15 వేల రు.లు ఇన్‌వాల్వ్ అయింది అన్నారు. ఆ చలాన్స్ యీ రీజనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీకి సబ్‌మిట్ చేశారు. ఆ సబ్‌మిట్ చేసిన చలాన్స్ ఏ సబ్‌ట్రెజరీ పేరుతో ఇక్కడ జనుకు వచ్చినవి?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అండ్ సికింద్రాబాద్.

శ్రీ బి. నరసింహారెడ్డి :—15 వేల రు. ల సమస్య బయటకు వచ్చిన తర్వాత తాత్కాలిక చర్యగానైనా ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొన్నదా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అది ఇన్‌వెస్టిగేషన్‌లో ఉన్నది. నెగ్‌లెక్ట్ చేసినందుకు స్టాఫ్ మీద డిసిప్లినరీ యాక్షన్ ఇన్‌షియేట్ చేసినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ చలాన్స్ ఎవరిపేర జమచేయబడినవి ? యీ డబ్బు ఎవరిపేర ఉన్నది ? ఎవరు కట్టారు ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆ వివరాలు లేవండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మరి ఏ పర్టికు్యలర్ తెచ్చారు ? ఇన్‌వాల్వు అయిన పర్సన్‌ను బయటపెట్టటానికి భయపడతారెందుకు ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—భయంలేదు. ప్రస్తుతం నాదగ్గర లేదు. కావాలంటే తర్వాత వివరాలు సప్లయి చేస్తాను.

శ్రీ బి. నరసింహారెడ్డి :—అసలు ఇటువంటిది బయటపడిన తర్వాత చర్య తీసుకోకుండా ఆపటం ఏమిటి ? చర్య ఇన్‌షియేట్ చేశామన్నారు. చర్య ఇన్‌షియేట్ చేయటం అంటే ఏమిటి ? దాని అర్థం చెప్పండి. ఇనిషియేట్ చేసిన తర్వాత ఎన్ని సంవత్సరాలకు ఇది కార్యరూపం ధరిస్తుంది ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—దీనికి అశ్రద్ధ ఎట్లా జరిగింది ? ఇట్లా పొరపాటు ఏ విధంగా జరిగింది ? ఇది ఎవరి తప్పు. ఆఫీసర్సు ఎవరు దీనికి రెస్పాన్సిబుల్ అన్నది ఇన్‌షియేట్ చేస్తున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య :—స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ చలాన్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమలేదు దొంగచలానా వచ్చింది. ఫలానా చిన్నకారు తాలూకాతో— ఫలానాదానికని-ఆ యజమాని పేరు ఉంటుందికదా. అక్కడ జమలేకుండా, ఇక్కడ దొంగ చలానా వచ్చినప్పుడు మీరు ఎందుకు వెంటనే చర్య తీసుకోలేదు ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇది దొంగ చలాన్ కాదండి. ట్రిప్లికేట్ చలాన్స్ ఉంటాయి. బ్యాంక్‌లో సబ్‌మిట్ చేసినదానిలో ఒక అమౌంటు ఉంటుంది. ఆర్. టి. ఎ. ఆఫీసులో సబ్‌మిట్ చేసిన దానిలో ఒక అమౌంటు ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది ఫలానావారి కారుకోసం యీ డబ్బు కట్టారు అని ఉంటుందికదా. వారిపేరు చెప్పమని అడుగుతున్నాను.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆ పేరు లేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—అధ్యక్షా. దీనిమీద తమరు ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరుతున్నాను. ఇట్లాంటివి కొన్ని అక్రమాలు బయటకు వచ్చిన తర్వాత ప్రభుత్వం యొక్క పాలసీ ఏమిటి ?

Mr. Speaker :—On the 14th of August this case was detected and immediately it was handed over to the Police for investigation and for laying of charge-sheet. తర్వాత క్రైయిమ్ బ్రాంచి వారికి ఇచ్చారు. అక్కడ కొంత ఆలస్యం అయింది. దానిపైన ఇంత ఆలస్యం ఎందుకు జరిగిందని యాక్షన్ తీసుకొన్నారు. వారు ఆలస్యం చేశారు కాబట్టి వారిపైన చర్య తీసుకొన్నారు—అని చెబుతున్నారు. He is also called upon to explain. What else do you want the Government to do now ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధికారి ఆలస్యం జరిగిందండి. ఆయన రిపోర్టు పంపిస్తే అతడు డిలే చేశారు, ఇంటరెస్టెడ్ పార్టీ. క్రైమ్ బ్రాంచికి పంపిస్తే వారు ఇంటరెస్టెడ్ పార్టీ డిలే చేశారు. కాబట్టి దీనికి మొత్తం గవర్నమెంటుమీద బాధ్యత ఉన్నది కదా ?

Mr Speaker :—They are taking disciplinary action against the persons who are responsible for the delay. What is it that you want the Government to do ?

Sri Vavilala Gopalakrishnayya :—We want them to enquire immediately or they must be dismissed.

Mr. Speaker : Enquire whom ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అసలు గవర్నమెంట్ ఏమిచేస్తున్నది?

మిస్టర్ స్పీకర్ :— గవర్నమెంట్ అంటే మంత్రిగారువెళ్లి ఎంక్వైరీ చేయరు. They have to direct somebody to enquire into the matter. Now you are making some allegation against the persons who conducted the enquiry All right. వారు సరిగా చేయలేదని చెప్పి ఇంకొకరికి అప్ప చెప్పారు. వారు ఆలస్యంచేశారుకాబట్టి వారిపైన యాక్షన్ తీసుకొంటున్నారు. What else do you want the Government to do?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—యాక్షన్ తీసుకొంటామని చెప్పటమే గాని— సంవత్సరాలు గడిచిపోతే కాగితాలు పోతాయి. ఆ డబ్బు ఎవరు తిన్నారో వారిపేరు చెప్పమంటే భయపడుతున్నారు. ఇంత నేరం, ఇంత ఫోర్జరీ జరిగిన తర్వాతకూడ గవర్నమెంట్‌కు దిక్కుతోచకపోతే ఎట్లాగండి?

మిస్టర్ స్పీకర్ :— గవర్నమెంట్ ఏమి చేయవలసినప్పటికీ— కొన్ని రూల్సు అనుసరించి వారు చేయవలసి ఉంటుంది. వారికి అధికారం ఉన్నది కదా అని వారి ఇష్టంవచ్చినట్లు చేయడానికి వీలుండదు. What they should have done. they have already done. Because you say that the police did not take interest it was entrusted to somebody else. He delayed the matter and they have taken action against him. Is that not correct?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, తమరు గవర్నమెంట్ అంటే— కేవలం కేబినెట్, కేబినెట్‌చుట్టూ ఉన్న సెక్రటేరియట్ అనే ఒక అర్థంలో ఉపయోగిస్తున్నారు. గవర్నమెంటు అంటే క్రిందనుండి పైవరకు ఉన్న ఏపరేటస్ అంతా గవర్నమెంటుగానే మేము భావిస్తున్నాము. తమరు ఆ విధంగా విభజిస్తూపోయినట్లయితే ఎక్కడైనా రెస్పాన్సిబిలిటీ ఫిక్స్‌చేయడం కష్టంగా ఉంటుంది. అందుచేత గవర్నమెంటు— హయ్యర్ ఎగ్జిక్యూటివ్ బాడీ— తలచుకొన్నట్లయితే వెంటనే తక్షణమే ఇంటర్‌ఫియర్ అయి చర్యలు తీసుకొనేటట్లు చేయవచ్చునుకదా. ఒక సంవత్సరం వరకు డిలే అయిందంటే— అర్థం ఏమిటంటే— గవర్నమెంటు సంవత్సరం తర్వాతకూడ ఏమి చేయజాలని అసమర్థ పరిస్థితిలో ఉన్నదని స్పష్టమవుతుంది.

Mr. Speaker :— If they do not take any action., you can make that allegation. But, they have called upon the person who has delayed the matter to explain.

Sri Ch. Rajeswara Rao:— Who is responsible? They are responsible. If they are not doing the work, they are responsible.

మిస్టర్ స్పీకర్:— అందుకనే వారు రెస్పాన్సిబుల్ కాబట్టి ఎవరైతే యీ ఆలస్యానికి కారకులో వారిపైన యాక్షన్ తీసుకోంటున్నారు. The Minister will please see that the matter is expedited and disposed of as early possible·

Dr. M. N. Lakshminarasah:—Yes, Sir.

## Tax Appeals

163—

685 (1195) Q.— Sri C. V. K, Rao —Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether an appellate Commissioner has been appointed to dispose off tax appeals in Municipalties and in which Municipalties, if so, what is the qualification for such a Commissioner,

(b) how many appeals are disposed off by the Commissioner in 1968–69 :

(c) how many tax appeals are pending before the Commistioner for Kakinada Municipality since 1967–68 and how many disposed off since 1968; and

(d) whether the appeallate Commissioner consults the Chairman of Municipalties in disposing of the appeals and if so, what is the rationale appeals?

The Minister for Municipal Administration (Sri N. Chenchu rama Naidu) :—(a)Yes Sir. He will attend to the work of dtsposing the tax appeals in all the Municip alties in the State· No specfic qualifications are prescribed. But appointment to the post shall be made by promotion from the Category of selection Grade Municipal Secretaries,

(b) Up to the end of October, 1968, 9236 tax appeals were disposed of by him.

(c) As on first April, 69, 1438 tax appeals were pending. Out of them, 1180 were disposed of during 1968–69.

(d) Yes Sir, the Appeallate Commissioner passes orders after taking into consideration the opnion given by the Chairman, Municipal Council concerned. But the Commissioner is free either to accept the advice of the Chairman or not·

శ్రీ సి. వి. కె. రావు :—అప్పిలేట్ కమిషన్ చైర్మన్ యొక్క సలహా తీసుకోవడం విషయంలో కాకినాడలో లోపాలు జరుగుతున్నాయని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినాము. అదే కాకుండా ఈ అప్పీల్స్ డిస్‌పోజ్ ఆఫ్ చేయడంలో చాల మాల్ ప్రాక్టిసెస్ జరుగుతున్నాయి. అదికూడ గవర్నమెంటుకు తెలియజేస్తున్నాను. లాస్ ఆఫ్ ఇన్‌కం కూడ ఉన్నదని ఆడిట్ రిపోర్టులో ఉన్నది. కనుక మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ ఈ విషయంలో చర్యలు తీసుకుంటుందా లేదా?

శ్రీ ఎన్. వెంకటరామానాయుడు :—నా దృష్టికి ఏమి రాలేదు.

Reschedule of Repayment of Central Loans

164—

*878 Q.— Sri G. Sivaiah:— Will the hon. Minister for Finance be pleased to state :

(a) what is the total amount of debt that has to be paid by the Andhra Pradesh Government to the Central Government by the end of 1968 : and

(b) whether the Government has taken any steps requesting the Central Government for the postponement of repayment of Debts ?

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy) :—(a) Rs· 506.44 crores.

The Government of India are already considering a proposal to consolidate ther loans to the State Governments and to prescribe a longer period of repayment. Representation has also been made to the Fifth Finance Commisston for recommending to the Government of India to reschedule the repaymsnt of Central loans over a fairly longer period a as to reduce the yearly burden of repayment.

శ్రీ సి. వి . రాజేశ్వరరావు :—506 4 కోట్లు మొత్తం ఋణం అన్నారు. దీనిపైన వడ్డీకూడ చాల ఉండి ఉంటుంది. ఇది సాధారణంగా అన్ని రాష్ట్రాలలో యున్నది కాబట్టి నాలుగవ పంచవర్ష ప్రణాళిక రూపొందించి నిర్వహించేందుకొరకు మొట్టమొదటి సమస్యగా రాష్ట్రాలు చాల కాలంగా కడుతున్న బాకీలను రైట్ ఆఫ్ చేసి సరికొత్త చాప్టరు ఓపెన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నారా ?

శ్రీ కె విజయభాస్కర రెడ్డి :—రైట్ ఆఫ్ చేయమని అడగలేదు గాని రిషెడ్యూల్ చేయమని అన్ని రాష్ట్రాలు అడుగుతున్నాయి. రిషెడ్యూలు చేసినందువల్ల తొందరగా కాకుండా, లాంగ్ రేంజ్ పెట్టినట్లయితే మనం ప్లాన్ ఎగ్జిక్యూట్ చేయడానికి, డెవలప్ మెంట్ యాక్టివిటీస్‌కు కొంత డబ్బు ఉంటుందనే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తున్నారు. ప్రెస్ చేస్తున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కూడ ఆలోచన చేయవచ్చునని అనుకుంటున్నాము.

శ్రీ బి. రత్నసభాపతి :—68 ఆఖరరు మనం తీసుకొన్నటువంటి అప్పు మొత్తం యింత అయింది. సంవత్సరానికి ఎంత వడ్డీ కడుతున్నాము? రిపేమెంటు ఎప్పుడు బిగిన్ అవుతుంది?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—డిసెంబరు 68కి రావాలి అనుకొన్నాము. ఈ ప్రశ్నలో క్లియర్‌గా లేనందువల్ల 31-12-68 ఫిగర్స్ ఉన్నాయి. వారు అడిగినదాని ప్రకారం 31-12-68 నాటికి 616.85 లక్షలు.

శ్రీ బి. రత్నసభాపతి :—ఇంటరెస్టు ఎంత ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఇంటరెస్ట్ లేదుగాని ఈ సంవత్సరానికి మన స్టేట్ గవర్నమెంటు వారికి కట్టాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఆ మొత్తాలు ఉన్నాయి. మన రిపేమెంట్సు మొదలు అయినాయి. (Interruption) సంవత్సరాలుగా మనం లోన్ తీసుకుంటున్నాము. ఇవాళ ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్స్ కావచ్చు రెండవది కావచ్చు, పదవ ఇన్‌స్టాల్‌మెంటు కావచ్చు. సంవత్సరానికి కొంత ఇంటరెస్ట్ కలిపి మనం రిపే చేయవలసి ఉంటుంది. According to that the receipts under the public debt were Rs. 114 crores as against the repayment of Rs. 109.1 crores. Therefore, the amount that is left for our works is little and that is why we are pressing for the rescheduling of the repayment.

శ్రీ పి. సుబ్బయ్య :—అప్పు పైన ఎంత వడ్డీ కట్టాలి? ఆ వడ్డీకి పూర్తి మారిటోరియమ్ యివ్వమని చెప్పాము. లేదా దానిని రైట్ ఆఫ్ చేయమని మన ప్రభుత్వ క్లెయిమ్ ఉన్నదిగదా? దానిని ఏవిధంగా సెంట్రల్ గవర్నమేంటు ఆలోచిస్తున్నది? గవర్నమెంటు కరస్పాండెన్స్‌లో ఏమి వచ్చినది?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—జరుగుతున్నది. రైట్ ఆఫ్ చేయమనే కాదు. రిషెడ్యూల్ చేయమని ప్రెస్ చేస్తున్నాము. రిషెడ్యూల్ చేస్తే చాలు. మనం ఒకరమే కాదు. అన్ని రాష్ట్రాలు కూడ రిషెడ్యూల్ చేయమని, రిపేమెంట్‌కు కొంత ఎక్కువ లాంగర్ టైమ్ పెడితే........

శ్రీ పి. సుబ్బయ్య :—అప్పు తెచ్చుకొన్న దానికి వడ్డీ పెరిగింది. వడ్డీ తీసివేయమని చెప్పాము. లేదా మారిటోరియమ్ డిక్లేర్ చేయమని చెప్పాము. ఎందుకంటె అప్పు తెచ్చుకొన్నదానికి వడ్డీకి వడ్డీ పెరుగుతున్నది. ఆ విధంగా కాకుండా వడ్డీనైనా తగ్గించమని మనం కోరి ఉన్నాము. అది ఏమైనది?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—మనం కోర లేదు. రిషెడ్యూల్ చేయమని కోరుతున్నాము బాగా ప్రెస్ చేస్తున్నాము. దానికి కేంద్రప్రభుత్వం కూడ ఆలోచిస్తున్నది.

డాక్టర్ టి. ఎన్. మూర్తి :—వడ్డీ మనం పే చేయలేని పరిస్థితిలో సెంట్రల్ గవర్నమెంటు నుంచి వడ్డీ పే చేయడం కోసం తిరిగి అప్పు తెచ్చుకొన్న సంగతి నిజమేనా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—కొంత వాస్తవం ఉన్నది. వడ్డీయే కాదు. వడ్డీ ఇన్‌స్టాల్‌మెంటు కలిపి అప్పు తీసుకొని అడ్జస్ట్ చేయవలసియున్నది.

శ్రీ జి. శివయ్య :—ఇప్పుడున్న పరిస్థితులనుబట్టి మన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు యితర రాష్ట్ర ముఖ్యమంత్రులతో ఐక్యత సాధించి ఈ డెట్స్‌ను రైట్ ఆఫ్ చేయండని సెంటర్‌ను అడుగుతారా లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రైట్ ఆఫ్ చేయడం అనే క్వశ్చన్ లేదు. ఇవన్నీ మళ్లీ కేంద్రప్రభుత్వానికి పోవాలి. వాళ్ల బడ్జెటరీ పొజిషన్ తారుమారై పోతుంది. అక్కడనుంచి మళ్లీ సెంట్రల్ అసిస్టెన్స్ రావాలన్నా టోటల్ పాకెట్ తగ్గిపోతుంది. కేంద్రప్రభుత్వం యితరచోట్ల తీసుకొన్న అప్పు

యివ్వాలి, మనం తీసుకొన్న అప్పు యివ్వాలి. కాని వాటిని సులభంగా ఉండేటట్లు, మరీ భారంగా లేకుండా డెవలప్‌మెంట్ వర్క్ సఫర్ కాకుండా దానిని రిషెడ్యూల్ చేసి లాంగర్ పీరియడ్ చేసి కొన్ని సంవత్సరాలపాటు వడ్డీ కూడ తగ్గిస్తే బాగాఉంటుందని మా ఆలోచన.

శ్రీ ఎ. మాధవరావు :—వడ్డీ డబ్బు ఎంత ? కట్టే డబ్బు ఎంత ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—చెప్పానుగదా ? 68–69 చెప్పాను. Receeipts-Rs. 114.89 crores as against the repayment of Rs. 109 1 crores. This includes interest-Instalment and interest.

శ్రీ పి. కోటయ్య :—డెట్స్‌ను రిషెడ్యూల్ చేయవలసిందని అడిగామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 10 సంవత్సరాల లోన్స్ ఉన్నాయి. 5 సంవత్సరాల లోన్స్ ఉన్నాయి. వాటిని డబుల్ చేయమన్నారా ? ఇంటరెస్ట్ బ్యాంక్ ఇంటరెస్టా, లేకపోతే యింకే వ ఇంటరెస్ట్ ? ఇంటరెస్ట్‌లో ఏదైన రిబేట్ యివ్వవలసిందని స్పెషల్ ప్రపోజల్స్ ఉన్నాయా ? What are the basic principles involved in the rescheduling of the loans and also reduction of interest payable to the Governmeut of India ?

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :—అది యిప్పుడు యిక్కడ అడిగితే చెప్పడం కష్టం. ఫైనాన్స్ కమిషన్ పంపించిన రిపోర్ట్‌ను చదివితే ఈ డిటెయిల్స్ అన్నీ ఉంటాయి. ఇప్పుడు కొన్ని స్టేట్స్‌కు లోన్స్ ఎక్కువగా ఉన్నాయి. ఎక్కడైతే ఇరిగేషన్, పవర్ వగైరాల కార్యక్రమం కొంచెం తక్కువగా ఉన్నదో అటువంటి స్టేట్స్‌కు లోన్ తక్కువ అయింది. గ్రాంట్ పోర్షన్ ఎక్కువ అయింది. మన రాష్ట్రాల లాంటి వాటికి ఇరిగేషన్, పవర్‌కు ఎక్కువ లోన్ తీసుకొన్న చోట వడ్డీ పద్ధతి. గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా వారు అనేక రకాలైన వడ్డీతో యితర దేశాల నుంచి తెచ్చుకొంటున్నారు, ఇక్కడ మనకు మామూలుగా నాలుగు నాలుగున్నర పరసెంట్ అని సుద్దగా చేస్తున్నారు అని చెప్పడం జరిగింది. ఇది తబ్బిబ్బులు ఉన్నాయి. డిస్క్రిమినేషన్ అని చెప్పలేను గాని రాష్ట్రాలమధ్య కొంచెం వ్యత్యాసం ఉన్నదని అనుకోడానికి అవకాశం కలిగింది. కాబట్టి నాలుగవ పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వము మనకు యిచ్చే అసిస్టెన్స్ 70 పరసెంట్ లోన్, 30 పరసెంట్ గ్రాంట్ అని మొద్దుగా చెప్పడం జరిగింది.

Mr. Speaker :— Answers for the other puestions will be laid on the Table of the House except Questions Nos. 165, 169, 171, 173 and 176.

## Temple at Alamuru

165—

*46 (7019) Q.— Sri Vavilala Gopalakrishniah : Will the hon. Minister for Endowments be pleased to state :

(a) how many temples are there in Alamuru Tanuku taluk, West Godavari and what are the properties of each temple ;

(b) whether the lands of the temples were sold by individuals and ;

(c) if so, what was the action taken to back take the lands sold illegally ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :—

(a) There are two temples in Alamuru village, namely :—

Sri R. Ramalinga Raju :—(a) There are two temples in Alamuru village, namely :—

1. Sri Visweswaraswamy temple and

2. Sri Seetharamaswamy temple.

The following are the properties owned by these Temples :—

| | Extent in the possession of the temple. | Extent in the possession of others. |
|---|---|---|
| | Ac. Cents. | Ac. Cents. |
| Sri Visweswaraswamy temple | 24–62 | 18.82 |
| Sri Seetharamaswamy temple | 9–13 | 7.80 |

(b) (i) Ac. 18.82 cents of land belonging to Sri Visweswaraswamy Temple in the possession of others.

By the year 1966, this land was registered in the name of the deity in the Settlement Register. But by the year 1902–1903, the land was registered in the name of others. There is no record to show how and when this land came into the possession of outsiders during the intervening period.

(ii) Ac. 7.80 Cents of land belongining to Seetharamaswamy temple in the possession of others

The village of Bhatlamagutur was notified as Inam estate on 9–8–60 and pattas were granted to 14 ryots.

(c) The Endowments Department have addressed the Assistant Settlement Officer Eluru for copies of the settlement registers from the year 1866 upto-date and for information regarding change of pattas etc. Necessary steps will be taken by the Department to recover possession of the properties after gathering the relevent records and after obtaining legal opinion.

(ఎ) అలమూరు గ్రామములో యీ క్రింది రెండు దేవాలయములు వున్నాయి :

(1) విశ్వేశ్వరస్వామి దేవాలయము;

(2) శీతారామస్వామి దేవాలయము.

ఈ క్రింది ఆస్తులు దేవాలయములకు చెందినవి వున్నవి :

(1) శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయ స్వాధీనములో వున్నవి 24 ఎకరాల, 60 సెంట్లు; ఇతరుల స్వాధీనములో వున్నవి 18 ఎకరాల 82 సెంట్లు.

(2) శ్రీ సీతారామస్వామి దేవాలయ స్వాధీనములో వున్నవి 9 ఎకరాల, 13 సెంట్లు; ఇతరుల స్వాధీనములో వున్నవి—7 ఎకరాల, 80 సెంట్లు.

(బి) శ్రీ విశ్వేశ్వరస్వామి వారి తాలూకు, యితరుల స్వాధీనములో నున్న 18 ఎకరాల 82 సెంట్ల భూమి 1866 వ సంవత్సరం నాటికి యీ భూమి దేవుడి పేర సెటిల్మెంటు రిజిష్టర్‌లో నమోదుకాబడి వున్నది. కాని, 1902, 1903 సంవత్సరంనాటికి యితరులపేర నమోదుకాబడి వున్నది. ఈ మధ్యకాలములో ఎప్పుడు యీ విధముగా యీ భూమిని సంక్రమింపచేసుకున్నారో తగు ఆధారాలు లేవు. శ్రీ సీతారామస్వామివారి దేవాలయం, యితరుల స్వాధీనంలో నున్న 7 ఎకరాల 80 సెంట్ల భూమిన్నీ భట్లమురుగుటూరు గ్రామం యీనాం ఎస్టేటుగా 9-8-1960 వ సంవత్సరంలో నోటిఫై కాబడి 14 రైతులకు పట్టాలు యివ్వబడినది.

(సి) ధర్మాదాయశాఖ 1866 వ సంవత్సరంనుంచి యిప్పటివరకూగల సెటిల్మెంటు రిజిస్ట్రేషన్ ప్రతులకొరకు. పట్టాలు మొదలైనవాటి మార్పుకు సంబంధించిన సమాచారం కొరకు ఏలూరులోని సహాయ సెటిల్మెంటు అధికారిని కోరినది. వీటికి సంబంధించిన రికార్డును సేకరించిన తరువాత న్యాయసంబంధమైన అభిప్రాయాన్ని పొందినమీదట ఆస్తులను స్వాధీనపరచుకొనడానికి డిపార్టుమెంటువారు అవసరమైన చర్యతీసుకుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—1966 వ సంవత్సరంలో తగాదా ప్రారంభమైతే, 69 వ సంవత్సరంలో ప్రభుత్వానికి కళ్లు బయటకు వచ్చాయి. ఇప్పుడు సెటిల్మెంటు రిజిస్టర్లు అన్నీకూడా మారినట్లు అర్థం అవుతున్నది. మొట్టమొదట ఆ 18 ఎకరాల పొలమూ అమ్ముతూవుంటే, తప్పు అని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను అప్పాయింటు చేస్తే, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఊళ్లోకి వెడితే, అతన్ని తంతే, అతనుపైకి రిపోర్టు చేస్తే, పైన వున్న గాడ్‌ఫాదర్స్ అతన్ని ఊర్లోకి వెళ్లనక్కరలేదని కేసు వచ్చింది.......తమరు చెప్పినట్లుగా రెపిటిషన్‌గా చాలాసార్లు వచ్చిన ప్రశ్న యిది.......యిది నాలుగోమాటో, అయిదోమాటో వచ్చింది. ఇప్పటికి యీవిధంగా తేల్చారు. ఇది సెటిల్మెంటు ఆఫీసుకు సంబంధించినది, మాకు ఏమీ సంబంధంలేదు అని తప్పించుకొనడానికి కేసు రికార్డ్సు అంతా తయారుచేసినట్లుగా అవుపడుతున్నది. ఈ విధంగా దేవాలయాల ఆస్తులు పోతూవుంటే చూస్తూ ఊరుకోమంటారా? లేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను వేస్తే, అతన్ని తంతే కూడా చూస్తూ ఊరుకోమంటారా? దీనినిబట్టి. పెద్దవాళ్ళు దేవుడికంటే పెద్ద నోళ్లు వున్నవాళ్లన్నట్లేగదండీ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—దీనిని గురించి,—వారే సెలవిచ్చినట్లుగా, ట్రస్టుబోర్డు సరియైన యాక్షన్ తీసుకోలేని కారణంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను ఎప్పాయింటు చేసిన తరువాత, 1866 నుంచి 1902 వరకూ వున్న గవర్నమెంటు సెటిల్మెంటు రిజిస్టర్‌లో ఎప్పుడు ఏ కారణంగా దేవుడి పేరునుంచి యితరుల

పేరుకు మార్పు కాబడింది అనే విషయాన్ని తెలుసుకొనడానికి వాటి నకళ్ల కొరకు దరఖాస్తు పెట్టారండి. మొట్టమొదట కలెక్టరుగారికి పెడితే—'మావద్ద లేవు, సెటిల్మెంటు ఆఫీసర్‌ను కాంటాక్ట్ చేయమంటే, వైలాగ్ సెటిల్మెంటు ఆఫీసర్ గారిని కాంటాక్ట్ చేయగా, తమవద్ద లేవు అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసర్‌ను కాంటాక్ట్ చేయమనగా, వారిని కూడా కాంటాక్ట్ చేయగా వారు కూడా యిది తమవద్ద లేదని చెబితే పెనుగొండ, తణుకు, అత్తిలి యీ మూడు రిజిష్ట్రార్ ఆఫీసులలో కూడా పరిశీలన చేస్తే అక్కడ కూడా దొరకని కారణంగా—ఏ ఏ యితర కారణాలచేతనైనా యివి మార్పులు చెందడానికి వున్న పరిస్థితులను ఆ సమాచారం అందజేయవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను కూడా యిప్పుడు—లేటెస్టుగా అడగడం జరిగింది. అదేవిధంగా, ఎస్టేటు లాండ్ ఆక్టు ప్రకారంగా రైతులపరం అయిన భూములగురించి ఈనాడు డెప్యూటీ కమిషనర్ వద్ద పెటిషన్ పెట్టబడివున్నది. అందుకోసం, డిపార్టు మెంటువారు, యీ సమయంలో దానికివున్న ప్రతి అవకాశాన్ని వినియోగించి ఏమి చేయగలమో ఆ పని చేయడానికి సిద్ధంగా వున్నామని మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మేము ప్రశ్న అడిగితే, వారి పేర్లు అన్నీ చెబితే—మీరు తొందరపాటుగా పేర్లు చెప్పారు అంటారు. తమకు యిప్పటికి కొంతవరకైనా కేసు వారు ప్రెజెంటు చేశారు. ఏమని ? ఎక్కడికి పోయినా రికార్డు దొరకడంలేదని. పైనవున్నవాడిదగ్గరే రికార్డువుంటే, యింక ఆఫీసులో రికార్డు ఎట్లా వుంటుంది! ఆఫీసెస్‌లో వున్న రికార్డు అంతా కూడా మిస్ అయినది. దానికి కారణమేమిటంటే బంధువులు వున్నారు. నేను ఆ మాట చెబితే 'నువ్వు వక్తిని తీసుకొచ్చావు' అని అన్నారు. నేను నాలుగు సంవత్సరాల నుంచీ వరసగా చెబుతున్నాను. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఊళ్ళోకి వెడితే తంతామన్నారు. తన్నేశారు. అప్పుడేమో ఎండోమెంటు డిపార్టుమెంటు శ్రద్ధ వహించి మళ్ళీ వెళ్లమని పోలీసు ప్రొటెక్షన్‌తో పంపించారు. పోలీసును నువ్వు పోవడానికి వీల్లేదన్నారు. వాడు పడుస్తూ వెనక్కువచ్చేశాడు. దెబ్బలుతిని. అందువల్ల రికార్డ్సులేవు. ఏ ఆఫీసుకు పోయినప్పటికి, ఎక్కడెక్కడయితే లాండ్ రెవిన్యూ రికార్డ్సు వున్నాయో, అవన్నీ ఏమీ లేకుండా చేసేశారంటే దీనివెనక ఎంత కాన్స్పిరసీ వుందో ఒక్కసారి ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారా? లేక యీ కాన్స్పిరసీని చూసి మమ్మల్ని సంతోషించమంటారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఇంత యింటరెస్టు గోపాలకృష్ణయ్యగారు తీసుకున్నందుకు సంతోషం. కాని, యీ పరిస్థితిలో వారి సలహా కూడా మేం కోరుతున్నాం. ఏమీ చేయడానికి వీలువుంటుందో అది కూడా వారు సెలవిస్తే ఆ పని కూడా చేయడానికి సిద్ధంగావున్నాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నా సలహా అడిగితే అది ఒక్కటే దానిని దాచిపెట్టి, రక్షిస్తున్న ఆ ఆఫీసర్ పై మీరు ముందు చర్య తీసుకుంటే అది జరుగుతుంది. ఆయన చీఫ్ సెక్రెటరీ.

శ్రీ ఆర్. రామలింగరాజు :—అదే తెలియక మేము ఆలోచనలో పడి వున్నామండి.

శ్రీ పి. సుబ్బయ్య :—తెలియక యింతవరకూ ఆలోచనలో పడ్డారు. ఇప్పుడు తెలియజేశారు కాబట్టి యాక్షన్ తీసుకోవచ్చుగదా.

MISAPPROPRIATION OF STORES MATERIALS IN SANGAREDDY OPERATION DIVISION

169—

*254 (6712) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Power be pleased to state:

(a) whether the Superintendenting Engineer Electricity (Operation) Rural, Hyderabad reported in February, 1966 that materials worth Rs. 1,17,758 in Central Stores, Warangal, which are transferred to Operation Division, Sangareddy in October 1965 was misappropriated;

(b) whether there is any further misappropriation of materials worth Rs. 21,509 from the Central Stores, Nizamabad; and

(c) what is the action taken against these two cases?

The Minister for power (Sri V. Krishnamurthy Naidu) :— (a) & (b) Yes, Sir.

(c) Disciplinary action is being taken against the Departmental persons, involved in the case. Police have filed charge sheets against some of the Departmental personnel and also some private persons involved in the case, in the Court of Munsiff Magistrate, Sangareddy. The cases are still pending.

శ్రీ ఆర్. మహానంద :—డిసిప్లినరీ యాక్షన్ తీసుకున్నామన్నారు. డిసిప్లినరీ యాక్షన్ ఏ విధంగా తీసుకున్నారు ?....లాడ్జు చేశామన్నారు. దాని రిజల్టు ఏమిటి ? డిసిప్లినరీ యాక్షన్‌కు సంబంధించిన వివరం? ఆ పోయిన డబ్బు వారినుంచి రాబట్టడానికి ప్రయత్నం చేశారా ? ఇప్పటికి ఏదయినా కొంత వచ్చిందా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—డబ్బు కొంతవరకు వచ్చింది. రు. 10,182.28 పైసలు రికవరీ అయింది. మిగతాది రికవరీ కావడానికి అవకాశం లేదండి. ఇన్‌వాల్వ అయిన పర్సన్స్—డిపార్టుమెంటు వారు 14 మంది; కాంట్రాక్టర్లు ముగ్గురు. వారిపై తీసుకున్న యాక్షన్....అధ్యక్షా యీ వివరాలన్నీ చదవమంటారా ?

మిస్టర్ స్పీకర్ :—ఆ ఇన్‌ఫర్మేషన్ వారికి అందజేయండి.

STOPPAGE OF FUNDS BY E. S. I. CORPORATION

171—

*100 (1275) Q.—Sri P. Subbaiah:—Will the hon. Minister for Labour please to state:

(a) whether the Director-General, ESI Corporation in Delhi stopped funds to Andhra Pradesh State;

(b) whether the Standing Committee of the said Corporation has raduced the beds from Eleven to Five; and

(c) if so, what action is the State Government contemplating in this regard?

The Minister for Labour (Sri G. Sanjiva Reddy) :—(a) The answer is in the negative.

(b) The ESI Corporation have taken a decision to reduce the beds from 11 to 4.

(c) The State Government is contemplating to pursue the ESI Corporation to continue the present scale of 11 beds per 1000 family units.

శ్రీ పి. సుబ్బయ్య:— మంత్రిగారి సమాధానంలో 'నెగటివ్' అన్నారు. అంటే — ఫండ్సు వస్తున్నట్లేనా? ఫండ్సు వస్తుంటే బెడ్ స్ట్రెంత్ — 11 నుంచి 4 కి తగ్గడానికి కారణమేమిటి?

శ్రీ జి. సంజీవరెడ్డి:— ఫండ్సు వారు యింకా ఆపలేదు. వారు సజెషన్ యిచ్చారు, స్టాండింగ్ కమిటీలో నిర్ణయం తీసుకుని — రీజినల్ యింబాలెన్స్ తీసివేయడానికి 11 నుంచి 4 కు తగ్గించమని వారు సజెషన్ యిచ్చారు. దానిని మన ప్రభుత్వం ఒప్పుకోలేదు. దానిపైన మనం రిప్రజెంట్ చేస్తున్నాం.

శ్రీ పి. సుబ్బయ్య:— ఫండ్సు వస్తున్నప్పుడు — యిప్పుడు రాజమండ్రి, ఆదోని మొదలైనచోట్ల ఇ. యస్. ఐ. హాస్పిటల్స్ పెట్టడం ఎందుకు ఆపుదల చేయవలసివచ్చింది?

శ్రీ జి. సంజీవరెడ్డి:— ఆ ప్రశ్నకు, యీ ప్రశ్నకు సంబంధం లేదు.

డాక్టర్ టి. యస్. మూర్తి:— ఇ. యస్. ఐ. హాస్పిటల్స్‌కు సంబంధించి అక్కడ నుంచి వచ్చే ఫండ్సు, ఆంధ్రప్రదేశ్‌లో బాగా ఖర్చుపెట్టారు, మిగిలిన స్టేట్స్‌లో ఖర్చుపెట్టలేదనే వుద్దేశంతో వీరు బాగా ఖర్చుపెడుతున్నారనే తెలిసీతో సడెన్‌గా ఫండ్సు స్టాప్ చేయడం, దానివలన రాజమండ్రి మొదలైనచోట్ల హాస్పిటల్స్ పెట్టకపోవడం. బెడ్ స్ట్రెంత్ 11 నుంచి 4 కు దింపి, యీ విధంగా ఆ డబ్బును తగ్గించాలని వారు ప్రయత్నించడం జరుగుతున్నది. దీనిపై మంత్రిగారి వద్ద ఇన్‌ఫర్మేషన్ లేకపోవడం అన్యాయం. ఇన్‌ఫర్మేషన్ తెప్పించి దాని పైన యిన్‌వెస్టిగేషన్ చేయిస్తారా?

శ్రీ జి. సంజీవరెడ్డి:— ఇక్కడ ప్రశ్నలో ఫండ్సు ఆపారా? అన్నారు. ఆపలేదన్నాము. కాని వారు చేసిన సజెషన్‌ను చెప్పాను. దానిని మన ప్రభుత్వము అంగీకరించలేదు. అది న్యాయం కాదని. 11 బెడ్స్ వుండాలని మన ప్రభుత్వం రిప్రజెంట్ చేస్తున్నది. దానిని ఒప్పుకోకూడదని ప్రభుత్వం నిర్ణయం కూడ తీసుకున్నది.

## OCCUPATION OF FOREST LAND

173—

*708 (1378) Q.—Sri T. C. Rajan (Palmaner) :—Will the hon. Minister be pleased to state:

(a) whether it is a fact that an extent of about three thousands acres of forest land in Keelapatla Block, Punganur taluk, Chittor District is under occupation of a single individual;

(b) whether it is also a fact that he is selling all forest produce and collecting grazing fees also from surrounding villages;

(c) if so, what is the name of the person; and

(d) what action did Government take against him?

The Minister for Forests (Sri S. Suryanarayana Raju) :— (a) No, Sir.

(b), (c) & (d) Do not arise.

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ టి. సి. రాజన్: — మంత్రిగారు రికార్డు చూసి లేదని చెబుతున్నారేమోగాని, అక్కడ మూడువేల ఎకరాల ఫారెస్టు లాండు ఆక్రమించుకుని, చుట్టుప్రక్కల గ్రామాల నుండీ పుల్లరి వగైరా వసూలు చేస్తున్నాడు. ఫారెస్టు డిపార్టుమెంటుకు, అతనికి కేసు కూడా నడచి కోర్టు వరకూ వెళ్లినది. డిపార్టుమెంటువారిని మరొకసారి అడిగిగాని, రికార్డ్సును చదివిగాని మంత్రిగారు యీ విషయాన్ని పరిశీలించి, ఒకవేళ లాండ్ సీలింగ్ క్రిందనయినా దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికిగాను ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు:—ఇందులో మూడువేల ఎకరాలని వ్రాశారు. అందువలన ఆ ప్రశ్నకు లేదు అని వ్రాయవలసివచ్చింది. సుమారు 608.62 ఎకరాల విస్తీర్ణం గురించి కలెక్టరుకు దరఖాస్తు చేయబడిన తరువాత, కలెక్టరు సెటిల్మెంటు ఆఫీసరుకు పంపించారు. ఈ లోపున ఆ ఆక్రమించుకున్న ఆసామీ ఇదివరకు జమీందారీదగ్గర పట్టా తీసుకున్నట్లు రుజువుకోసం కలెక్టరుకు పిటిషను పెట్టితే అది సెటిల్మెంటు ఆఫీసరుకు పంపించారు. ఈ లోపల ఆయన అన్యాయంగా కొంత కలప కొట్టేసి, కొంత బొగ్గు పరాధీనం చేస్తున్నాడు. దానికి విలువ కట్టి ప్రభుత్వం దావాకూడా వేసింది. సెటిల్మెంటు ఆఫీసులో ఇంకా నిర్ణయం కాకపోవడంవల్ల ఆ దావాకూడా పెండింగులోనే వున్నది. అది సెటిల్ అయితేగాని ఏమీ చేయడానికి వీలులేదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :—ఇంత సంగతి వున్న విషయంలోకూడా లేదు అని జవాబు వ్రాస్తే ఎట్లా ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—3 వేలు అంటే మూడువేల ఎకరాలు లేదని చెప్పాను.

శ్రీ బి. రత్నసభాపతి :—కలపను కొట్టి బొగ్గు చేసినందుకు ఇంత విలువ అని విలువ కట్టి అది వసూలు చేయడానికి దావా వేశారు. కాని 600 కు పైగా ఎకరాలు అతనికి స్వాధీనం చేశారు, దానిని గురించి ఏమి చేశారు ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—స్వాధీనం చేయలేదు. ఆ పట్టా తప్పా రైటా అని ఆ నిర్ణయంకోసం నిరీక్షిస్తున్నారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—600 ఎకరాలు స్వాధీనం చేయలేదన్నారు. కాబట్టి అది దురాక్రమణ అనుకోవాలి. దురాక్రమణ చేసినటువంటి వ్యక్తి పై బొగ్గుకు, కర్రకు విలువ కట్టి దావా వేయడం ఏమిటి ? అక్రమించుకున్నందు చర్య తీసుకోవచ్చుకదా ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—ఆ పట్టా సబబు కాదని తేలడం కోసం సెటిల్‌మెంటు ఆఫీసరుకు పంపించడం చేత ఆలస్యం అయినదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—ఆ ఆసామి పేరు ఏమిటి ?

(జవాబు లేదు)

శ్రీ ఆర్. మహానంద :—పట్టా విషయం పరిష్కారం కానిదే నష్టపరిహారం కోసం దావా వేశాము అంటారేమిటి ?

(జవాబు లేదు)

శ్రీ జి. శివయ్య :—అది రిజర్వు ఫారెస్టు లాండు. ఆయనకు స్వాధీనం కాలేదు. ఫారెస్టు డిపార్టుమెంటు క్రిందనే వున్నది. అటువంటప్పుడు అతను కలప కొట్టుకుంటూవుంటే ఫారెస్టు డిపార్టుమెంటు ఎందుకు ఎలౌ చేసింది? ఇందులో ఏమైనా లాలూచీవుందా ? అసలు ఆయన పేరు ఏమిటి ? అయన 3 వేల ఎకరాలలో రిజర్వు ఫారెస్టు లాండు ఆక్రమించుకొని అమ్ముతున్నాడనే విషయం స్పష్టం. బౌండరీ ఫెన్సింగుకూడా పెట్టుకున్నాడు. మరి ఫారెస్టు డిపార్టుమెంటు ఏమి చేస్తోంది ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—మూడువేల ఎకరాలు అనడం అన్యాయం. 600 ఎకరాలు అయన స్వాధీనంలో వున్నది. ఆయనకు పట్టా వున్నదని ఆక్రమణలో వున్నది. మిగతాది ఫారెస్టు డిపార్టుమెంటు క్రిందనే వుంది.

మిస్టర్ స్పీకర్ :—గవర్నమెంటుకు తెలిసి 600 ఎకరాలు, తెలియకుండా మిగతా 2,400 ఎకరాలు. So both are right.

శ్రీమతి టి. ఎన్. అనసూయదేవి (తంబళ్ళపల్లె):— వారు పేరు చెప్పడం లేదు. ఆ ఆసామీ పేరు చెబుతారా?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు:— ఇందులో నాలుగైదు మంది వున్నారు. శ్రీ టి. కె. కాదర్ మొహిద్దీన్ మరి నలుగురు ఇతరులు క్లెయిమ్ చేయడం మూలంగా 87 ఆంధ్రప్రదేశ చట్టం నాలుగవ విభాగం క్రింద యీ బ్లాకు విషయంలో చర్యతీసుకోవడం ఆపుచేయబడింది. ఇక్కడ ఆ నాలుగు పేర్లు లేవు, ఒక్క పేరే వుంది.

శ్రీ జి. శివయ్య:— ఒకరి పేరుతో యీ 600 ఎకరాలు, మిగతాది మిగతావారి పేర్లతోను వున్నదా?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు:— అట్లా కాదు. ఈ 600 ఎకరాల గురించి యీ నలుగురికీ సంబంధించిన జవాబు యిది.

### Fxport of Hair

176—

*324 (7693) Q.—Sarvasri A. Eswara Reddy, C. V. K. Rao, P. O. Satyanarayana Raju and K. Govinda Rao :—Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) the quantity of hair exported this year by the State Trading Corporation managed Wig Factory at Tirupati in Chittoor district ;

(b) whether it is a fact that this venture has brought a profit of Rs. 25 lakhs to the State Trading Corporation of India if so, whether the State Government got any scheme of profit in this ;

(c) whether any incentihe is being offered to the devotees to give more human hair at all temples in Andhra Pradesh : and

(d) whether there is any proposal to develop the State owned unit as a fullfledged Wig Factory and if so, the details thereof ?

The. Minister for Small Scale Industries (Sri G. C. Venkanna) :—

(a) The Tirupati unit is only a processing unit and does not manfacture wigs. Hence the question of this unit exporting hair does not arise.

(b) The State Trading Corporation has not earned a profit of Rs. 25 lakhs and the State Government have no scheme of profit.

(c) No, Sir.

(d) Yes, Sir. The matter has been taken up with the State Trading Corporation (Wig India) New Delhi that they should seriously consider to convert the Human Hair processing Unit at Tirupathi into a full fledged wig Factory, as promised by them earlier. Its reply is awaited.

(ఎ) తిరుపతి యూనిట్ ప్రాసెసింగు యూనిట్‌గా మాత్రమే పని చేస్తున్నది. అనగా, సుభ్రపరచి, ప్రాసెస్ చేసి డబుల్ డ్రాన్ హాయిర్‌గా మార్చడం జరుగుతోంది. విగ్స్ తయారు చేయడంలేదు. అందుచేత, యీ యూనిట్ శిరోజాలను ఎగుమతిచేసే ప్రశ్న ఉత్పన్నంకాదు.

(బి) ప్రభుత్వ వ్యాపార సంస్థ 25 లక్షల లాభం ఆర్జించలేదు. తిరుపతి, మదరాసులోని అంబత్తూరు యీ రెండు సెంటర్సుయొక్క శిరోజాలు కలిపి 1,89,940 రూపాయలు మాత్రమే. ప్రభుత్వానికి లాభ పథకం ఏమీలేదు.

(సి) లేదు. ఇది భక్తితోకూడుకున్నది. డబ్బుకు ఆశపడి చేసేపనికాదు అని మనవిచేస్తున్నాను. అయితే, గౌరవ సభ్యులు దీనికి ప్రోత్సాహం

చేయాలనుకుంటే నిశ్చలమైన భక్తితో ఆదర్శమూర్తులుగా వారివారి నియోజక వర్గాలలో వుండే దేవాలయాలకుపోయి కార్యక్రమం సాగిస్తే రాష్ట్ర మొత్తంగా వ్యాప్తి అవుతుందని నేను ఆశిస్తున్నాను.

(డి) ఔను. ఈ విషయం క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ వ్యాపార సంస్థ విగ్ ఇండియా వారికి నివేదించబడింది. లోగడ వాగ్దానం చేసిన ప్రకారం తిరుపతిలోని మానవ శిరోజాల ప్రాసెసింగు యూనిట్టును సమస్త హంగులుగల విగ్ ఫ్యాక్టరీగా మార్చే విషయాన్ని తీవ్రంగా ఆలోచించవలసిందిగా వారిని కోరడం జరిగింది. వారినుండి జవాబు అందవలసివుంది.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ శిరోజాలను ఎగుమతి చేయడంవల్ల 25 లక్షలు రాలేదు, ఒక లక్ష రూపాయలే వచ్చాయి, యీ లక్ష రూపాయలుకూడా తిరుపతిలోను, మరొకచోటవున్న శిరోజాలవల్ల వచ్చింది అన్నారు. అయితే మన వాటా ఎంత ?

శ్రీ జి. సి. వెంకన్న :—తిరుపతి దేవాలయంనుంచి వచ్చే శిరోజాలను. అటు తరువాత మదరాసులోని అంబత్తూరులోని శిరోజాలను కలిపి విగ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. సెంట్రలు గవర్నమెంటు విగ్ ఫ్యాక్టరీ కాబట్టి, వారు కొని చేస్తున్నారు కాబట్టి, యీ రెండూ కలిసి వుండడంవల్ల ఒక్కొక్కటి చెప్పడానికి వీలులేదు.

శ్రీ జి. శివయ్య :—స్టేటు ట్రేడింగు కార్పొరేషను క్రింద మదరాసులో విగ్ ఫ్యాక్టరీకి 50 లక్షల రూపాయలు ఇన్వెస్టు చేశారు. ఇది వారు పబ్లిష్ చేసిన పాంప్లెట్ ప్రకారం తెలుస్తోంది. ప్రాసెసింగు యూనిట్స్ తిరుపతిలోను, పళనిలోను రెండు పెట్టారు. 75 per cent of the raw materials is drawn from Andhra Pradesh particularly fiom Tirupatı, Simhachalam and other places. They have closed the factory and 260 employees were thrown out of employment. తిరుపతిలో 200 మంది వర్కర్సును పెట్టారు, పళనిలో దాదాపు 300 మంది, విగ్ ఫ్యాక్టరీలో 1500 మంది పని చేస్తున్నారు. తిరుపతిలో ప్రాసెసింగు యూనిట్ ఏప్రిల్ నుంచి క్లోజ్ చేయాలనే అభిప్రాయంలో, క్లోజ్ చేశారు. ఈ విషయం రిప్రజెంటుచేసినప్పుడు ఇక్కడవున్న ఇండస్ట్రియల్ మినిష్టరుకూడా వ్రాస్తే ఒక రిప్లయి వచ్చింది. The Govt. of India clossed pown the factory and we have no hand in it. అని వచ్చింది. మన ప్రభుత్వం చర్య తీసుకొని యీ ప్రాసెసింగు యూనిట్ అయినా ఓపెన్ చేస్తారా ? వీరికి ఎంప్లాయిమెంటు యిప్పిస్తారా ? లేకపోతే ఆల్టర్నేటివ్‌గా, మనకు రా మెటీరియల్స్ ఉన్నాయి కాబట్టి మనమే దేవస్థానం డబ్బు ఖర్చుపెట్టి విగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జి. సి. వెంకన్న :—తిరుపతిలో విగ్గుల ఫాక్టరీ పెట్టాలనే ఉద్దేశంతో 1968 వ సంవత్సరంలోనే స్టేటు ట్రేడింగ్ కార్పొరేషను వారికి నివేదించాము. అప్పటినుంచి ఇంతవరకు బదులు లేకుండా ఉన్నది. వెంటనే అది స్థాపించడానికి అవకాశం కల్పించకపోతే ఆంధ్ర దేశంలో ఉత్పత్తి అయే శిరోజాలను వ్యాపార సంస్థకు అమ్మకుండా నిలుపుదల చేయాలని ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మొట్ట మొదట తిరుపతిలో మానవ శిరోజాలను దేవస్థానం వారు ఆక్షను వగైరా పద్ధతులలో అమ్ముతున్నారు. దానివల్ల ఎక్కువ డబ్బు రావడానికి అవకాశం ఉంది. కాని స్టేటు ట్రేడింగ్ కార్పొరేషను వారు గవర్నమెంటు సంస్థ కాబట్టి అది మాకు ఇవ్వవలసిందని చెబితే ఒక షరతుపై ఒప్పందం జరిగింది. తిరుపతిలో విగ్గు ఫాక్టరీ పెడతామనే షరతుతో ఒప్పందం జరిగింది. దానినుంచి వారు తప్పుకోవాలి అని ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది ఆ షరతు ప్రకారం అక్కడనే పెట్టేట్లు లేకపోతే తిరుపతిలో వచ్చే మానవ శిరోజాలను మన ఇష్టం వచ్చినట్లు స్టేటు ట్రేడింగ్ కార్పొరేషనుకు ఇస్తామో, ఏ పద్ధతి కావాలంటే ఆ పద్ధతిని అవలంబిస్తామని హెచ్చరించామని అనుకుంటాను. ఆ విధంగా చెప్పి ఉండకపోతే ఖచ్చితంగా చెప్పడం జరుగుతుంది. ఎస్.టి.సి.ఛీఫ్ సంవత్సరం క్రితం వచ్చినప్పుడు వారికి కూడా చెప్పడం జరిగింది.

### GUNDERU ANTI-SUBMERSION SCHEME

175—

*298 (7385) Q.—Sri K. Someswara Rao (Nidumolu) :—Will the hon. Minister for Medium Irrigation and Flood Contral be pleased to state :

(a) the extent to which the Anti-Submersion scheme of Gunderu has been implemented in Krishna District ;

(b) the amount of expenditure incurred therefore ; and

(c) the time required to complete this scheme ?

The Minister for Medium Irrigation and Flood Control (Sri R. Narapa Reddy) :—(a) The work of anti-submersion scheme of Gunderu in Krishna District was sanctioned and taken up in eight reaches from M· 28/2 plus 330 to M. 36/20.

(b) Rs· 8.40 lakhs.

(c) It cannot be said now as the completion of the scheme will depend upon the availability of funds.

శ్రీ కె. సోమేశ్వరరావు:—ఈ డ్రెయిన్ వల్ల విపరీతంగా నష్టం జరుగుతోంది. దీనిని మూడు రీచెస్‌లో చేయడం జరిగింది కాని ముఖద్వారం మొదట పని చేయలేదు. మొదట ముఖద్వారం లో పని పూర్తి చేస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—ముఖద్వారం వద్ద హ్యూమన్ లేబరుతో జరిగే పని కాదు. డ్రెడ్జర్లు అవసరం. డ్రెడ్జర్లు వచ్చిన తరువాత ఆ ప్రయత్నం చేస్తాం.

## SHORT NOTICE QUESTION AND ANSWER

180—A

### ENHANCEMENT OF HIRE CHARGES OF TRACTORS ETC.,

*1722-1 :—Sarvasri R. Mahananda' P. Venkata Reddy, G. Subba Naidu&Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Marketing be pleased to state :

(a) whether it is a fact that the Andhra Pradesh Agro Industries Corporation has enhanced the hire charges of Tractors, Bull Dozers and Pump Sets supplied to the Agriculturists;

(b) if so, what are the present rates of hire charges of each category; and

(c) what are the previous rates of hire charges, charged by the Agricultural Department and what are the enhanced rates?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani):—

(a) Yes, Sir. The State Agro-Industries Corporation has enhanced only hire charges in respect of tractors and bulldozers. The Corporation has not been biring pumpsets to agricultursts and as such enhancement of hire charges in respect of pumpsets does not arise.

| | | | | |
|---|---|---|---|---|
| (b) 80–120 | H. P. Crawler tractor | .. | Rs. 71–per | hour. |
| 60–80 | H. P. -do- | .. | Rs. 57– | ,, |
| 50–00 | H. P. Wheeled tractor | .. | Rs. 30– | ,, |
| 30–38 | H. P. -do- | .. | Rs. 26– | ,, |
| 20–25 | H. P. -do- | .. | Rs. 23- | ,, |

(c) Rates prevailed under Government upto 15-6-1969 for agricultural purposes.

| | | | | |
|---|---|---|---|---|
| 80–120 | H. P. Machines | .. | Rs. 25– per | hour. |
| 60–70 | -do- | .. | Rs. 18/– | ,, |
| 40–50 | -do- | .. | Rs. 15– | ,, |

For non-agriculture purposes double the above rates were charged.

Rates indicated under answer (b) above were adopted by Agriculture Department from 16-6-1969 to 30-6-1969 and they are the enhanced rates of state Agro-Industries Corporation from 1-7-1969.

(శ్రీ) ఆర్. మహానంద :—అగ్రికల్చరు డిపార్టుమెంటు క్రింద ఉండగా ట్రాక్టర్లు, బుల్ డోజర్లు వంటి వాటికి ఏ రేట్లు ప్రకారం హైరుకు ఇస్తున్నారు? అగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషనుకు ట్రాన్స్‌ఫరుచేసిన తరువాత ఏ రేట్ల ప్రకారం ఇస్తున్నారు? కంపారేటివ్‌గా అంకెలు చెబితే బాగుంటుంది.

(శ్రీ) రామచంద్రరావు కళ్యాణి :—చెప్పానుకదా. అగ్రికల్చరు డిపార్టు మెంటులో ఉండేటప్పుడు 80-120 హెచ్.పి. మెషిన్సు రు. 25 లుంటే ఇప్పుడు రు. 71 లు ఉంది. 60-70 హెచ్.పి. మెషిన్సు రు. 18లు ఉంటే ఇప్పుడు 50-80 హెచ్.పి. వి రు. 57లు ఈ విధంగా ఉన్నాయి.

(శ్రీ) ఆర్. మహానంద :—అగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తరువాత డిపార్టుమెంటల్ రేట్లకంటె ఎక్కువైనాయని స్పష్టంగా తెలిసినదే. రేట్లు తగ్గుతాయి అనుకుంటే రెండు మూడు రెట్లు పెరిగిపోయాయి. ఇది పెద్ద తెల్ల ఏనుగు మాదిరి తయారైనది. ఎఫ్. సి. ఐ. పెట్టడం వల్ల క్వింటాలుకు

రు. 10 లు నెత్తిన వేసుకుంటున్నాము. అదే విధంగా ఇదీ జరుగుతున్నట్లు తోస్తున్నది. ఇది కొంతమందికి ఉద్యోగాలు వేయడానికి తప్ప రైతులకు ప్రయోజనం కనబడడం లేదు. నో లాస్. నో ప్రాఫిట్ అంటున్నారు. కాని ఇంత ఎక్కువగా పెంచితే ఎట్లా ? ఇదివరకు డ్రిల్లింగ్‌కు రెండున్నర రూపాయిలుంటే ఇప్పుడు ఐదున్నర ఐనది. బ్లాస్టింగ్‌కు రు. 23 లుంటే ఇప్పుడు రు. 72 లు చేసారు. ట్రాక్టర్లకు కూడా పెంచారు. ట్రాక్టర్లు అద్దెకు ఇవ్వడం లేదు అంటున్నారు. ఒక్కొక్కదానికి రెండు మూడు రెట్లు పెరిగిపోయాయి.

శ్రీ రామచంద్రరావు కల్యాణి :—పెరగడానికి కొన్ని కారణాలున్నాయి. వాటిని మీ ముందు పెడతాను. ఇదివరలో మనకు వస్తుండే సబ్సిడీ ఇప్పుడు బంద్ ఐనది. ప్లానింగ్ ఇవాల్యుయేషను ఆఫీసర్లు ప్రెస్ జేసిన తరువాత, అనేకమైన ఖర్చులు పెరిగిపోవడంవల్ల రేట్లు పెంచడం తప్పనిసరి ఐనది. Evaluation officers. Revenue Committee and Sri C. V. Raman వారు కూడా మమ్మల్ని ప్రెస్ చేసారు. రేట్లు పెంచాలని అన్నారు. మేము 30 పర్సెంటు తగ్గించి వేసాము. రు. 71 లను రు. 84 లు చేయాలన్నప్పటికి మేము రు. 71 లు చేసాము.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు (తాడపత్రి) :—అధ్యక్షా, ఆగ్రో ఇండస్ట్రీస్‌కి అప్పచెప్పినతరువాత గవర్నమెంటునుంచి ఆగ్రో ఇండస్ట్రీస్‌కి ఎకనామిక్ రేట్సుతో వ్యవహారం చేయాలని ఏమయినా ఇనస్ట్రక్షన్స్ యిచ్చారా? ఒకటికి మూడింతలు రేట్సు పెరిగాయి. రాయలసీమలోను తెలంగాణాలోను భూమి ధరకంటె నాలుగంతలు, 5 అంతలు అవుతున్నది. అంతకుముందుమాదిరి సబ్సిడీ యిచ్చేటట్లు యివ్వడానికి అవకాశం ఉందా ? రేట్సు పెంచిన తరువాత బుల్‌డోజర్సు పనిచేయకుండా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనువారి షెడ్సులో ఉన్నాయని తెలుసునా ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :—అధ్యక్షా, ఇంతకుముందే మనవి చేశాను. అందరూ టెక్నికల్ పాయింట్సులోనే చెప్పినారు. ఎవాల్యుయేషన్ ఆఫీసరు రామన్‌గారి ఒపినియన్ ప్రకారమే రేట్సు ఎన్‌హాన్స్ చేయాలని సజెషన్ యిచ్చినాము. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో సబ్సిడీ యివ్వడంలేదని వారు చెప్పినారు. సబ్సిడీ యివ్వరాదని మేనేజింగ్ డైరెక్టర్స్ అండ్ చైర్మన్ ఆఫ్ ది ఆగ్రో యిండస్ట్రీస్ కాన్ఫరెన్సులో నిర్ణయం చేసినారు. ప్లానింగు డిపార్టుమెంటు సబ్సిడీ యివ్వరాదని వ్యతిరేకం చేసినారు.

శ్రీ పి. వెంకటరెడ్డి (కనిగిరి) :—ఎవాల్యుయేషన్ ఆఫీసరు చెప్పారు. ఇంకొకరు చెప్పారు అని టెక్నికలుగా మాట్లాడితే అన్యాయం అవుతుంది. బిజినెస్ పాయింట్ ఆఫ్ వ్యూ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చూస్తే చాలా అన్యాయం జరుగుతుంది. సెంట్రల్ గవర్నమెంటునుంచి సబ్సిడీ తెప్పించుకొని సబ్సిడీ యివ్వాలి. అందుచేత వెనుకటి రేట్సుకయినా యిస్తారా ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :—పరిశీలన చేసి ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వస్తుందని రైతులను ఉద్ధరిస్తుందని అనుకున్నాము. కాని బుల్‌డోజర్సు అన్నీ కూడా నిద్రపోతున్నాయి. స్టాఫ్ మిగిలింది. రైతులకు ఉపయోగపడడం లేదు. 84 రూపాయలకు రికమెండ్ చేస్తే 71 యిచ్చారు. అంతవరకు సంతోషం. గవర్నమెంటు ట్రాక్టర్సువల్ల రైతులకు ఉపయోగం జరగడంలేదు; ఖరీదైనవి కాబట్టి. ప్రయివేటువారు ట్రాక్టర్సుకొని రెండుసంవత్సరాలకోవల ట్రాక్టరు ఖరీదు సంపాదిస్తున్నారు. నేషనలైజేషను స్టేటు ఎంటర్‌ప్రయిస్ అంటే ప్రజలకు రోత పుట్టించేటట్లు చేస్తున్నారు. సబ్సిడీ లేకపోవడం ఒకటే కాదు. మిస్ మానేజిమెంటుకూడా ఒక కారణం. అడిగినప్పుడు రాకపోవడం ఒకటి, ఓవర్‌చార్జెస్ అయిన వంటున్నారు. ఎవాల్యుయేషన్ రిపోర్టు యివ్వండి. కథ బయటపడుతుంది. అగ్రికల్చరు డిపార్టుమెంటుకయినా యివ్వండి. లేక రైతులకు యివ్వము అని అదయినా స్పష్టంగా చెప్పండి.

శ్రీ రామచంద్రరావు కల్యాణి :—ఓవర్ చార్జెస్ తక్కువ చేసినాము. మైలేజి చార్జెస్ చేసినాము. ఫ్యాక్టరీ నుంచి అదే రేటు వస్తుంది. ప్రాక్టికల్‌గా ఫీల్డు మీద పని చేసినప్పుడు ఆ గంటలు లెక్కపెడుతున్నాము. సబ్సిడైజ్డు రేట్సు ఉంటేనే ఐ పర్సనల్లీ ఫీలు బీద రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. లేకపోతే బాధాకరంగా ఉంటుంది. 71 రూపాయలు పే చేయాలంటే బర్డెన్ అనుకుంటాను. ఫైనాన్షియలు పొజిషను చాలా క్లిష్ట పరిస్థితిలో ఉంది. ఏమి ఆలోచన చేయాలని బాధాకరంగా ఉంది.

శ్రీ పి. సుబ్బయ్య :—మంత్రిగారు దీనిని కమర్షియలు బేసిస్ మీద ఆలోచన చేస్తున్నామన్నారు. రేట్లుపెంచక పూర్వం ఎక్కువగా వాడుగకు తీసుకునేవారా లేక యిప్పుడు ఎక్కువగా తీసుకుంటున్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇప్పుడు కూడా బాగానే తీసుకుంటున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఫ్యాక్ట్సు అండు ఫిగర్సు చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మొన్న కాన్ఫరెన్సు పెట్టినాము. ఈ మధ్య స్పీకరుగారు కూడా దయచేశారు. ఆ మీటింగుకు. 48 రూపాయలు, 50 రూపాయలు సబ్సిడీ యిస్తుంటే యిదివరకటి రేటు. ఇప్పుడు సబ్సిడీ అనేది పోయిన తరువాత దానిలో ప్రాఫిట్ ఏమి అవసరంలేదు. ఇందాక గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు వర్కబుల్ రేటు ఉండాలి. ఏమి ఖర్చవుతుందో అంతే. లెక్కలు కావాలంటే చూడండి. లాభం ఏమాత్రం ఎవరికీ అవసరంలేదు. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు అవసరం లేదనే పద్ధతి మీద ఆలోచించి రేటు ఫిక్సు చేయండి ఆక్షేపణ లేదు. నిజమే సబ్సిడీతో తక్కువ రేటుకు వస్తున్న దానితో పోలిస్తే ఎక్కువగా కనిపిస్తుంది. ప్రక్కరాష్ట్రాలతో పోలిస్తే అక్కడ యిక్కడి కంటె ఎక్కువగా ఉంది. ఐడిల్‌గా ఉంది అనడం అంత నిజం కాదు. ఎందుకంటె దానికి కూడా కూలి ఉంది.

శ్రీ ఆర్. మహానంద :—ఎకనామికు రేట్సు అంటూ లూబ్రికంట్సు రేటు ఎక్కువ అంటున్నారు. 1968 కి 1969 కి ఎంత ఎక్కువ అయినాయి? ఎస్టా

ల్లిష్మెంటు చార్జెస్ యిష్టం వచ్చినట్లు పెంచి అవన్నీ రేట్ల మీద వేయాలంటే కష్టం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎస్టాబ్లిష్మెంటు చార్జెస్ ఊరికే విపరీతంగా వేయకుండా తగ్గించుదాము. అదీ ఆలోచిద్దాం. వెరీ గుడ్. ఏదయితే పని చేయడానికి ఎంత ఖర్చవుతుందో అది వేయండి.

శ్రీ పి. సుబ్బయ్య :—దీని విషయంలో ముఖ్యమంత్రిగారు మరల అందరిని పిలిపించి చర్చించి ఎంత వర్కబులో ఎంత కాదో నిర్ణయించుదాము. ఓవర్ హెడ్ చార్జెస్ ఎంత ఉన్నాయో, జరుగుతున్న కార్యక్రమాన్ని పర్వ్యూలోకి తీసుకుని ఏది వర్కబుల్ రేటో దానికి నిర్ణయిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—లక్షణంగా. స్పీకరుకు దీనిలో చాలా యింటరెస్టు. అందుచేతనే అరగంట టైము యిచ్చినారు, ఎందుచేతనంటే అగ్రికల్చరు యింపార్టెంటు.

Mr. Speaker :—So, if the Speaker gives more time, it means, he is personally interested ? (Laughter)

Sri K. Brahmananda Reddy :—No, Sir. How is he personally interested ? He is interested in the agriculturists.

Mr. Speaker:—I am sorry. I can't give any more time. It means, I will take more interest.

Sri K. Brahmananda Reddy :—No, Sir. That is not my intention. I am very sorry. I say, the Speaker is also very interested in the argriculturists in seeing to it that if the rates are very high why not something be done. That is his intention also. That is why, I say, Sir, you convene a meeting, call the other members also. I will call the officers and they will explain the position and whatever can be done to help the agricuiturists, I have no objection.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మినిష్టరుగారు పిలవాలి. స్పీకరుగారు కాదు పిలువవలసినది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నాకు ఆక్షేపణ లేదు.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### KINNERSANI PROJECT

66—

* 891 (1597) Q.—Sarvasri Vobbilisetty Rama Rao, C. Janga Reddy and A. Madhava Rao :— Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) whether the water from the Kinnersani Project is being allotted for irrigation purposes to the lands in Palvancha taluk of Khammam district ; and

(b) if not, the reasons for not giving water for the irrigation of the lands ?

A :—

(a) No Sir.

(b) The Kinnerasani Project has been constructed exclusively for the use of Kothagudem Thermal Station and it is not possible to divert any supplies for irrigation purposes.

INSPECTION OF HOTELS BY HEALTH OFFICERS

167—

*770 (1810) Q.—Sri N. Raghva Reddy :— Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government will implement the system of inspection of hotels and other places of sale of eatables in the State by the Health Officers once in every 15 days ; and

(b) whether the Government are aware that no such inspections are taking place at present though the necessary powers are vested in them ?

A :—

(a) The Health Officers are inspecting hotels and other places of Sale of eatables within their jurisdiction during their routins duties and taking action to prosecute the parties for violations under sections 293, 294 and 296 of the Andhra Pradesh Municipalities Act, 1965. Necessary instructions have also been issued in this regard to all Municipal Health Officers and Secretaries of Municipalities where there are no Municipal Health Officers.

(b) Does not arise.

WAKF BOARD FOR NELLORE

168—

* 179 (2405) Q.—Sri A. Madhava Rao :-Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether any Wakf Board for Nellore district has been constituted ; and

(b) if not, the resons therefor ?

A :—

(a) The Hon'ble Member is obviously referring to District Wakf Committees. A District Wakf Committee for Nellore District was re-constituted with effect from 1-5-1968.

(b) Does not arise.

DISCONTINUANCE OF CONTRIBUTION SYSTEM

170—

* 486 (2319) Q.—Sarvasri K. Butchaiah and Dhanenkula Narasimham :—Will the hon. Minister for Power be pleased to state ;

(a) whether there is any proposal under consideration of the Government to discontinue the contribution system at present in vogue in the village electrification scheme; and

(b) if so, when?

A :—

(a) The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(b) Does not arise.

PROVIDENT FUND OF MICA MINE WORKERS

172—

* 119 (1527) Q.—Sri T.C. Rajan :—Will the hon. Minister for Labour be pleased to state:

(a) whether any money collected as provident fund for Mine Workers, remains unpaid up-to date;

(b) if so, what is the amount and how it is going to be distributed; and

(c) what are the impediments to the payment to the respective workers?

A :—

(a) Yes, Sir.

(b) The amount is Rs. 28,398-45 P. as on Ist February, 69 It will be disbursed to the concerned after following the prescribed procedure laid down in the Employees' Provident Fund Act, 1952 and the Scheme made thereunder.

(c) The following are the various reasons for the non-payment of provident fund amounts to the beneficiaries :—

(1) List of family members in respect of some death cases where nominations have not been executed, are awaited from claimants;

(2) Non-receipt of casuality reports from the employer;

(3) Non-production by the claimants of the indemnity bond;

(4) Non-receipt of previous service particulars from the enployers where amounts have to be met from Death Relief Fund.

(5) Money-orders are returned unpaid due to the nonavailability of the claimants at the address given by them;

(6) Non-submissions of returns by some managements;

7) Some employers did not return the claims sent to them after varification and attestation; and

(8) In some cases, members did not claim for the payment of provident fund accumulations due to them.

SALE OF ANDHRA PRADESH MAGAZINE

174—

* 26 (6455) Q.—Sri T. C. Rajan:—Will the hon. Minister for Information and Public Relations be pleased to state :

(a) what are the net sales of monthly magazine 'Andhra Pradesh' in the year 1967-68 ;

(b) whether it is running self-sufficiently ;

(c) whether it is a fact that there are several complaints from News Agents regarding improper supply of the said magazine ;

(d) whether it is a fact that Shri N. Aswartham, News Agent, Madanapalli has sent Rs. 24 in the month of May 1967 for the supply of the Magazines, if so, whether it is a fact that he neither got the magazines nor got the refund of mony ; and

(e) the reasons for not supplying the magazines to the agents in time.

A:—

(a) The net sales of the monthly magazine "Andhra Pradesh' in 1967-68 are 1,37,771 copies of Telugu, 736 copies of Hindi, 677 copies of Urdu and 8,752 copies of English and the net amount realised Rs. 35,750-58.

(b) No, Sir. The magazine is distributed free of cost among Legislators and other V. I. P.s etc. and its sale price is quite less than the cost price.

(c) No, Sir. Except in a very few cases, no complaints are being received generally.

(d) Yes Sir, Shri N. Aswartham sent Rs. 24 in the month of May 67 as an advance for supply of 100 copies of the journal, By oversight they were sent by Railway Parcel under a V. P. letter which he refused to receive. This mistake was detected later and rectified by remitting back the amount as desired by him.

(e) The copies of the magzines are supplied to the Agents as and when they are received from the Government Press.

PRODUCTION OF LEMON GRASS OIL

177—

* 330 (951) Q.—Smt. Eswari Bai:—Will the hon. Minister for Small Scale Industries be pleased to state :

(a) whether there are possibilities in the State to produce lemon grass oil and lavender oil ;

(b) if so, whether any scheme was formulated by the Agriculture Department to exploit this on an experimental basis ; and

(c) the details of the said scheme ?

A :—

(a) No, Sir.

(b) & (c) Do not arise.

AYACUT UNDER RAMANAYYAPETA CHANNEL SCHEME

178—

* 993(1526-Y) Q Sarvasri Agarala Eswara Reddy, B. Papi Reddy, and T. C. Rajan :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether the ayacut under the Ramanayyapeta channel scheme of Kakinada Taluk in East Godavari District is not intended for any ayacut of 3,425 acres comprising 1,581 acres of Suryaraopet, 800 acres of Vakalapudi and 1,044 acres of Timmapuram and Ramanayyapeta ;

(b) if it is intended for such ayacut why inspite of several represesentations made to the concerned officials of the PWD at Kakinada and Dawlaiswaram water has not been available even for the raising of seed beds in this ayacut even as late as 7-8-1968 ;

(c) whether there has been extensive unauthorised use of water of this channel at the upper reaches thereof and whether any action had been initiated by the concerned officials of the PWD to prevent such unauthorised use ; and

(d) if not, what action will be taken against the officials of the PWD for not serving the legitimate needs in time of the ryots of the villages specified (a) above ?

A :—

(a), (b), (c) and (d) :—A statement is placed on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

WITH REFERENCE TO L. A. Q. No. 1526-Y (St)[(* 178) ]

(a) :—

Whether the ayacut under the Ramanayyapeta channel scheme of Kakinada taluk in East Godavary District is not intended for an ayacat of 3,425 acres comprising 1,581 acres of Suryaraopet, 800 acres of Vakalapudi and 1,044 acres of Timmapuram and Ramanayyapeta ;

A :—

The total ayacut under Ramanayyapet channel is Ac. 4,018 (Existing 1637 + New 2381). The details of which are as follows : Existing ayacut :—

| | | |
|---|---|---|
| 1. | Mamilladoddi village | 505 Acs. |
| 2. | Panasapadu village | 226 ,, |
| 3. | Timmapuram village | 400 ,, |
| 4. | Ramanayyapeta village | 406 ,, |
| | | 1637 Acs. |

New ayacut :—

| | | |
|---|---|---|
| 1. | Venkalapudi village | 800 acrs. |
| 2. | Suryaraopeta village | 1581 acrs. |
| | | 2381 acrs. |

Total ayacut.— 1637 + 2381 = 4018 acres.

Clause (b) :—

If it is intended for such ayacut why inspite of several representations made to the concerned officials of the PWD at Kakinada and Dowlaiswaram water has not been available even for the raising of seed beds in this ayacut even as late as 7-8-1969.

A :—

Water was made available to the ayacut in July itself. As the channel is a tail end channel, in sandy soil, there is difficulty to supply water. This was aggravated due to failure of monsoon at that time.

Clause (c) :

Whether there has been extensive unauthorised use of water of this channel at the upper reaches thereof and whether any action had been initiated by the concerned officials of the PWD to prevent such unauthorised use ; and

A :—

There was no extensive unauthorised use of water. Some stray cases of unauthorised irrigation noticed was brought to the notice of the Revenue Department. The Tahsildar and the R.D.O. Kakinada inspected the channel on 9-8-69 Along with the Section Officer, Kakinada and booked the unauthorised ayacut in the village limits of Sarpavaram and Mamilladoddi. The R. D. O. Kakinada has appointed one Special Tahsildar on Ramanayyapeta channel for a week to provent the broach and unauthorised irrigation.

Clause (d) ;—

If not, what action will be taken against the officials of the PWD for not serving legitimate needs in time for the ryots of the villages specifiad in (a) above :—

Answer :—

Does not arise.

EXPLORATION OF DIAMONDS

179—

* 421 (1779) Q.—Sri Agarala Eswara Reddy :—Will the hon. Minister for Commerce be pleased to state :

(a) whether the exploration of diamonds in the Cuddapah District of Andhra Pradesh were commenced by the Geological Survey of India in 1967-68.

(b) if so, what are the findings of the survey ; and

(c) whether a diamond was collected near Munimadugu in January, 1968 ?

A :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) No, Sir.

### Fish Storage Units

180—

* 825 (2101) Q.—Sri P. O. Satyanarayana Raju :— Will the hon. Minister for Fisheries and Ports be pleased to state :

(a) whether there are proposals to have big fish sotrage units in our State ;

(b) if so, where are they likely to be located ; and

(c) the cost of each such unit ?

A :—

(a) No, Sir.

(b) & (c) Do not arise.

## POINT OF INFORMATION

*re* : Employees in upper and lower Sileru projects.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అధ్యక్షా, అప్పర్ సీలేరు, లోయర్ సీలేరులలో రిట్రెంచి అయిన ఎంప్లాయీస్ అందరూకూడ అబ్జార్బ్ అయినారు. అబ్జార్బ్ అయినవారికి బ్రేక్ ఆఫ్ సర్వీసు లేదు, లాస్ ఆఫ్ పే లేదు అని చెప్పడము జరిగింది. అది యింకొక విధంగా జరిగింది. వివరాలు కేటగిరీ వైజ్ తెప్పించి ఈ హౌస్ ముందు పెడతాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అబ్జార్బ్ చేశాము అన్నారు. వారి సర్వీసు ఏమైనది?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—రిట్రెంచ్ అయిన వారిలో అబ్జార్బ్ అయినవారి లిస్టు నిన్న యిచ్చాను. వారికి బ్రేక్ ఆఫ్ సర్వీసు లేదు. లాస్ ఆఫ్ పే లేదు. రిట్రెంచ్డ్ అయిన మిగతావారి లిస్టు కేటగిరీ వైజ్ తెప్పించి టేబుల్ మీద వుంచుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనుష్యులు లేరు కనుక అబ్జార్బ్ చేయలేదని అన్నారు. కొందరిని అబ్జార్బ్ చేశామన్నారు. మొదట అన్నది మొత్తము అందరిని అబ్జార్బ్ చేశామన్నారు. లాస్ ఆఫ్ పే లేదని చెప్పారు. తక్కిన వారిని ఎందుకు అబ్జార్బ్ చేయలేదు.

Mr. Speaker :—He wants to get full information and give it to the House. The other day he made a statement that all of them have

been absorbed. It is not correct. Only some of them have been absorbed and there is no break of service in the case of those people who have been absorbed, but with regard to others who have not been absorbed, he wants to get full information and furnish to you.

[Sri Vavilala Gopalakrishnayya rose in his seat].

Mr. Speaker :—He said he would get full information. Let us wait for that information.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *re* :—STABBING TO DEATH OF SRI C. SRIRAMULU

Sri P. Narsa Reddy (Nirmal) :—Mr. Speaker, Sir, the late Sri Sriramulu was under orders of promotion On 11th August, he has gone from Hyderabad to Jaggayapet. One assailant at about 9 p. m. I believe, had stabbed him and caused some severe injuries in the stomach. He was taken to the Guntur Hospital where he died. There has been a suspicion that his own Peon in the office or some service rivalry, because he had filed a writ petition in the High Court, might have been the cause. But nevertheless, 3 people were arrested but they have been released. So, I invite the attention of the Government tomake an enquiry into the matter and see who are the culprits and bring them to book.

Sri J. Vengal Rao :—Sir, on 11-8-1969, Sri Sriramulu, Assistant Engineer, Public Works Department, Jaggayapet returned from Hyderabad at about 5.30 P. M. and went to his office at about 6.30 P.M. He left a bottle of liquor and Re. 1.00 with his Watchman Garutayya and went back to his house. He came to the office late in the night and after consuming the liquor asked Garutayya to bring a prostitute for him. The watchman was unable to comply with his desire. The Assistant Engineer then demanded Garutayya to get his daughter-in-law for satisfying his lust. On this, Garutayya got infuriated and stabbed the Assistant Engineer. The accused has been arrested. Investigation of the case registered in crime No. 57/61 US 302 of IPC, Jaggayapet Police Station, disclosed that the deceased has immoral habits and his office wacthman Garutayya was being utilised by him to bring women to his office in the night. This murder had nothing to do with official rivalry or regional feelings The case is being investigated.

### *re* : GRIEVANCES OF WORKERS OF THE SARVARAYA TEXTILES KAKINADA

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, సర్వారాయ టెక్స్‌టైల్ మిల్లు కార్మికులకు జరుగుతున్న అక్రమాల విషయము, రాష్ట్రములో మొత్తము లేబరు డిపార్టుమెంటు అంతా ఏ విధంగా కార్మికులకు ఇవ్వవలసిన రక్షణలను అమలు పెట్టడము విషయములో విఫలమవుతున్నదో ఇది ఒక టెస్టు కేసుగా వున్నది. కార్మికులందరిని కలవరపరుస్తున్నది. కార్మికుల రక్షణకు ప్రత్యేకమైన శాసనాలు వున్నవి. వేజ్ ప్రొటెక్షన్, కరువు భత్యము, వారి పని నిలకడ విషయము,

వారు తమ హక్కుల విషయముతో సమ్మెచేసే విషయము ఇటువంటి రక్షణ లున్నవి. తూర్పు గోదావరి జిల్లాలోని సర్వారాయ టెక్సటైల్ మేనేజిమెంటు ఈ రక్షణలన్నింటినీ కాలదన్ని కార్మికులలో రైవల్ యూనియన్‌ను ఏర్పాటు చేయడము ప్రభుత్వ ఉద్యోగులనుకూడ తమ గుప్పెట్లో పెట్టుకొని దొంగ అగ్రిమెంటుమీద వారిని సాక్షులుగా తీసుకొనడము, ట్రిబ్యునల్ అంగీకరించిన విధానానికి అడ్డుగా వుండడము ఈ పద్ధతులు అవలంబించిచేస్తూ వుండడంవల్ల కార్మికులలో తీవ్ర సంక్షోభము వచ్చినది. ఉత్పత్తి పడిపోయినదా అంటే అది ఏమీ లేదు. 1968 లో 45 లక్షల యారన్ పొడ్యూస్ అయినది. 1967 లో 89 లక్షల యారన్ పొడ్యూస్ అయినది. ప్రధానమైన పరిశ్రమ అయివుండి కూడ ప్రతిసారి కార్మికులను డిస్మిస్ చేయడము జరుగుతున్నది. లేబరు డిపార్టుమెంటు చాల అచైతన్యముగా ఉన్నది. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ అక్టును బట్టి కోర్టు ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పరచడము, ట్రిబ్యునల్ ద్వారా విచారణ జరిపించే అవకాశాలున్నప్పటికీ చాల మంది కార్మికులను పనినుంచి తొలగించ డము వంటి చాల అక్రమాలు సాగిస్తున్నారు. లేబరు మంత్రిలలో వీరు మూడవ వారు. ఈ నాడు ఈ సమస్య వీరి ముందు వున్నది. లేబరు సమస్యల యందు అనుభవమువున్న సంజీవరెడ్డిగారు ఈ సమస్యలను పరిష్కారముచేసి పరిశ్రమాధిపతులలో వున్న లోపాలను సరిదిద్ది, కార్మికులకు రక్షణ కలుగచేయ వలసిన అవసరము వున్నదని మనవిచేస్తున్నాను.

Sri G. Sanjeeva Reddy :—A statement was made on the Floor of this House on 18-3-1969 by Sri K. V. Narayana Reddy, former Minister for Labour, in respect of call attention notice by Sri C. V. K. Rao, M.L.A., on the labour unrest in Sarvaraya Textile Mill, Kakinada. In February, 1969, the Management dismissed 8 workers for long absenteeism. etc. The Labour Officer has been instructed to undertake conciliation proceedings in all pending matters, including the dismissal of 8 workmen. He has since initiated conciliation proceedings, on the issue relating to the dismissal of 8 workmen in addition to the issues relating to the dismissal of 36 workmen effected by the Management previously, bonus, increase in dearness allowance and grant of casual leave' etc., raised by the Sarvaraya Textile Factory National Workers Union.

In regard to the dismissal of 36 workmen, it may be clarified that the cases of 16 workmen were first referred to adjudication in April 1966, but the Industrial Tribunal held in July 1967 that there was no proper case. In regard to the other 20 workmen, the Union was advised to raise a dispute. The Sarvaraya Textile Factory National Workers Union has now raised a dispute, not only of the 20 dismissed workmen, but also of the 16 empolyees mentioned above along with the other issues. The 8 workmen were subsequently dismissed for long absenteeism. The above issues were taken up in conciliation and the first meeting was fixed for 7-8-1969. If after the receipt of the Labour Officer's report it is disclosed that there was an unfair labour practice or victimisation on the part of the Management, the Government will not hesitate to take appropriate

measures to protect the interests of the labour. The main reasons put forth for the constitution of the court of enquiry are that the Management has undertaken victimisation, harassment, exploitation, unfair labour work. As regards the appointment of court of enquiry, I may state that the Government will not hesitate to appoint a court of enquiry if the victimisation and unfair labour practice are of a continuous and persistent nature and we will take all possible action.

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH MUNICIPALITIES (SECOND AMENDMENT) BILL, 1969

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1969."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1969."

The motion was adopted.

### THE ANDHRA PRADESH GENERAL SALES TAX (AMENDMENT) BILL, 1969

Sri K. Vijaya Bhaskara Reddy :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1969."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1969."

The motion was adopted.

శ్రీ బి. రత్నసభాపతి : —Copy ఇవ్వలేదండి.

Mr. Speaker :—They will be circulated to you.

Sri K. Vijaya Bhaskara Reddy :—He is referring to the judgement copy. Amendment Bill will be circulated, but do you want the judgement also to be circulated.

Mr. Speaker :—Not all the copies. Just one or two copies; place them in the library.

THE ANDHRA PRADESH (ANDHRA AREA) PROPRIETARY ESTATES VILLAGE SERVICE AND THE ANDHRA PRADESH (ANDHRA AREA) HEREDITARY VILLAGE OFFICES LAWS (REPEAL) BILL, 1969

Sri P. Thimma Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill, 1969, be read a first time."

Mr. Speaker :—Motion moved.

Sri P. Thimma Reddy :—Sir, as a preface, I may be permitted to present the objects and reasons

The Supreme Court held that Section 6 (1) of the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Act, 1895, which is in force in the Andhra area, in so far as it had made discrimination on the ground of descent only in the matter of appointment of village officers was violative of the fundamental right under Article 16 (2) of the Constitution and void. The Supreme Court also held that the office of village munsif under the Act is an office under the State within the meaning of that term in Article 16 (1) and (2) of the Constitution.

In view of the above decision of the Supreme Court, it was decided (1) to repeal the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates Village Service Act of 1894 (Act II of 1894) and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Act of 1895 (Act III of 1895) and certain other enactments in force in the Andhra area as they contain provisions for appointment of village officers on the basis of hereditary principle which offend Article 16 (1) and (2) to make rules under the proviso to Article 309 of the Constitution regulating the recruitment and the constitution of service of village officers in the Andhra area As there was urgent need to make rules governing the conditions of service of village officers in the Andhra area and as the State Legislature was not in session then, the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates Village Service and Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Ordinance 1969 (Ordinance I of 1969) was promulgated by the Governor on 22nd May, 1969, so as to give effect to the above proposal. This Bill is intended to replace the said Ordinance by an Act of the State Legislature.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, యీ బిల్లు సుప్రీం కోర్టు తీర్పుకు అనుకూలంగా ఉండేట్లు తీసుకుని వస్తున్నారు. అయితే లోగడ చాలాసార్లు ప్రభుత్వం గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధులుగాని, పుర ప్రముఖులతోగాని కన్సిడర్ చేసి వీలయితే కాన్‌స్టిట్యూషన్ ఎమెండు చేయడానికి వీలయితే ప్రయత్నిస్తామనడం జరిగింది. ఆ ప్రతినిధులకు ఇటువంటి ఒపినియను కలిగించారు. దీనికి భిన్నంగా రూల్సుద్వారా ఆక్టును అమెండుచేసే ప్రయత్నం చేశారు. అసలు ప్రభుత్వంవారు యీ గ్రామీణ వ్యవస్థ అనేదానిని క్షుణ్ణంగా ఆలోచిస్తే ఎందుకు యీ వంశపారంపర్య హక్కులు కల్పించారో ఎందుకు వారిని పార్ట్ టైమ్ సర్వెంట్సు అని డిక్లేరు చేశారో అనేది అర్థం చేసుకుంటే గ్రామీణ వ్యవస్థ పటిష్టంగా ఉండే విధంగా వాటిమీద ఆధారపడి ఉంది వాటి పునాదులు అనేది

మరచిపోకూడదు. సుప్రీంకోర్టు ఏదో తీర్పు చెప్పారు కాబట్టి దానికి అనుగుణమయిన పద్ధతి చేస్తాం అన్నారు. కాని వారిచ్చిన రూల్సు చూస్తే అలాంటివి హెరిడిటరీ రైట్స్ తీసినందువలన వాటిని రీప్లేస్ చేయడానికి ఏమయినా రూల్సు చేశారా అంటే లేదు. లోగడ వారికి ఆస్థి ఉన్నా లేకపోయినా ఆ గ్రామంలో ఉన్న పరిస్థితులనుబట్టి అతనికుండే పలుకుబడినిబట్టి అతనికి యీ ఉద్యోగాలు వచ్చేవి. అప్పుడు దానికి భిన్నంగా కావలిస్తే ఆ గ్రామంలో అప్లికెంట్సు ఉంటే వారికే ఇవ్వాలి. 5వ తరగతి, 8వ తరగతి అంటే ఎనిమిదవ తరగతి గ్రామంలో ఎంతమంది చదువుకొని ఉంటారనేది అర్థం చేసుకోవాలి. హెరిడిటరీ రైట్స్‌కు భిన్నంగా ఈ రూల్సు వచ్చాయి కనీసం ప్రతినిధుల ఉద్దేశం అమలుచేయడానికి అవకాశం ఇందులో లేదు. వారిని పార్ట్‌టైం సర్వెంట్సుగానే డిక్లేరు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంటక్టుకు రూల్సు ఫండమెంటల్ రూల్సు వారికి అప్లయి కాదనేది ఇందులో ఉంది. ఇంకొకటి సెక్షను 14 రూలులో మూవబుల్ ఇమ్మూవబుల్ ప్రాపర్టీ 5,000 రూపాయలవరకు సెక్యూరిటీ ఇవ్వాలన్నారు. అసలు మొదటి నుంచి ఇది భిన్నమయిన సూత్రం. లోగడ అస్థి ఉన్నా లేకపోయినా ఆ గ్రామంలో అతనికున్న పలుకుబడినిబట్టి ఉద్యోగాలు వస్తుంటే యీ నాడు యీ సెక్యూరిటీ ఇస్తేగాని కుదరదు అంటే ఎట్లాగ. వంశ పారంపర్య హక్కు తీసేశామన్నారు. సుప్రీంకోర్టుకు పోయి నాకు చదువు యోగ్యత అన్నీ ఉన్నాయి. టెస్ట్సు అన్నీ పాసయినాను కాబట్టి, నేను 18 సంవత్సరముల పైబడ్డాను అయినా సెక్యూరిటీ కట్టమంటే కోర్టుకు పోవడానికి అవకాశముంటుందికదా. అటు ఆస్థి ఉన్నవాడేకాని యీ ఉద్యోగానికి అర్హుడు కాదనే అర్థం ఉంది. ఇది గవర్నమెంటువారి ఇష్టానుసారం చేయడానికి దారితీస్తుంది. ఇంప్రాపర్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ ప్యూరిటీ ఆఫ్ లా లేకపోవడానికి అవకాశం కలుగుతుందనేది మనవి చేస్తున్నాను. 18వ రూలు ప్రకారం చదువుకున్నా లేకపోయినా వాడు యోగ్యుడు అనే నమ్మకముంటే ఉద్యోగమిస్తారు. మీకు ఇష్టమయితే మీకు తెల్లవారుజామున కలవస్తే వాడికి చదువు వచ్చినా రాకపోయినా మీకు ఇష్టంవచ్చిన వారిని ఇష్టం వచ్చిన రెండు ప్రశ్నలు—ఆవుకు రెండు చెవులున్నాయి, రెండు కొమ్ములున్నాయని.—రెండు ప్రశ్నలువేసి వాడికి ఉద్యోగం ఇస్తారు. అట్లాంటి అన్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. ఇందులో ఇంకొకటి కూడా పెట్టారు. ఆ గ్రామాలు కొన్ని groups చేస్తూ ఆ గ్రామాలలో ఇదివరకు లోగడ పనిచేసేటటువంటి వాళ్ళలో, ఆ అధికారి ఎవరైతే appoint చేస్తారో, వారికి preference ఇవ్వమని అన్నారు. అధ్యక్షా, ఇదికూడ చాలా అన్యాయము. ఎందుకంటె లోగడ ఉన్నితన్ కమిటీద్వారా grouping of villages పెట్టితే కొంతమందికి retrenchment అవుతుంది. అప్పుడు మాకు జీతాలు ఎక్కువ చేయడానికి వీలవుతుందని ఒక proposal వచ్చినపుడు ప్రభుత్వము ముందుకు, దీనికి సంబంధించినటువంటి representatives అందరు కూడా ఏక కంఠంగా, ఇటు తెలంగాణాలో గాని, అటు ఆంధ్రలోగాని మీరు ఈ

grouping of villages పెట్టవద్దు. మీరు ఈ విధంగా వీళ్ళందరిని నిర్దాక్షిణ్యంగా retrench చేసినట్లయితే, దీనివలన చాలా అన్యాయం జరుగుతుందనే విషయాన్ని వారు ఏకరువు పెట్టిన దరిమిలా Advisory Committees లో, తక్కిన చోటిలో కూడా గవర్నమెంటు, in principle ఒప్పుకొని మళ్ళీ Rulesలో మళ్ళీ grouping of villages ఒకవేళ గవర్నమెంటు ఎప్పుడో ఒకసారి తెల్లవారుజామున grouping of villages చేయాలని అనుకొన్నట్లయితే అప్పుడు చేసి ఉన్న వాళ్ళలో వాళ్ళ ఇష్టం వచ్చినటువంటి వాళ్ళకు ఆ పట్టము కట్టనచ్చునని నేటటువంటిది కూడా దీంట్లో పెట్టి ఉన్నారు, అధ్యక్షా. ఇదికూడ అన్యాయమని నేను మనవి చేస్తున్నాను. ఇంకొకటి ఏమిటంటే, ఆ గ్రామాలలో అక్కడ ఉండేటువంటి అధికారి, ఆ village officerగాని, servant గాని 8 కిలో మీటర్ల దూరంలో ఉండడానికి అవకాశం ఇచ్చేటట్లుగా వసతి కల్పించారు residentialగా. ఏదో Agency areasలో అంటె, అక్కడ కొంత దూరము ఉండేటువంటి అవకాశము కల్పించడం మంచిదే కావచ్చు. కాని ఇతరచోట్ల ఆ గ్రామానికి 8 కిలో మీటర్ల దూరములో ఆ కరణమో, మునసబో, వెట్టో గనుక ఉన్నట్లయితే, మరి ఈ గ్రామస్తుల గతి ఏమి కావాలి. వారి రోజువారి నిత్యకృత్యముల విషయంలో గాని, కొన్నికొన్ని సలహాలు తీసుకొనే విషయంలోగాని, information తీసుకొనే విషయంలో గాని, ఒక పట్టా నంబరు కావాలంటేకూడా 8 కిలో మీటర్లు పోయి తీసుకోవాలంటె రైతుకు ఇది అయ్యే పనా? చాలా కష్టము. అందువల్ల అలాంటిది ఉండ దదు. ఏ గ్రామాలకు సంబంధించిన వారు ఆ గ్రామాలలో ఉండాలి. లేక దూరముగా ఉంటాము అనే పని అయితే, ఆ దూరము అనేది కనీసం 2 కిలోమీటర్లకంటె తక్కువగా ఉంటె మంచిది. అంతేగాని. ఈ విధంగా చేస్తే బాగుండదని మనవి చేస్తున్నాను. ఇక duties of village servants విషయంలో చాలా చిక్కు వస్తుంది. గ్రామానికి ఇద్దరూ, ముగ్గురూ village servants ఉంటె, అప్పుడు కరణమునకు, మునసబునకు తగాదా వస్తుంది వాళ్ళు ఎవరి దగ్గర ఉండాలి అనే విషయంలో. ఇటువంటి చిక్కులు లేకుండా...ఇప్పుడేమిటంటే దీంట్లో headman దగ్గర అంటె పటేలు దగ్గరే ఉండాలని పెట్టినారు. అలాగు కాకుండా ఈవేళ కరణము దగ్గర ఇద్దరు వుంటె, ఒకరేమో సర్వేపనికి land records వాటికి సంబంధించిన పనిచేసేటప్పుడు కరణము దగ్గర ఉండాలని, ఒకరేమో collections, ministerial workకు సంబంధించి ఇక్కడ ఉండాలని ఈ విధంగా clearగా instructions గనుక లేకపోయినట్లయితే, ఈ విషయంలో clash రావడానికి చాలా అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. రెండవది, ఈ ఉద్యోగంలో permanentగా ఖాళీలు ఏర్పడినపుడు, ఆ ఖాళీలు భర్తీ చేసేటప్పుడు, ఆ గ్రామాలలో ఉండేటువంటి, ఇప్పుడు వారు చెప్పిన సూత్రాలపైన— ఆ సూత్రాలు కొంచెము హెచ్చుగా పెట్టినారనుకోండి— ఆ సూత్రాలకు అనుగుణంగా ఎవరైతే సరిపోతారో, fully qualifiedగా ఉంటారో, వాళ్లకు preference ఇవ్వాలి గాని, అలా కాకుండా ఏ 10 మైళ్ళో, 20 మైళ్ళో మాక

ములో ఉన్నవాడు S.S.L.C. చదివినాడనో, లేకపోతే వీడు 2 వేల రూపాయలు deposit చేస్తానంటే, వాడు 5 వేలు పెడతాడనో, లేక ఇంకేదో అదనంగా అతనికి ప్రత్యేక qualification ఉన్నదనో, ఆ ఉద్దేశంతోటి appoint చేసేటువంటి అవకాశము గనుక appointing authorityకి గనుక ఉన్నట్లయితే, చాలా అన్యాయాలు జరగడానికి అవకాశం వున్నది. అందువల్ల ఎవరైతే స్థానికంగా ఉండి ఈ చెప్పినటువంటి minimum qualifications కలిగి ఉంటారో వారికి preference ఇవ్వాలని clearగా ఈ Rulesలో ఉండాలి. రెండవది, ఈ hereditary rights మనము ఎటుతిరిగీ తీసివేశాము కాబట్టి కనీసం ఆ కుటుంబములో ఆ నాటికి ఎవరైతే suitable person ఉంటాడో వాడికి top priority ఇవ్వాలి అనే విధంగా ఉండాలి. తరువాత, ఇదివరకు civil courts కూడా కూతుళ్ళకు హక్కు ఇచ్చారు. మరి అది దీంట్లో ఎక్కడా కన్పడడంలేదు. ఎంత సేపటికి ఇది మగవాళ్ళకు సంబంధించిన చట్టముగానే ఉన్నదిగాని వారికి సంబంధము లేదు. కనుక. ఆ విధంగా కూతుళ్ళకు కూడా ఆస్థిలో హక్కు ఉందని కోర్టులు decide చేసినప్పుడు, ఈ చట్టంలో కూడా వారికి provision ఉంటె, ఒకవేళ ఆ మునసబో, ఆ కరణమో అతను ఆ పనిని చాలించుకొని పోయేటటువంటి పరిస్థితి గనుక ఏర్పడితే. అతనికి ఉండేటటువంటి కూతురుకు గనుక ఈ qualifications అన్నీ కూడా ఉంటె ఆమెకు కూడా ఇచ్చేటటువంటి సదుపాయం ఉండాలి. ఇది ఇందులో పొందుపరచలేదు. ఎక్కడైనాగాని ఈ village officer misappropriation చేస్తే, దానిని విచారణ చేసి డబ్బు కట్టించడము, వాళ్ళను శిక్షించడము చేస్తే సరిపోతుంది. ఈ సందర్భంలో ఒకటి మనవి చేస్తాను. Supreme Court వారు ఇదే చెప్పారు. ఏమంటే ఈ misappropriation విషయంలో ఒక తప్పుకు రెండు punishments (double punishments) ఉండకూడదని. అంటె ఇటు departmental actionగాని, లేక అటు criminal action గాని ఏదో ఒకటే ఉండాలని. కాని దాన్నిగురించి దీంట్లో clearగా లేదు. Misappropriation జరిగితే, అతనిని కావాలంటే మీరు dismiss చేయండి, అంతేగాని మళ్ళీ court అనేది ఉండకూడదు. ఇదికూడా గమనించాలని మనవి చేస్తున్నాను. తరువాత appeals విషయంలో ఎంత సేపటికి Deputy Collector; Collector అని ఉన్నది. Government కు appeals ఉండాలి. ఏదో revision petition గవర్నమెంటుకు ఇచ్చినట్లుగా అన్నారుగాని, revision కాకపోయిన వారికి గవర్నమెంటుకుకూడా appeal కు లేకపోయినట్లయితే, ఈ క్రిందివరకే. ఈ Revenue Boardకు దాని తక్కిన వాళ్ళకుగాని వదలిపెట్టినట్లయితే కొంత చిక్కు వస్తుంది. కనుక గవర్నమెంటుకు appealకు అవకాశం కలుగజేయాలని మనవి చేస్తున్నాను. తరువాత వాళ్ళ T.A., D.A.ల విషయంలో కూడా యథాప్రకారంగా Fundamental Rules అన్వయిస్తామని అన్నారు. వేరుకు చెప్పడం ఏమో వీరంతా కూడా వీటిక్రిందకు రారు, part time అన్నారు. Part time అంటూ ఇంకొక clauseలో ఏమి చెప్పారంటే, Collectorగాని, Deputy

Collector గాని, గవర్నమెంటువారుగాని ఎప్పటికప్పుడు ప్రకటించేటటువంటి ప్రకటనలను, ఉత్తరువులనుబట్టి, పొందించేటటువంటి అధికారులనుబట్టి నీవు ఏమి పని చేయమంటే అది చేయాలి, అట్లా చేస్తేనే నీవుకూడ దీంట్లో ఉండడానికి అర్హుడు లేకపోతే లేదన్నారు. అంటే ఏమిటి, అన్ని Departmentsకు సంబంధించిన పనులు కలెక్టరుద్వారా గ్రామాధికార్ల నుండి రాబట్టాలనేటటువంటిది జరుగుతున్నది. అందువల్ల, ఇంత over load of workకు man on the spotగా అతనిని ఉపయోగించుకొంటూ జీతాల విషయంలో మటుకు మీరు part-time అన్నారు. పోనీ, ఏదైనా remunerative work చేస్తామనుకొంటె, మా permission ఉండాలన్నారు. ఒక post masterగా ఉండాలన్నా, ఒక vendorగా ఉండాలన్నా, contractorగా ఉండాలన్నా, ముందు నీవు వ్రాసుకొని మా permission writtenగా పొందితేతప్ప నీవు అది చేయడానికి వీలు లేదన్నారు. ఇదంతా చూస్తే అంగట్లో అన్నీ ఉన్నాయిగాని అల్లుని నోట్లో శని ఉన్నది అన్నట్లుగా ఉంది. కయ్యానికి, ఎండకుగాని, వర్షానికిగాని, భయపడకుండా, ఎవరు పోయినా పోకపోయినా, వీళ్ళు పోవాలి కదా. అందువల్ల వీళ్ళ జీతాలు పెంచే విషయం కూడ ఆలోచించాలి. తరువాత వీరికి T.A., D.A., ఇచ్చే విషయంలో తహశీలు ఆఫీసుకు రమ్మని నోటీసు ఇస్తే. ఒక T.A., D.A., ఇవ్వమని అన్నారు. అదికూడ ఎంత ఇస్తున్నారు 1-4-0. రూ. 1-4-0 ఇస్తే ఏమి సరిపోతుంది, అధ్యక్షా. అంతేకాకుండా, తహశీలు నెలకు 10 సార్లు పిలిపిస్తాడు. దానిని కాదంటారా? Record ద్వారా notice ప్రకారం అయితే ఒకసారి, రెండుసార్లు ఉంటుంది. తక్కినప్పుడు ఎన్నిసార్లు పిలిస్తే అన్నిసార్లు పోవాలి. ఆఖరకు Agriculture వాళ్ళు statistics కావాలన్నా, పశువుల statistics కావాలన్నా పోవాలి. అటువంటప్పుడు వీటన్నింటికి ప్రతి tripకు ఇతనికి T.A., D.A., ఇచ్చేటటువంటి అవకాశం ఉండాలి. T.A., కూడా ఎక్కువ చేయాలి. కనీసం 3 రూపాయలైనా ఉండాలి. ఆ మాత్రమైనా లేకపోతే చాలా అన్యాయం. వాళ్ళలో అసంతృప్తి వస్తుంది. క్రింది ranksలో అసంతృప్తి వచ్చినట్లయితే పని సరిగా జరగదు అనే విషయాన్ని గమనించాలని నేను కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇది ఇండియాకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత constitution లో ఉన్నటువంటి హక్కును వినియోగించుకొని జరిగిన పొరపాటును దిద్దుకోడానికి తీసుకొనివచ్చినటువంటి రద్దు శాసనము మొత్తము కూడా రద్దు కాలేదు. న్యాయంగా ఆలోచిస్తే Supreme Court Judgement లో అన్నీ struck of చేయలేదు. ఒక hereditary point మాత్రమే struck of చేశారు. తక్కినవి. వాళ్ల services వాటికి సంబంధించినవి ఉన్నాయి. అయితే అది చేసినప్పుడు, దానికి అనుబంధంగా ఉన్నవాటిని ఎందుకు తెమ్మని అట్లాగే 5, 6 Bills ఇదివరకు ఉన్నటు

వంటి Acts అన్నీ కూడా రద్దుచేశారు రద్దుచేసిన తరువాత services కు ఏమైనా వేరే మళ్ళీ ఒక నిబంధన చేయవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు 309 Article ప్రకారంగా ఈ rules అన్నీ కూడా కొత్తగా మేము ఇచ్చాము అన్నారు కాని 309 Article ప్రకారంగా ఉన్నదేమిటంటె, ఇదివరకు ఏదైనా ఉన్న కొత్త శాసనము చేసేలోగా ఏదైనా ఒక నిబంధన చేసుకోవచ్చు అనేటటువంటి అధికారము తప్పితే న్యాయంగా అదే సర్వాధికారము కాదు. కాని మన గవర్నమెంటువారు ఎందుకో తెలియదు. Legislation కంటె Subordinate Legislation క్రింద దాని చాటునదాచుకోడానికి ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారు. ఆ భాగంలో ఈ రోజు వచ్చినటువంటి Rules అవతల ఉంచి దాని కారణంగా ఇది చేయడం కూడా ఒక ప్రధాన కారణంగా అగుపడుతుంది. Constitution లో ఈ పదము ఉంది. "Subject to the provisions of this Constitution, Acts of the appropriate Legislature may regulate the recrutmemt, and conditions of service of persons appointed, to public services and posts in connection with the affairs of the Union or of any State:

Provided that it shall be competent for the President or such person as he may direct in the case of services and posts inconnection with the affairs of the Union and for the Governor of a State or such person as he may direct in the case of services and posts in connection with the affairs of the State, to make rules regulating the recruitment, and the conditions of service of persons appointed, to such services and posts until provision in that behalf is made by or urder an Act of the appropriate Legislature under this article, and any rules so made shall have effect subject to the provisions of any such Act."

మనం రూల్సు చేయటానికి ప్రొవిజో ఉంది. ఆ ప్రొవిజో ప్రకారం మనం శాసనం చేయగలిగితే చాలా బాగా ఉండేది. ఈ శాసనం చేయకుండా ఇదివరకు శాసనాలు మాత్రం రద్దు చేస్తున్నాము దానిని రిప్లేస్ చేసే శాసనం చేయటంలేదు. ఇది బాడ్ ప్రొసీజర్ ఆఫ్ లెజిస్లేషన్ చెప్పకతప్పదు. జి. ఓ. ఇష్యూ చేయగలిగిన ప్రభుత్వం దాంతో ఒక యాక్టు కూడ చేయలేదా? ఆర్డినెన్స్ పాస్ చేశారు. గ్రామోద్యోగుల ఇబ్బందులు సరిదిద్దటానికి, ఒక సమగ్రమైన ఆలోచనచేయటానికి ఇప్పటికి 4 కమిటీలు ఏర్పడ్డాయి. అనంతరామన్ కమిటీ, ఉన్నితన్ కమిటీ— అట్లా కొన్ని కమిటీలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వానికి అనంతరామన్ కమిటీ చెప్పిన సూచనలన్నీ అంగీకరించటానికి చేతకాలేదు. వాటిని అమలు జరపటానికి చేతకాలేదు. ఉన్నితన్ కమిటీవారు "ఒకవైపు గ్రామ రెవిన్యూ ఎక్కువఅవుతుంది ఇంకోవైపు గ్రామ రెవిన్యూ తక్కువ అవుతున్నది; కాబట్టి గ్రామ రెవిన్యూను బేసెస్‌గా తీసుకొని ఒక లక్షా, 50 వేలు ఆదాయం ఉన్న వాటిని ఒక యూనిట్‌గా గ్రామాలు ఏర్పాటు చేయాలి. ఆ విధంగా చేస్తే ఒక యూనిట్ ఏర్పడుతుంది. పెద్దపెద్ద గ్రామాలైతే వాటిని రెండు చేయటంగాని ఆఫీసర్స్‌ను ఎక్కువ చేయటంగానిచేస్తే బాగుంటుంది అని అన్నారు. ఇది గ్రామానికి

సంబంధించి ఉన్నది. కాని తెలంగాణా ఏరియాలో దానికి అనేకమంది ఆఫీసర్సు ఉన్నారు. దానికి వసూలుకు సంబంధించింది తప్పితే గ్రామానికి సంబంధించింది కాదు. ఇక్కడ యీ ఉద్యోగులు జీతాలమీద ఆధారపడరు. ఇక్కడ కమీషన్‌మీద ఆధారపడతారు. ఇక్కడ నామినల్ జీతాలు ఉన్నవి. భద్రాచలం తెలంగాణా ఏరియాలో కాదు ఉన్నది. అక్కడ సంవత్సరానికి ఒక రూపాయి జీతం ఉన్నవారు ఉన్నరు. వారు పార్టుటైమ్ ఉద్యోగస్థులు. ఉద్యోగులుగా రూల్సు వచ్చినప్పుడు—ఆయనను పార్టుటైమ్ పనిచేశారాఅని అడగవచ్చును. కాని జీతం ఇచ్చేటప్పుడు నామినల్‌గా సంవత్సరానికి 1–00 ఇస్తారు. ఆ పద్ధతి అట్లాగే ఉంది. తెలంగాణాలో పటేల్ పట్వారీలుగా కమీషన్‌మీద ఆధారపడి ఉద్యోగాలు ఇస్తున్నారు. తెలంగాణాలో పటేల్, పట్వారీ, మాలీపటేలు మొదలైన 8, 10 మంది ఉద్యోగస్థులు ఉన్నారు. సీరడి వగైరా ఉన్నారు. అయితే ఇపుడు మనం చర్చ చేసేది తెలంగాణాకు సంబంధించింది మాత్రం కాదు. అది యథాప్రకారంగా ఉన్నది. దీనిని సబ్‌స్టిట్యూట్ చేస్తూ తీసుకువచ్చిన రూల్సును వెలిడిటీ చేయటం కోసం అని—ఇది అడ్డంగా ఉన్నదిగనుక, మనం రిపీల్ చేస్తున్న యాక్ట్సు—అది వాటిని రిపీల్‌చేసి దీనిని ఎగ్జిక్యూషన్‌లోనికి తీసుకువచ్చారు. ఈ రూల్సు ముందు తయారుచేసినా అమలు జరపటం మాత్రం—జి. ఓ. ఇచ్చింది 26–6–69. ఆర్డినెన్సు పాస్ చేసింది. మే 22 ఆర్డినెన్సు పాస్ చేసి క్లియరెన్సు తీసుకొన్నారు. ఏమిటి? ఏవైతే అట్లా అడ్డం వస్తాయో వాటినన్నింటిని కూడ ఆ రోజు చేశామన్నారు. రూల్సు ఎగ్జిక్యూట్ చేసింది జూన్ 26 వ తారీఖు నాడు. దీనికి దానికి మధ్యలో నెల రోజులుఉంది, ఈ నెల రోజులు ఏమి అవుతుందన్నది ఒక క్వశ్చన్. ఉద్యోగాలు పోతాయా? ఉంటాయా? మే 22 వ తేదీన యీ యాక్టు అంతా రిపీల్ అయినది. జూన్ 26 వ తేదీన యీ రూల్సు అమలులోనికి వచ్చాయి. ఈ మధ్యలో నెల రెండు రోజులలో—ఒక వేక్యూమ్ ఉంది. ఈ వేక్యూమ్‌లో ఉద్యోగస్థులను ఎపాయింట్ చేసినట్లా? ఉద్యోగస్థులు ఉద్యోగంలో ఉన్నట్లా? లేనట్లా అన్నది సీరియస్ ఎనామలీ. ఇది కోర్టుకు పెడితే ఏమవుతుందోనని నాకు అనుమానం ఉంది. వారిలో వారికి తగదాలు ఉండి,—యీ యాక్టు ఎపుడో రద్దు అయినది. ఆయనకు ఎపాయింట్‌మెంట్ ఇపుడు ఇచ్చారు; యీ మధ్యలో యీాయన ఏమయినారు అని అడిగితే జవాబుదొరకదు. వీరికి అపుడు ఎపాయింట్‌మెంట్ లేదు. ఎపాయింట్‌మెంట్ లేకపోగా, ఇంకో చోట ఏమి అన్నారంటే, అపాయింట్ చేసేటప్పుడు—ఇదివరకు ఎపాయింట్‌మెంట్ అయిఉన్నవారు ఉన్నట్లయితే దానికి కేటగిరీస్ అక్కరలేదు అన్నారు. తమకు మనవిచేస్తున్నాను. "Nothing in the clause shall apply to such of the village officers as had been previously exempted from the possession of the requisite qualifications under the rules made under the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Officers Act, 1895". అంటే ఏమిటి? ఆ ఫలానా యాక్టు ప్రకారంగా ఆ ఎగ్జంప్టు కాబడినవారు

అంతా దీనినుంచి ఇబ్బంది వచ్చింది అన్నారు. అసలు యాక్టు రద్దుఅయిపోతే ఇక ఎగ్జంప్షన్ ఎట్లా వస్తుంది. ఈ యాక్టు ఉండి దానికి ఎగ్జంప్టు చేశామంటే సరిపోతుంది. కాని యాక్టును రద్దుచేశాము. వారికి ఈ ఎగ్జంప్షన్స్ ఉపయోగిస్తున్నామన్నారు. నెలా 15 రోజులు అతడు ఖాళీగా ఉన్నారు. నెలా 15 రోజులు తర్వాత ఇచ్చిన జి.ఓ. ప్రకారం వారికి మనం ఏపాయింట్ మెంట్ ఇవ్వలేదు. ఇదివరకు ఉన్న యాక్టు ప్రకారం ఎపాయింట్ మెంట్ ఇచ్చారు. కాని అది వలిడ్ అయింది: రిపీల్ అయింది. దీని విషయంలో లీగల్ గా ఏమి ఆలోచించారో మాకు బోధపడడంలేదు. దీనివలన ఎనామలీ ఏర్పడింది. ఎప్పుడైతే ఆర్డినెన్స్ ఇష్యూచేశారో, ఆ రోజునుండిగాని, అంతకుముందునుండిగాని అప్లయి అవుతుంది అని రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ తో ఉండేటట్లు చేస్తే సరిపోయేది. దీంట్లో ఇంకోటి రావాలి. ఇదివరకు యీ యాక్టుక్రింద చేసినటువంటి ఎపాయింట్ మెంట్స్ ఏవైతే ఉన్నావో వాటి క్వాలిఫికేషన్ వగైరా దీనిలో డిస్ క్వాలిఫై కావని చెప్పాలికాని లేకపోతే చచ్చిపోయిన యాక్టుకు ప్రాణం పోయటానికి వీలులేదు. అసలు యాక్టుయే ఎందుకు తీసుకురాలేదు? వీరి అపాయింటుమెంట్సుకు సంబంధించి ఒక స్వరూపం తీసుకువచ్చి ఒక యాక్టు తీసుకువచ్చి దానిక్రింద యీ రూల్సు తీసుకువస్తే కరెక్టుగా ఉండేది. అది చేయలేదు. అందువలన ఒక ప్రమాదం ఎదుర్కొంటామని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పర్మినెంటు సెటిల్ మెంటు రెగ్యులేషన్, దానిలో వచ్చిన ఉద్యోగముల నిర్ణయం, ఆంధ్రప్రదేశ్ కరణమ్స్ రెగ్యులేషన్స్, దానిలో వచ్చిన అపాయింటుమెంట్సు, సెంట్రల్ ప్రావెన్సెస్ లాండ్ రెవిన్యూ యాక్టు—ఇది మనకు వచ్చిన దురదృష్టకరమైన ఎనామలీ. భద్రాచలం, నూగూరు తాలూకాలలో ఆంధ్రప్రదేశ్ యాక్టుకాదు, మద్రాసు యాక్టుకాదు; తెలంగాణా యాక్టుకాదు. సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన యాక్టు ఇప్పటికి అమలు జరుగుతున్నది. అది చాలా నవ్వులాటగా ఉంది. అది అమెండ్ చేయటానికి మనకు అధికారంలేదు. అది అమలు జరపకుండా ఉండటానికి మనకు అధికారంలేదు. ఒకప్పుడు ఆ రెండు తాలూకాలు సెంట్రల్ ప్రావెన్సెస్ లో ఉన్నవి. పత్యవీడు మన ప్రాంతంలో కలిపిన విధంగా యీ రెండు మన ప్రాంతానికి వచ్చాయి. కాని అక్కడ ఆ యాక్టుక్రిందనే దానికి రెగ్యులేషన్స్ యాక్ట్సు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా దానికి సంబంధించిన సెంట్రల్ యాక్టును రిపీల్ చేసే విషయం రెవిన్యూమంత్రిగారు ఆలోచించాలి. ఇపుడు కాన్ స్టిట్యూషనల్ సైడ్ చెప్పాను. ఇక మెరిట్స్ ఆఫ్ ది రూల్సు గురించి చెబుతాను. రూల్సు విషయంలో ఒక అన్యాయం చేశారు. ముందు వీరిని జీతాలు ఇచ్చి ఉంచటమా, లేదా, అన్నది తేల్చాలి. వారికి హెరిడిటరీ రైట్ లేకుండాపోయింది. "మాకు హెరిడిటరీ హక్కు ఉంది; మాకు ఆహక్కు పోలేదు" అని చెప్పుకోటానికి విలేజ్ ఆఫీసర్సుకు చోటులేదు. అటువంటప్పుడు వారికి ప్రమోషన్స్ కు అవకాశం ఇచ్చేటట్లు ఉండాలి. ఉన్నితన్ కమిటీ ఒక

సూచన చేశారు. గ్రామాధికారులకు తగిన క్వాలిఫికేషన్సు ఉంటే, వారిని రెవిన్యూ డిపార్టుమెంటులోకి ఎబ్‌సార్బ్ చేసి, వారికి ఎల్.డి.సి పోస్టు ఇవ్వటానికి మనం అవకాశం కలుగజేస్తే తానుకూడ యీ ఎడ్మినిస్ట్రేషనులో భాగస్తుని, తనకు కూడ ప్రమోషన్సు పొందే అవకాశం ఉన్నదనే భావం ఆ విలేజ్ ఆఫీసర్సుకు కలుగుతుంది. అప్పుడే వారు విలేజ్ కరణం, మునసబ్ అనే మనోతత్వంనుండి బయట పడి—తానుకూడ సిటిజను ఆఫ్ ఇండియా అని అనుకొంటాను. ఇవాళనే ఒక సమస్య వచ్చింది. ఒక ఉద్యోగి ఎంబిజల్‌మెంటు చేసేటప్పటికల్లా, ఆయనను తీసివేయడానికి వీలులేకుండా పోయింది అన్నారు. ఇపుడు అతడిని సస్పెండ్ చేసి ఎంక్వయిరీ చేయవచ్చునన్నారు. అంతవరకు యీ రూల్సులో ఉన్నందుకు అభినందిస్తున్నారు. వీరి జీతం విషయం ఎందువలన యింతవరకు తేల్చలేదు. వీరికి ఏ ఎన్నాళ్లు ఇస్తారు? దీనిలో రెండు కేటగరీస్ చేశారు. విలేజ్ కరణం. విలేజ్ మున్సిఫ్, తలారీ, నీరగంటి వగైరాలు అని. అసలు నీరగంటివాళ్లు చాలామంది పోయినారు. ఎవరూ లేరు, కాని వాళ్ళను లెక్కలోకి ఉంచుతారా? జీతాలు 8 రూ. లు 6 రూ. లు 8 రూ. లు యిస్తారు. నీరుగంట్లకు అసలు ఉంచుతారా తీసి వేస్తారా? అదేదైనా తేలితే న్యాయం. వాళ్ళు యింకో చోటికి పోవడానికి వీలు లేదు. దీనిలో కడుపు నిండా తిండి రాదు. ఈ రెండింటి పరిస్థితి ఆలోచించి మార్పు చేయాల్సిన అవసరం ఉన్నది. Village Officers అంతా ఈ rules ను కొంత హర్షించారు. అందువల్ల నేను దాని మీద ఎక్కువ చెప్పనవసరం లేదనుకుంటాను. కాని దీనిని పూర్తిగా revise చేయాల్సిన అవసరం ఉన్నది. Notwithstanding anything contained in these rules, nothing shall prevent the appellate authority in rejecting the appeal summarily . ....'' ఇందాక తిమ్మారెడ్డిగారు అతనిది మేము విచారించేటప్పటి కల్లా appeals కు వెళ్ళినాయి విచారణ పద్ధతి ప్రకారం చేయలేదు కనుక పోయిందన్నారు. Summarily గా కొట్టి పారేయమనేటప్పటికి anomaly అవుతోంది. ఆ rules ప్రకారం procedure ప్రకారం పోలేదు కనుక మళ్ళీ పోతాను అంటే వాళ్ళను protect చేయాలంటే summarily గా dismiss చేసి వేయవచ్చు. వాడికి కావలసినంత opportunity యిచ్చి కోర్టుకు వెళ్ళడానికి అవకాశం యివ్వవచ్చు. మళ్ళీ బ్రతకడానికి చోటువస్తుంది. Indian Constitution లో protection కు వాడు జవాబు చెప్పుకోవచ్చు. వాడిని రక్షించుకోనేదానికి యిది violate అవుతుందని మనవిచేస్తున్నాను. ఇంకోచోట suo motto officers ను dismiss చేయవచ్చు. repeal చేయవచ్చు. revise చేయవచ్చు అని ఉన్నది. ఇది చాల అన్యాయం suo motto అంటే-ఎవడో ఆఫీసరైన ఉండేటట్లయితే అప్పీల్ time అయిపోయి, అన్నీ అయిపోయిన తరువాత ఎప్పుడో జ్ఞాపకం వచ్చేటప్పటికి ఆఫీసర్ వీడి సంగతి ఏమిటి అని. initiative ఎక్కడనుంచో అక్కరలేదు. suo motto తనే తీసిపారేయవచ్చు. న్యాయానికి ఉపయోగపడితే మేము యింత బాధ పడనక్కర లేదు. ధర్మానికి

చేసేటట్లయితే సంతోషముకాని అధర్మానికి personal interest వచ్చి ఏదైనా nepotism ఉండి చేసేటప్పుడు యిది ఉపయోగ పడుతుంది కనుక అభ్యంతరం అని చెపుతున్నాను. జీతాల విషయం యిప్పుడు జవాబు చెపితే బాగా ఉంటుంది. full time workers ను చేయాలి. వాళ్ళకు ఉన్న హక్కు లన్నీ రక్షించడం అవసరం. Village administrative structure ను మార్చగలిగారా లేదా ? నేను మద్రాసు అసెంబ్లిలో ఉండగా Village Officers కు ఏదైనా మార్పు వస్తే సరిపోతుందని అంటే రాజగోపాలచారిగారు ఒక మాట చెప్పారు. So you want to make the whole structure changed పూర్వం village structure, feudalism గాని imperialism గాని రెండింటికి ప్రాతిపదికగా ఏర్పడ్డవి. అదిమారి స్తే ఇండియాలో నూతన అభివృద్ధి అవకాశాలు వస్తాయి. Conservative thinking ఉన్నవారు ఎవరూకూడ యివ్వాళ system ను మార్చవద్దు అంటారని అన్నారు. మేము అనేది అదికాదు. మార్చాలి మార్చి అధికార్లకు ఎక్కువ జీతాలు ఇవ్వండి. 5 రూపాయలు యిచ్చి నీవుపావలా తీసుకొన్నావు అని అంటే ఎట్లా ? ప్రతిరోజు ప్రతి point కు ఉత్తరాలు వ్రాస్తారు దీనికి నీవు certificate యివ్వమని. నాకు ఒక్కొక్కసారి కరణాలమీద కోపంవస్తుంది. ఒక్కొక్కసారి సానుభూతి వస్తుంది. బీదవాడు వచ్చి, అయ్యా! నాకు ఈ కాగితం మీద సంతకం చేయండి అంటేనాకు రూపాయి యివ్వరా అంటాడు. ఆ బీదవాడిని చూచినప్పుడు వాడు రూపాయిలేక ఏడుస్తున్నాడు. ఎందుకు యివ్వమంటాడుఅని కోపంవస్తుంది. ఇతనిని ఆలోచి స్తే ప్రతితడవ కాగితాలన్నీ తీసిఇచ్చినందుకు గవర్నమెంటు జీతం ఇవ్వదు. ఎవరు వచ్చినప్పటకీ Village Officer సంతకం తీసుకురమ్మంటే Official obligation ఉన్నదిగాని monetary గా వానికి ఏమిరక్షణ యివ్వడంలేదు. అట్లాంటప్పుడు అతను రూపాయ తీసుకుంటే తప్పుఏమి అనిపిస్తుంది ? కానినేను ఎప్పుడూ oppressive తరఫున ఉంటాను. సామాన్యరైతు తరఫున నేను ఉంటాను. అది చేయడం కరణానిది తప్పు అంటాను. కారణం వాళ్ళతో పోట్లాడి ఎక్కువజీతం తీసుకోండిఅని చెప్పడానికి తయారుగా ఉన్నాను. అందుచేత ప్రభుత్వం ఇట్లాంటి malpractic s కు చోటు యివ్వకుండా ఉండే ప్రయత్నం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. కోటయ్య :—అధ్యక్షా, గవర్నరు జారీచేసిన ordinance ను replace చేయడంకోసం బిల్లుమనముందు ఉన్నది. అయితే బిల్లునుగురించి అట్టే చర్చించవలసింది ఏమిలేదు. Constitution ప్రకారం Village Officers యొక్క నియామకం వంశపారంపర్య జరగడానికి వీలులేదు అని చెప్పారు కాబట్టి యిప్పుడు ఉన్న system ను యికముందు అమలు జరుపవలసినదానిని regularise చేయడంకోసం consititution కు లోబడి ఉన్న G. O. లు లేక చట్టంలో వాటన్నిటిని రద్దుపరచి అమలుజరపాలనే ఆలోచనతో ఈచట్టంవచ్చినది. బిల్లుమీద చర్చించవలసింది ఏమిలేదు. ఈ బిల్లులో ఉన్న provision క్రింద

ప్రభుత్వం వారుఉత్తరవులు జారీచేయడానికి, rules జారీచేయడానికి అధికారాన్ని తీసుకొన్నారు, అదిచాలా చిన్న provision, చిన్నచట్టం. ఆ చట్టాన్ని చూచినప్పుడు సాధారణమైన చట్టం అనిపించడం సహజం, ఆ చట్టానికి లోబడి ప్రభుత్వంవారు జారీచేసిన నిబంధనలు, ఫుల్ స్కేపులో చిన్న type లో 7 పేజీలు ఉన్నాయి. ఇవన్నీ శాసనసభ్యులు చదివి అర్థం చేసుకోడానికికూడ వ్యవధిలేదు ఇందులో సాంకేతిక సంబంధమైన సమస్యలు ఎన్నోఉన్నాయి. కొంత తర్జన భర్జన చేసుకుంటేతప్ప వీటిగురించి మంచి చెడ్డ చెప్పడం సాధ్యం కాదనే అభిప్రాయం కలుగుతోంది. ఇంత దీర్ఘమైన rules ను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం తలపెట్టినపుడు వాస్తవంగా ఒకటిరెండు విషయాలు ఆలోచించి ఉండవలసింది. ఈ rules ఎవరికైతే సంబంధించి ఉన్నయో వారికి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలోను సంఘాలు, Village Officers associations ఉన్నాయి. Village Officers associations తాలూకు representatives తో చర్చించి ఒక ముసాయిదాను ప్రచురించి public opinion లేదా కనీసం interest ఉన్న శాసనసభ్యులను అయినా పిలిచి వారి అభిప్రాయాలు తెలుసుకొని ఈ rules అన్నిటిని G. O. లో పొందుపరచి ఉన్నట్లు ఉంటే ప్రభుత్వాన్ని అభినందించవలసిందేగాని ప్రస్తుతం ప్రభుత్వం అవలంభించిన విధానాన్ని హర్షించడం కొంచెం అసాధ్యంగానే కన్పిస్తున్నది. ఎందుకంటె పాత పద్ధతికి స్వస్తి చెబుతున్నాము. క్రొత్తపద్ధతిని ప్రవేశపెట్టబోతున్నాము. పాతపద్ధతిలో మంచి ఏదైన ఉన్నట్లయితే స్వీకరించాలి మనం అమలు జరపబోతున్న క్రొత్తపద్ధతిలో ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలలో ఏవైన ప్రతిబంధకాలు ఉంటే వాటిని తొలగించడానికి కొంత సావకాశం కలిగించవలసియున్నది. కాని ఈ రోజున అట్లాంటిది ఏమిలేదు. దీనిమీద ఈ రోజున చర్చ గవర్నరు జారీచేసిన ordinance ను replace చేయడానికి తీసుకువచ్చినబిల్లు ఆమోదించడమేతప్ప ఆ బిల్లుకో లేక ordinance కు లోబడి రూపొందించబడిన rules ను మనం ఎంత ఘోషగా యిక్కడ చెప్పినా దీనికి పరిష్కారమార్గంలేదు. అందువల్ల ఏదైన మంత్రిగారు assurance యివ్వాలి. ఈ rules నిన్ననే సభ్యులకు అందజేయబడ్డాయి. దీనిమీద సలహాలు వచ్చినట్లు ఉంటే అలాంటి సలహాలు యిచ్చిన వారందరినీ ఒక సమావేశం ఏర్పాటుచేసి దీనినంతా పరిశీలించి ఈ rules ను సర్దుబాటు చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. Constitution కు లోబడి అనే విషయాన్ని గురించి మంత్రిగారు తప్పనిసరిగా హామీ యివ్వాలి అని నేను ప్రత్యేకంగా వారిని అర్థిస్తున్నాను. Ordinance ను replace చేస్తూ వచ్చిన బిల్లును ఆమోదించడం మాత్రమే. ఎందుకంటె గోపాలకృష్ణయ్యగారు ఏదో చెప్పారు. Ordinance ఏదో May 22న వచ్చినది. G. O. 26 June న వచ్చినది. Clause, Short title, extent, commencement and application లో చూస్తే—No. 3 లో they shall deem to have come into force on the 22nd May 1969. వారు అనుకొన్నటువంటి పరిస్థితి ఏమిలేదు.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—Point of information. కోటయ్యగారు చెప్తూ rules ను discuss చేసే అవకాశం లేదన్నారు. ఈ rules ను యిక్కడ discuss చేసే అవకాశం ఉన్నదో లేదో చెప్పవలసిందని కోరుతున్నాను. ఈ రెండుమూడు సూత్రాలు తప్పనిసరిగా మన రెవిన్యూ మంత్రిగారు అంగీకరిస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటేశన్ (ధర్మవరం) :—అధ్యక్షా, గ్రామోద్యోగులు ప్రభుత్వానికి పునాదివంటివారు అది గుర్తించే బ్రిటిషు ప్రభుత్వంవారు గ్రామోద్యోగులకు యీ హెరిడిటరీ రైట్సుకు అప్పుడు ఒక చట్టము ఏర్పాటుచేశారు. అప్పటినుంచి గ్రామోద్యోగులు హెరిడిటరీగానే వుంటూవచ్చారు. సుప్రీంకోర్టు వారు ఫండమెంటల్ రైట్సులోని ఆర్టికలు 16 మేరను వారు హెరిడిటరీగా వుండుటకు వీలులేదని చెప్పినందున ఆ చట్టము రద్దుచేయుటకు ఇది తేబడింది. ఆర్టికల్ 302 ను అనుసరించి గ్రామోద్యోగులను రిక్రూట్ చేయవలసిందని యిందులో తెలుపడం అయినది. దీనివలన, రెడ్డి కరణాలలో చాలా అసంతృప్తి చెలరేగింది. కొన్ని సందర్భాలలో కరణాలు జమాబందీలకు కూడా రాకుండాపోతే నాలుగైదు రోజులయిన తరువాత తహశీల్దారులు వెళ్ళి వారిని బ్రతిమాలి పిలుచుకొనివచ్చి లెక్కలు వ్రాయించి, జమాబందీలు జరిపించిన సందర్భాలు కూడా వున్నాయి. వారిలో చాలా అసంతృప్తి బయలుదేరిన విషయం ప్రభుత్వం గుర్తెరుగవలసి యున్నది, ఇటువంటి అసంతృప్తి పరిస్థితు లేర్పడినందువల్ల రైతులు ఎల్. ఎం. బి. లకు అప్లికేషనులు పెట్టుకోవాలని కరణాల దగ్గరకు సర్వే నంబరులకోసం వెడితే డబ్బు అడుగుతున్నారు. పోరంబోకు లాండ్సు గ్రామాలలో ఎక్కడవున్నాయో—అసైన్‌మెంటుకు అప్లికేషనులు పెట్టుకోడానికి సర్వే నంబరులువేసి యివ్వమంటే డబ్బు అడుగుతారు. రెకమండు చేయమని అడిగితేకూడా వారు డబ్బు అడిగే పరిస్థితులు వున్నాయి. మాకు హెరిడిటరీ రైట్సు పోయాయి, మేము యీ దినం వుండవచ్చు, రేపు వుండకపోవచ్చు, ఇటువంటప్పుడు మాకు డబ్బు ప్రధానంకాని, పదవి ప్రధానం కాదని గ్రామోద్యోగులు అధికారుల ఎదుట తెలపటంకూడా మనం గుర్తెరుగవలసియున్నది. ఈ చట్టమును ఆంధ్ర ఏరియాకు మాత్రమే తేవడం చాలా విపరీత పరిస్థితి అని చెబుతున్నాను. కన్సాలిడేటెడ్ యాక్టు ఎందుకు తీసుకురాకూడదు? ఆంధ్రప్రదేశ్‌కు అంతకూ కలిపి ఎందుకు తీసుకురాకూడదు? తెలంగాణాలో కమీషను బేసిస్‌పై యీ అధికారులను పెట్టడం, ఆంధ్రలో హెరిడిటరీ రైట్స్ తీసేసి యీ అధికారులను పెట్టడం ఇదంతా విచిత్రంగా వున్నది కాబట్టి కొంత ఆలస్యమైనా కన్సాలిడేటెడ్ ఆక్టు ఒకటి ఎందుకు తేకూడదు? భూమిశిస్తు వసూలు చేయడంలో తెలంగాణా పద్ధతిలోనే వీరిని కూడా పార్ట్‌టైమ్ వర్కర్సుగాచేసి వేతనం ఏర్పాటుచేసి, కమిషనుకూడ ఎందుకు యివ్వకూడదు? పంచాయతీ ఆక్టులో రెడ్డిలకు గుత్తలు వసూలుచేయుటకు అధికారం యిచ్చుటకు ఏర్పాటు చేయబడింది. రెడ్లకు పంచాయతీలలో హౌవుస్

టాక్సులు కూడా వసూలుచేయుటకు అధికారం యిచ్చి దానిపైనకూడా కమిషను యిచ్చుటకు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. విలేజి సర్వెంట్సుకు జీతం ఎక్కువగా పెంచాలి. వారికి ఏ పని చేయాలి, కరణందగ్గర వుండాలా, రెడ్డి దగ్గర వుండాలా అనేది స్పెసిఫిక్‌గా లేదు. వారు చాలా నిరుపేదలుగా వుంటున్నారు వారికి తప్పనిసరిగా బంజరుభూములను పట్టాలకు యివ్వవలెనని ప్రభుత్వం ఆదేశాలు పంపవలసియున్నది. వారికి కాజువల్ లీవుకాని, మరో లీవుకాని లేకుండా వున్నది. హెరిడిటరీ రైట్సు తీసివేసినందువల్ల రిక్రూట్‌మెంట్ చేయడంలో ఇదివరకునుంచి వుంటున్న వారికి ప్రిఫరెన్సు యివ్వాలని జి. ఒ. యివ్వాలని కోరుతూ విరమిస్తున్నాను.

Sri A Madhava Rao (Nellore) :—Mr. Speaker, Sir, whenever Bill is introduced on the floor of the Assembly, I am constrained to say that the Assembly is not thinking that that Bill would have a greater impact upon the public and the administrative machinery as such because we are bestowing sufficient thought over it. It is leading to a chaotic condition.

So far as this Bill is concerned, I have got one doubt which I would like to express so that the Legal Department may check-up.

The first and foremost is that it has become a habit with us that a Bill with 3 sections will be provided and one section will say that Rules will be framed and that those rules will overn the village officer or any body. I strongly deprecate this type of proceedings because whenever a Bill or notification comes into force it must have a clearcut view of sections and the rules. The rules are only amplifications for the sections concerned.

Yesterday, in a paper I saw that a rule was considered to be in violation of a section. Therefore. it was struck down. I have got one submission to make. That is to say, Article 309 is inapplicable in so far as these village officers are concerned because I personally feel that when you have classfied them as part-time persons, how are you entitled to say that they are whole-time workers and frame the rules under the Article 309 ? Article 309is there only for the purpose of framing service rules and conditions. The village officers are not full time servants, but they are only part-time personnel I believe that even in Supreme Court when the case was being advanced by the Government they ignored this fact. This aspect was not considered even in the Supreme Court. Any way, we are not concerned with it. I am constrained to say that so far as these rules are concerned, they have no legs to stand they must fall.

In the Act only one section was struck down but the other relevant sections are there in force and we are repealing it. The Village Officers are now being governed by the Village Officers' Act. When these rules come into force, they postulate some contingency i. e., Rules and Regulations in regard to appointments. etc. The first and foremost attack which I would like to make is this. Suppose

there are 4 candidates with equal qualifications. On what basis are you going to make the selection? Is it on recommendation? In this connection, I would like to invite the attention of the Government to the proposal of the Madras Government where it is said that all things being equal, the hereditary system also is taken as one of the qualifications and given primary consideration. Having considered it in the Legal Department, they said that all being equal this qualification also may be taken into consideration Therefore, our Government, instead of keeping the rules and also adding some thing there and taking out some thing here, why should they not have a select committee to look into all these things That may be considered.

Secondly, in regard to the service conditions. the general powers are that at every stage they may put any person under suspension. Under the Village Officers Act and the rules framed there under, only in case of embezzelement and misappropriation and other grave charges, they are kept under suspension and not otherwise. Here, the word used is 'grave'. I am not saying anything in regard to bonafides. The word is very exhaustive. The power of stay has not been given. In this working administrative system, this is a thing which is a part of appeal. I will give a concrete example. When an appeal came up before the District Collector of Nellore, Sri Shankaram, did not grant any stay when asked. As and when an order was passed by him he was communicating to the Tahsildar for further communication to the party. In the meanwhile, he would be directing the Tahsildar to file all the records though the advocates are there. After the records are being taken and when the order is served on him, where is the question of appeal and all those things? The power of stay may be given to them and also the charge be taken over as and when orders have been served. That is another aspect of these rules.

The other important thing which I would like to say is that here a power of revision is being given in all cases in temporary appointments also. The third thing is about the procedure of enquiry. Here, when an opportunity is given to him to make his representation, what is usually happenning is that such opportunity is being denied. Let there be, therefore, a preliminary enquiry in the first instance and after taking such evidence as and when the charge is proved, let the other opportunity be given to him.

The most important thing which I would like to say is that instead of coming up with these rules, let the hon. Minister come with a clearcut Bill enunciating all these rules and sections and then they will be given effect to. What about the pay? It is not there. If it is part-time job, what is his salary? It is not there. If it is a Government service, he has to retire. He cannot live like an advocate or any business man. Therefore, I am putting a straight question to the hon. Minister to say if it is a part-time job or not? Are you considering him as a Government servant and dealing with him as a Government servant? Or, if you do not want to deal with him as a

Government servant, are you competent in not fixing the retirement age, efficiency bar, salary and also other service conditions that are contemplated for a Government servant? If you consider like this, then he ceases to be a part-time worker. You fix once for all whether you are treating him as a Government servant, if so, are you treating him as a person who has to retire and if so what are his emoluments etc. I may be pertinent if I say that only Article 309 is being copied ఉప్పూ కారం కలిపి ఈ రూల్సులో పెట్టారు. అంతా గోల్మాల్ గా ఉంది. It is found in the village officers Act. Therefore, let the hon. Revenue Minister do atleast this much of service for the village officers.

About the other aspects, all my hon. friends have spoken and I need not speak on them.

Thank you.

శ్రీ బి. నిరంజనరావు : —అధ్యక్షా. ఈబిల్లుకు నేను మూడువిధాలుగా అభ్యంతరం చెబుతున్నాను. గ్రామోద్యోగుల సమస్య దాదాపు కొన్ని సంవత్సరాలుగాఉంది. ఇన్నాళ్లుగా ఈసమస్య ఉన్నప్పటికి ప్రభుత్వం ఏకారణంచేతనో సరియైన రూపాన్ని ఇవ్వకపోగా 1961 లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి ఈరోజువరకు ఊరుకుని ఇప్పుడు ఈ పోస్టు మార్టం చేయడం శాసనసభను అవమానపరచడంఅని మనవిచేస్తున్నాను. ఇదివరకు అమలులోనికి వచ్చిన ఆర్డినెన్సును రిప్లేస్ చేస్తూ తెచ్చినరూల్సును మనం చర్చిస్తున్నాము. మిత్రులుచెప్పినట్లు శాసనసభ ప్రారంభంలోనే ఇవివచ్చిఉంటే క్షుణ్ణంగాచర్చించి అందులోనిలోట్లు చెప్పడానికి వీలయ్యేది. రెండు మూడు విషయాలు చెబుతాను. గ్రామఉద్యోగులకు జీతాలుయిచ్చే విషయంలో వసూలుచేసిన దానినిబట్టి కొంతపర్సంటేజి ఇచ్చేపద్ధతి నిర్ణయంచేయకపోతే ప్రతిసంవత్సరం కలెక్షన్లుచేసేముందు సమ్మెచేయడం, ప్రభుత్వం రాయబారాలు చేయడం, ఈ రభసఅంతా జరుగుతోంది. ఇంటిలోకూడా ఈవిషయం పర్మనెంటుగా సెటిల్ చేసి ఒకచట్టంఉన్నది, దానికిభిన్నంగా కోరడానికి వీలులేదనే అభిప్రాయం వారికి కలిగేట్లు చేయడానికి ఎట్టిప్రయత్నం జరుగలేదు. గ్రామ ఉద్యోగులంటే ఒక యూనిటు ఆఫ్ అడ్మినిస్ట్రేషను. అక్కడ గవర్నమెంటుతరఫున ప్రతినిధులు. వారు గ్రామంలోనే ఉండాలని ఒకప్రక్క చెబుతూ, పై ఆఫీసరుల అనుమతి తీసుకుని 8 కిలోమీటర్లు బైట ఉండడానికి అవకాశం యిచ్చారు. ఎక్కడైనా జిల్లాకలెక్టరు జిల్లాలో ఉండకుండా మరొకచోట ఉంటున్నాడా? గ్రామ ఉద్యోగులకు ఇటువంటి కన్సెషన్సు ఇవ్వడంవల్ల కొన్నిఇబ్బందులు వస్తాయి. నా నియోజవర్గంలో కృష్ణాజిల్లాలో ఒకగ్రామంలో ఉండవలసిన గ్రామోద్యోగి 40 మైళ్ల దూరంలో వెస్టుగోదావరిలో ఉంటున్నాడు. స్థానికమైన ఉద్యోగుల చెప్పుచేతలలో ఉంటూ వారికి ఇతరత్రా సహాయపడుతూ, ప్రభుత్వవిధులను నిర్వర్తించకుండా ఉండే పరిస్థితి ఏర్పడింది. రూల్సులో సాధ్యమైనంతవరకు ఇటువంటి సందిగ్ధపరిస్థితి రాకుండా క్లియర్ కట్ గాఉంటే మంచిది. వేరొక

డేంజరస్ రూలు పెట్టారు. వారికిఇచ్చే జీతాలు ఏదో ట్రెజరీనుంచిఇచ్చేపద్ధతి మాత్రమే కాకుండా కలెక్షన్లనుండి వారు డిడక్టు చేసుకునేపద్ధతి పెట్టారు. చిన్నవ్యాపారం చేసుకునేవాడుకూడా తనఏజంటు ఇతరచోట్లకు వెళ్ళినప్పుడు వ్యాపారరీత్యా వచ్చేడబ్బు మనిఆర్డరుద్వారా తెప్పించుకుని ఏజంటుకు అవసరమైతే టెలిగ్రాంద్వారా తెప్పించుకునే పద్ధతి అనుసరిస్తూంటారు. వసూలుచేసిన మొత్తాలనుంచే గ్రామ ఉద్యోగులు జీతాలుతీసుకునేపద్ధతి ఉంటే, ఇప్పటికే అనేక ఎంబిజల్‌మెంట్ కేసులుంటున్నాయి. అవి ఇంకా పెరిగిపోయి ఇబ్బంది పడవలసిఉంటుంది. దీనిని తొలగించాలని కోరుతున్నాను. అప్పాయింటుమెంట్సు, అపీల్సు మొదలైనరూల్సు చాలా కాంప్లికేటెడ్‌గా పెట్టారు. వాటిని సింప్లిఫై చేయాలి. ఎంతోమంది ఆఫీసర్లు ఉండేటప్పుడు వారిఅప్పీల్సు సరియైన పద్ధతిలో నిర్ణయంచేయడానికి బాధ్యత నిర్వహించడం అవసరం. ఉద్యోగం ఇచ్చేటప్పుడు సెక్యూరిటీ కావాలంటున్నారు. ఏఉద్యోగికైనా ఇటువంటి నిబంధన ఉన్నదా? కోర్టుకుపోతే నిలుస్తుందా? అనేక తప్పుడు శాసనాలు చేస్తున్నామని లెజిస్లేషను హేస్టీగా జరుగుతోందని ప్రజలు, కోర్టులు విమర్శ చేస్తున్నప్పుడు, అది ఖాతరుచేయకుండా ఎవరినో ప్లీజుచేయడానికి ఈరకంగా చేయడం మంచిదికాదు. గ్రామఉద్యోగులు హర్షించారని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. హర్షించి ఉండవచ్చును, ఎవడు హర్షించినప్పటికి ఇందులో చాలా అవకతవకలు ఉన్నాయి. ఇందులో రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేవి ఉన్నాయికాబట్టి దీనిని సెలెక్టు కమిటీకి పంపి దీనిస్థానే బిల్లుప్రవేశపెడితే బాగుంటుందని అనుకుంటున్నాను. కొండనుత్రవ్వి ఎలుకను పట్టేపద్ధతి మంచిదికాదని తిమ్మారెడ్డిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ బిల్లు ముందు దీనిపైన వచ్చిన ఆర్డినెన్సును శాసనబద్ధం చేయడానికి వచ్చింది. ఆర్డినెన్సు కూడా గ్రామోద్యోగుల సర్వీసు కండిషన్సు యొక్క రూల్సును నియమబద్ధం చేయడానికి వచ్చింది. శాసనసభను త్వరితంగా ముద్ర వేయమని మంత్రిగారు తెచ్చి పెట్టారు. ఇది పూర్తి బాధ్యతతో చేస్తున్నటువంటి పని కాదని నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. గ్రామోద్యోగులు వేలకొలది ఉన్నారు. నిజానికి యిది పురాతనమైన ఉద్యోగ బృందం. అనేక పరిపాలనా విధానాలు మారాయి. అయినప్పటికి కూడా ఈ గ్రామోద్యోగుల పదవులు బాధ్యతలు అట్లాగనే ఉంటూ వచ్చాయి. దీనిని మారుస్తున్నాం. వీరిని ప్రస్తుతం ఉన్నటువంటి పరిపాలనా వ్యవస్థలో మనం యిమిడ్చేటప్పుడు సంపూర్ణ అవకాశాలు యివ్వాలి. కనీసం ఈ బిల్లు ప్రవేశపెట్టే ముందు ప్రస్తుత పరిస్థితి ఏమిటి, ఎంతమంది ఉన్నారు. వీరిని ప్రభుత్వం సంప్రదించిందా, రూల్సును సర్క్యులేటు చేసినదా? గ్రామోద్యోగులకు సంబంధించిన సంస్థలముందు రూల్సును పెట్టిందా వారి సలహాలను

తీసుకుంచా అంటే అటువంటిది ఏమీ జరుగలేదు. అతి తొందరగా ఈ బిల్లు ఆమోదిస్తే తప్ప ఈ రూల్సుకి ప్రాణం ఉండదు కనుక బహు తొందరగా చేసిన పని. అది సవ్యంగా లేదని భావిస్తున్నాను. విలేజ్ ఆఫీసర్సు కేటగరీ ఆంధ్ర ఏరియాకు సంబంధించినవి. హెడ్‌మన్, మునసబు కేటగరీ ఉంది. రెడ్డి, మొనిగరు, పెద్దకాపు, పటేల్, వారి అసిస్టెంట్సు ఎక్కడ వచ్చాయి? కనుక మొత్తం సమగ్రంగా ఆంధ్ర—తెలంగాణా ఏరియా దృష్టిలో పెట్టుకుంటే అది వేరే విషయం. మొత్తం ఆంధ్ర ప్రదేశ్ అంతా కూడా దృష్టిలో పెట్టుకుని తీసుకురావలసి ఉండెను. కాని ఈ కేటిగరీ సెకెండ్ కేటిగరీ కరణం, పట్వారీ అండ్ దెయిర్ అసిస్టెంట్స్. వారి అసిస్టెంట్సు ఎటువంటివారు, వారి పేర్లు ఏమిటి, స్థానిక నామకరణాలు ఏమిటి, అది కూడా ప్రభుత్వం సేకరించలేదు. విలేజి సర్వెంట్స్ వెట్టి, కావల్కార్, తోటి వగైరా మనకు ఆంధ్ర ఏరియాలో లేనటువంటి తండూల్కర్ ఈ విధముగా వివిధ కేటిగరీస్‌కి సంబంధించి ఉద్యోగ నియమాలు చేసేటప్పుడు రూల్సుతో మనం తేల్చువాం అనుకుంటే అది పరిపాలనా విధానంలో ఈ బృందం ఒక పునాది. అది త్వరితంగా చేయాలని ఆలోచన తక్కువగా చేస్తున్నారు. వీరి గురించి రూల్సు తయారుచేసేటప్పుడు పరిపాలనా యంత్రాంగంలో భాగంగా చేసేటప్పుడు జీత భత్యాలు లభింప చేయాలి. పూర్వం విలేజి ఆఫీసర్సు పరిపాలనా విధానం బాధ్యతలు వేరు. ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతలు వేరుగా ఉన్నాయి, పూర్వం ప్రభుత్వ ఉద్యోగం చేయడం కొంచెం గౌరవం, ప్రభుత్వ ఉద్యోగంలో యితరత్రా బ్రతకడానికి మార్గాలు ఉన్నప్పుడు తప్పనిసరిగా బలవంతాన్ని గౌరవానికి చేరేవారు. ఈనాడు ప్రభుత్వంలో గాని మరి సామాజిక వ్యవస్థ పెట్టుబడిదారి విధానం క్రింద మార్చేటప్పుడు జీవనోపాధి తగిన పద్ధతులలో లేకపోతే అరాచక విధానాన్ని సృష్టించినవారం అవుతాము. పేరా 4 పేమెంటు ఆఫ్ శాలరీస్, శాంక్షన్ ఆఫ్ లీవ్ అండ్ ది లైక్ అనేది వీరందరిని గుమాస్తాల క్రింద, బంట్రోతుల క్రింద, యూ. డీ. సీ. ల క్రింద కేటగరీస్ క్రింద తీసుకుంటున్నాం. ఆ పద్ధతిలో వారి జీతం ఎంత, భత్యం ఎంత, కరువు భత్యం ఎంత అట్లాంటివి ఉద్యోగానికి సంబంధించినటువంటి అన్నీ మినహాయించి మిగతావి చెబితే వాటికి సంబంధించి మాత్రమే రూల్సు చేస్తున్నాం లేకపోతే ఆక్టు పాసు చేస్తున్నామంటే ప్రయోజనం లేదు. రూల్సు సమగ్రంగా ఉండాలి. రూల్సు సబార్డినేటు లెజిస్లేషను కమిటీకి పోవాలి. ఈ రూల్సు క్రింద సృష్టించకుండా ఆక్టులో రూల్సు యిముడ్చడానికి అవకాశం ఉంది. వివిధ ప్రజలను గందరగోళంలో పెట్టడానికి కొన్ని వేలమంది గ్రామోద్యోగుల సమస్యలను అసంపూర్ణంగాను అసంతృప్తికరంగను పరిష్కరించే విధానం క్రింద మన మంత్రిగారు తొందరపాటుతో తెచ్చారు. ఆయన క్రొత్త పోర్టుఫోలియో తీసుకుని ఎంతో కాలం గడవలేదు. తిమ్మారెడ్డిగారిని అంటే ఏమీ లాభంలేదు. కాని యిప్పడయినా ఆలోచిస్తారని నా ఉద్దేశ్యం. ఇప్పుడయినప్పటికి దీనిని పబ్లికు ఒపినియనుకు సర్క్యులేటు చేస్తే తప్ప దీని యొక్క లోతు

పాతులు దీనిలో ప్రజల సహకారం తీసుకొనడానికి అవకాశం ఉండదు కనుక తొందరపడి యిక్కడ పాసు చేయడం మంచిది కాదు. కనుక మంత్రిగారు క్రొత్తపోర్టుపోలియో వచ్చిన దాని మీదట పబ్లికు ఒపినియనుకు సర్క్యులేటు చేయడం చాలా అవసరం అని భావిస్తున్నాను. ఇతర్రా డ్యూటీస్ ఆఫ్ విలేజ్ అఫీసర్సులో తేడా లేదు. ఏ డ్యూటీ అప్పగించినప్పటికి చేయాలి. . ... in this sphere require them to perform. అంటే స్పెసిఫైడ్ డ్యూటీస్. ఆల్ కాంప్రెహెన్సివ్ డ్యూటీస్ చేయాలి కనుక డ్యూటీ విషయంలో మాడర్నయిజ్ చేసి అడ్మినిస్ట్రేటివ్ సిష్టం క్రింద తీసుకువచ్చి నప్పుడు స్పెసిఫై చేయాలి. అతడు జీవించాలి కనుక జీవనోపాధికి అనువుగా జీతాల స్థాయి అటెండరుగా ఉంటుందో లోయరు డివిజను గుమాస్తాగా ఉంటుందో చెప్పకుండా గాలిలో విడిచి పెట్టినాం. ఆ విధముగా పాసు చేయడం సవ్యంగాదు. శాసన సభ్యులు ప్రజల యొక్క కష్టసుఖాలనుబట్టి శాసనసభలో చర్చించాలి. ఈ తరగతికి సంబంధించిన విలేజి ఆఫీసర్సు చాలా ఆందోళనలో ఉన్నారు. సమ్మెచేశారు పోరాటం చేస్తున్నారు ఇటువంటి పరిస్థితి గందరగోళం, తెలంగాణా గందరగోళం మాదిరి గందరగోళం రూల్సు తీసుకునిరావడం సవ్యంగా లేదని భావిస్తున్నాను. అందుచేత నేను మంత్రిగారిని హెచ్చరించుచున్నాను. రూల్సు ఎక్కడయినా చూసి కాపీచేసి తయారుచేయవచ్చు. కాని మూల సూత్రాలుంటాయి. జీవితానికి, పరిపాలనావిధానానికి సంబంధించినవి ఉంటాయి. మంచి లిస్టు సారాంశము యిందులో యిమిడ్చామని అనుకోవచ్చు. అది నేను ప్రశ్నించను. సంపూర్ణమైన అవకాశం యివ్వాలి. విలేజి ఆఫీసర్సు చర్చించ డానికి సలహాలు యివ్వడానికి, మేముకూడా దీనిని సమగ్రంగా స్టడీ చేయడానికి యితర ప్రాంతాలలో యితర స్టేట్సులో యితర దేశాలలో వున్నటువంటి ఈ ఉద్యోగ బృందం యొక్క పరిస్థితులు గమనించి దానికి అనుగుణంగా పరిపాలనా విధానంలో స్థానం కల్పించడానికి పూనుకుంటే బాగుంటుందని భావిస్తున్నాను. హెరిడిటరీ పద్ధతి తొలగించారు. దీనిలో కాన్‌ఫ్లిక్టింగ్ పరిస్థితి వచ్చింది. అతడు ప్రభుత్వ ఉద్యోగా? లేక ఎం. ఎల్. ఏ మాదిరి పబ్లికు వర్కరుగా ఉన్నారా? మేము ఏ రూల్సు క్రిందకు వస్తాము? అంతరాత్మ రూల్సు. ఈ మధ్య అంతరాత్మ పార్టీ బయలు దేరినది కనుక రూల్సు లేనేలేవు. అది హెరిడిటరీ ఉద్యోగమనవచ్చు అది హెరిడిటరీ కాకపోవచ్చు. పిల్లవాడు వుంటే హెరిడటరీ. పబ్లికు వర్కు కూడా హెరిడిటరీ, దానికి రూల్సు తయారు చేస్తాం అంటే వీలు లేదు.

విలేజి ఆఫీసర్సు సాంప్రదాయ సిద్ధముగా ఉన్నదానిని తోసివేద్దామన డానికి లేదు. హెరిడిటరీ రైట్ లేదని తీర్పు వచ్చినమీదట ఆ సర్వీసెస్‌కు ఎట్లా స్థానము కల్పించాలో గవర్నమెంటు ఆలోచించవలసివున్నది. గవర్న మెంటుకు అన్నీ వుంటాయి కాని బుర్ర వుండదు. ఈ బుర్రను ఎట్లా కలుగ చేయడమా అనేది పెద్ద సమస్య అయిపోయినది. బుర్ర లేకపోవడమువల్ల

ఇటువంటివి అన్నీ ఉత్పన్నమవుతాయి. ఒకరికొకరము సాయపడాలని ఆలోచన ఇస్తున్నాను. తొందరపడి దీనిని చేయడము మంచిదికాదు. పబ్లిక్ ఒపీనియన్‌కు పంపితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, పురాతనముగా గ్రామాధికార్లకువున్న హెరిడిటరి రైట్‌ని సుప్రీమ్ కోర్టు కొట్టివేసిన తరువాత, 3, 4 సంవత్సరాలయి నప్పటికి ఇప్పుడైనా సమగ్రమైన బిల్లు రూపములో కాకుండా కనీసము రూల్సు రూపములో అయినా విలేజ్ ఆఫీసర్ల సమస్యను పరిష్కారము చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే ఇందాక మాధవరావుగారు ఒక ఫండ్‌మెంటల్ పాయింటును రెయిజ్ చేశారు ఆర్టికల్ 309 దేనికి సంబంధించి నది. గవర్నమెంటు సర్వెంట్సుకు సంబంధించినది అని నా అభిప్రాయము. వీరు పార్టు టైమ్ సర్వెంట్సు అని నిర్వచనము చేసినప్పుడు ఏ విధంగా 309 దీనికి అప్లై అవుతుందో నాకర్థము గావడములేదు. గవర్నమెంటు ఉద్యోగమా కాదా అనేది నిర్ణయించడానికిముందే ఆర్టికల్ 309 ఆధారము చేసుకొని రూల్సు ఫ్రేమ్ చేయామనడము బాగా లేదేమో అన్పించినది. ఆర్టికల్ 309 లో "Whether a man is discharged from service or not, it means dismissal or not there is a conflict naturally. When there is a stigma in the character of the individual, then you can treat it as a dismissal. Here in our case, suppose, a man is disqualified for not discharging his duties either in temporary service or in a permanent service, on what consideration are you going to consider this Article 309 which will apply for these rules. If you want to bring complete legislation not in the shape of rules, it is better to bring in the Act. I fully support Sri Madhavarao's opinion in this case" ఇంకొక యాస్పెక్ట్ ఆలోచించవలసిన అవసరము వున్నది. ఇది చాల కాలమునుంచి ఆనరరీ పోస్టుగా ట్రీట్ చేయబడినది. గవర్నమెంటు సర్వెంట్సు అని, గవర్నమెంటు గులాములుగా వుండి ఉద్యోగము చేసిన పద్ధతులలో నడవలేదు. ఆనరరీ పోస్టుగా ట్రీట్ చేస్తున్నారు తప్ప 40, 50 రూ. వస్తుందనే అభిప్రాయముతో చేయడములేదు. హెరిడిటరీ రైట్ పోయినతరువాత సరియైన రెమ్యూనరేషన్ లేదని ఒకరక మైనబాధ కలుగుతున్నది. వర్కు ఎక్కువవుతుంటుంది. వికేంద్రీకరణానికి చాల ఎక్కువ వర్కు వున్నది. సబ్ డివిజన్ ఆఫ్ లాండ్సు అంటున్నాము. 365 రోజులూ రోజూ 3, 4 గంటలు పని చేయవలసినప్పుడు ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ అని 50, 60 రూ.లు ఇచ్చి వేరే గ్రామములలో వుండడానికి వీలులేదు, అదే గ్రామములోనే వుండాలి అనే నిబంధనలు పెట్టారు. సక్రమమైన పద్ధతులలో వారు పని చేయా లంటే తగిన రెమ్యూనరేషన్ వారికి ఇవ్వవలసిన అవసరము వున్నది. రెమ్యూనరేషన్ చూపించాలి అన్నప్పుడు జీతాలు పెంచగలమా లేదా అనేది ఆలోచనలో వున్నది. పార్ట్ టైమ్ జాబ్స్ అంటున్నాము, హౌస్ టాక్సులు వున్నవి. సక్రమముగా వసూలుచేసే పంచాయతీలు ఎన్నివున్నవి? We can take up only one-fourth of the Panchayat Samithis which are collecting taxes

ఎందుకు? రాజకీయాలు అందరికి తెలిసినవే. 720 కేసులలోనో, 770 కేసుల లోనో పంచాయతీ ప్రెసిడెంట్సుమీద సర్చార్జీలు అయినవి. ఈ బాధ లేకుండా గ్రామాధికారి వసూలుచేసి పంచాయతీ బోర్డుకు జమ కడితే బాగుంటుంది. దానిలో నూటికి ఏ 10 రూపాయలో కాంపెన్‌సేషన్ క్రింద వారికి ఇస్తే వారు సక్రమముగా పని చేయడానికి అవకాశము వుంటుంది. సబ్ డివిజన్ ఆఫ్ లాండ్స్ తీసుకొని వచ్చారు. లక్షల ఎకరాలు వున్నవి. బిల్లును తీసుకొని వచ్చారు. దీనిని పూర్తి చేయడానికి రైతుల నుంచి ఎకరానికి 4 రూపాయలు వసూలు చేస్తున్నారు. రికార్డులు తయారు చేయవలసినది విలేజి అఫీసర్లే. లాండ్ రెవెన్యూగాని, లాండు ఎవరి ఎంజాయిమెంటులో వున్న విషయము గాని అన్ని లెఖ్ఖలు కరణము తయారు చేయవలసినదే. సబ్-డివిజన్ ఆఫ్ లాండ్స్‌కి ఎకరానికి 4 రూ.లు వసూలుచేసేటప్పుడు ఒక రూపాయి వారికి ఇవ్వండి. వారు సంతృప్తి పడతారు. విలేజి అఫీసర్లలో వున్న అసంతృప్తి తొలగనంతకాలము రెవెన్యూ డిపార్టుమెంటు సక్రమముగా నడుస్తుందా అనే అనుమానము వున్నది.

ఇక క్వాలిఫికేషన్సు ప్రిస్క్రైబ్ చేశారు. A person for appointment and the authority concerned in particular, etc. నేను ఒక గ్రామస్థున్ని అనుకోండి. I want to apply for another village. Suppose one man is there in the same village with all necessary qualifications, why should you deprive him from the appointment ? The rule should not give such a scope, to use their unnecessary discretionary power in the appointments. When there is a qualified candidate, who is having rural background and residing in the same village, he must be appointed. They should give preference to other man. ఈ రూలు యాంబిగ్యువస్‌గా వుండడమువల్ల ఈ నాడు జరుగుతున్న పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ even though I belong to official group, I hope that we should not give such scope so far as the appointment of village officers are concerned. Possessing the following further qualifications, etc. What is the rule ? వూరికే రూల్సు పెట్టి a section or a rule must be specific and simple It should be understood by all ignorant people who do not know law. మనము కోర్టుకు రావడము, అప్పీలుకు రావడము వల్ల గవర్నమెంటు రికార్డులు పెరుగుతాయి. దానికి కారణము రూల్సు, సెక్షను కాంప్లికేటెడ్‌గా వుండటమే. That is my final request. You must specify clearly as to what are the specific qualifications that are to be considered at the time of the village officers. టెంపొరరీ వేకెన్సీస్ అంటున్నారు. Suppose there are two candidates. We have given power to Tahsildar to appoint by accepting all the necessary qualifications for a specific period. Why should you give ? When there is a qualified candidate, you have given the scope for the Tahsildar also to appoint the unqualified candidate in a specific time. స్పెసిఫిక్ టైము అని 6 నెలలు పెడతారు. ఫలానా అతనిని వేశాము అంటారు. 6 నెలల్లో అప్లికేషన్సు కాల్‌ఫర్ చేయడము,

ఆ వ్యవహారము జరగదు. దానిని ఇంక్రీజ్ చేస్తారు. 9 నెలలవుతుంది. 2 సం. లు అవుతుంది. అన్‌క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ వర్కు చేస్తున్నారు. There are number of instances in the villages. యీ రూల్స్ ఎందుకో నాకు అర్థం కాదు. అపీల్స్ ఉన్నాయి. ఫస్ట్ అపీలు, తర్డ్ అపీలు అంటున్నారు. అప్పుడు తహశీలుదారుకు పవర్సు ఇస్తారు. ఆర్.డి.ఓ.కు ఇచ్చారు. When a man was appointed by the R.D.O., it was confirmed by the Collector Why should you deprive an opportunity for a man to come to Revenue Board. When you are providing opportunities as far as appeals are concerned, you must allow appeals at all stages. You should not restrict. రివ్యూ పవరు ఒకటి తీసివేశారు. కలక్టరుకు రివ్యూ పవరుండాలి అది తీసేయవలసిన అవసరం ఏమిటి. Suppose when an order is passed by some mistake or other, it should be reviewed. So I feel that the review power must be given to R.D.O. or atleast to the Collector, who is incharge of the whole District. ఈ ప్రజెంట్ సెట్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్‌లో అధికారికి రెవ్యూ పవరు ఇవ్వడంలో తప్పేమీ లేదు. ఈ మధ్య ఇంకొకటి వచ్చింది. ఇరిగ్యులారిటీస్ జరిగాయి. రెవిన్యూబోర్డుకు పవరుందిగాని గవర్నమెంటుకు రివిజినల్ పవర్స్ లేవని. దాని వలన గవర్నమెంటుకు పవరు లేదు కాబట్టి జడ్జిమెంటు చెప్పక ముందున్న కేసెస్ అన్నీ డిస్‌పోజ్ ఆఫ్ చేసి పారేశారు. జడ్జిమెంటు చెప్పినతరువాత కొత్త అప్పీల్సు అయితే మాకు పవరు లేదు అనవచ్చు కాని జడ్జిమెంటు చెప్పకముందు ఉన్న అప్పీల్సు మీద మాకు పవరు లేదని అంటే అది గ్రేవ్ మిస్టేక్. There are number of appeals which have to be taken into consideration regarding appointments, qualifications, etc. ఇందాక నిరంజనరావుగారన్నారు. సెక్యూరిటి ఎందుకని. అయ్యా యీ గ్రామములలో లాండు రెవిన్యూచూస్తే రెండు మూడు లక్షలరూపాయలుంటుంది. There are number of instances in the State where the Village Officers have misappropriated amounts which have been collected as land revenue. What is the action taken? ఒక పబ్లిక్ మనీ మిస్ ఎప్రాప్రియేషన్ చేస్తున్నప్పుడు సస్పెండు చేయకుండా అన్ని అవకాశాలు కల్పిస్తే పబ్లిక్ మనీకి సేఫ్‌టీ ఎక్కడుంటుంది. అందువలన 5,000 రూపాయలు పెట్టారు. సంతోషం. నేను విలేజ్ అఫీసర్ కుమారుని. నాకు తెలుసును. పనిష్‌మెంటు లెవలులో అయినా యిది స్పెసిఫిక్‌గా లేకపోతే చాల కష్టం.

శ్రీ ఆర్. మహానంద :—మీ చుట్టుప్రక్కల అలాంటివి జరిగాయాండి.

Sri G. Venkata Reddy :—There are a number of cases which I know where they have collected land revenue and have temporarily misused. They did not remit in the Treasuries evens after a lapse of six months or so. When a man misuses the amount of the Government, he must be punished. టెంపరరీ మిస్‌ఎప్రాప్రియేషను అయితే డబ్బు కట్టాడు

కదా తీసెయ్యండి అంటారు. ప్రతి సంవత్సరం చేస్తూనే ఉంటాడు ప్రతి సంవత్సరం చేసేవాడికి గుణపాఠం చెప్పాలంటే ఒకటి రెండు సంవత్సరములు సస్పెండులో పెట్టండి. Put him under suspension for 6 or 7 months. I request the Government to bring about this in the Act, which is desirable.యీ విధంగా రూల్సు స్ట్రింజెంటుగా ఉండాలి. It is always desirable and I request the Government to do so.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు చెప్పినదాంట్లో ఒకటుంది. టెంపరరీ మిసెప్రాప్రియేషను చేసినప్పటికి మొత్తం అకౌంటు సర్దాలంటే అది టెంపరరి మిసెప్రాప్రియేషనుకాదు.

శ్రీ జి. వెంకటరెడ్డి :—Under Sec 309, temporary misappropriation is also a crime which can be punishable.

శ్రీ బి. నిరంజన్ రావు :—అధ్యక్షా, నేను చెప్పింది రు.2000 సెక్యూరిటీ పెట్టి ఆయనవద్ద లక్షరూపాయలుండాలంటే ఎలాగ వేరేకాబట్టి చట్టం తేవాలి.

Sri G. Venkata Reddy :—That is my personal opinition· Property is to some extent essential for appointment as a Village Officer.

Thank you Sir.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ప్రభుత్వ విధానం చూస్తుంటే అసలు స్వతంత్రదేశంలో మనం ఉన్నామా, బ్రిటిషుపాలనలోనే ఉండి వారి అడుగు జాడలలో నడుస్తున్నామా అనేది కనిపిస్తోంది. ఏమంటే ఈరాష్ట్రపాలన అనే పెద్దసౌధానికి మూల స్థంభాలు యీ గ్రామోద్యోగులు. సౌధం పెద్దదికాని పునాదిచిన్నది. ఇట్లాంటి చిన్న చూపుతో సౌధంకంటే ప్రభుత్వం వివేకంగా ఆలోచిస్తుందా లేక వివేకరహితంగా ఆలోచిస్తుందా అనేదొకటి. వారికి పార్ట్ టైమ్ గవర్నమెంటు సర్వెంట్సుగా చూస్తే యిట్లాగే ఉంటుంది. వారిని ఫుల్ టైం సర్వెంట్సుగా చేసి సరయిన వేతనాలు ఇచ్చి పరిపాలనా విధానం సక్రమంగా ఉండాలంటే బాగుంటుంది. కాని వారికిచ్చేది పిడికెడు అన్నము నీవు మాత్రం 24 గంటలు పనిచేయాలనే విధానం యీ డెమొక్రాటిక్ సెట్ అప్ లో మాత్రం సరిగాలేదు. ఇటువంటి ఆటోక్రసీలోగాని డిక్టేటర్ షిప్ లోకాని సరిపోతుంది. అందువలనవారిని ఫుల్ టైం వర్కర్సుగా డిక్లేరుచేసి తగినవర్కును ఎక్స్ట్రాక్టు చేయండి. లేకపోతె గ్రామసీమలలో ప్రజానీకం ఏవిధంగా ఎక్స్ప్లాయిట్ కాబడుతున్నారో తెలుసా—పార్టుటైం అనేది బ్రిటిషు వారిచ్చారు. తరువాత ఏమన్నారు. గ్రామాలలో ఉన్నప్రజలను దోచుకో మన్నారు. జమాబందిలోఉన్న విషయాలు చూస్తే 100 రూపాయలు విశేష,

ఆఫీసరు ఇవ్వాలంటే ఎక్కడినుంచి తేవాలి - పేద రైతులపైన పడి వసూలు చేయాలి. ఇది కాకులకు కొట్టి గద్దలకు వేసే విధానంగా ఉంది. నేను రెవిన్యూమంత్రిగారిని సవాలుచేసి ఒక ప్రశ్న అడుగుతాను. రయితులనుంచి సక్రమంగా సిస్తు ఎంతవసూలుచేయాలో అంతే వసూలుచేస్తున్నామా అంటే చెప్పలేరు - ఎక్కువ వసూలుచేస్తున్నాం. ఒప్పుకోనక తప్పదు. కాబట్టి మీరు లంచగొండితనం ఎక్కడనుండి స్టార్టు చేస్తున్నారంటే గ్రామోద్యోగుల నుంచే. అది పెరిగి పెరిగి పెద్దదవుతుంది వారినిఫుల్‌టైం సర్వెంట్సుగాచేసి వారిని సక్రమంగా జీతాలు ఇచ్చి తగినచర్య తీసుకోనంతకాలం యీ పరిస్థితిమారదు. అదివాస్తవమో కాదో మంత్రిగారిని గుండెమీద చేయివేసుకొని చెప్పమనండి. కమిటీఅనేది వచ్చింది. దాంట్లో రికమెండేషనులు చేశారు. కోల్డు స్టోరేజిలో ఉంచారు. వారు చెప్పేదిఇదే. ఫుల్‌టైంవర్కర్సుగా ట్రీట్ చేయండి. ఫుల్‌టైం వర్కర్సుగా ట్రీట్ చేసినాక కనీసం వారు 22,000 పైగా ఉన్నారు అని మీరు అనుకుంటే కొంతమంది పోవలసిన అవసరముంది. అపుడు మైసూరు బేసిస్‌పైన అంటె మైసూరు వారు ఒక బేసిస్ తీసుకున్నారు. అది ఏ గ్రామోద్యోగయితే యీ రి-ఆర్గనైజేషను సెట్ అప్‌లో ఇమడకుండా పోతాడో అతనికి కాంపెన్‌సేషను ఇవ్వాలని. ఉన్నటువంటివాళ్ళను full time గా చేయమని అన్నారు. అలా full time చేయకుండా, bifurcation లో మిగిలిపోతే, వారికి compensation ఇవ్వమని అన్నారు. ఆ compensation కూడా చాలా liberal గా ఉన్నది. అట్లాంటి పరిస్థితులలో ఉన్నటువంటి ఉనితన్ కమిటీ సిఫార్సులను అమలుపరచకుండా cold storage లో పడేశారు. రెండవది ఈ ఉన్నటువంటి ఉద్యోగస్తుల పరిస్థితి చూస్తే అదికూడా చాలా అధ్వాన్నంగా ఉన్నది. Village servant ఉన్నాడు. ఆ village servant అక్కడ 24 గంటలు పనిచేయాలి, village officers వద్ద 24 గంటలు అతనిచేత పనిచేయించుకొని అతనికి మనము ఇచ్చేది partly, 32 రూపాయలు. అతనికి వుదరపోషణకు కూడా సరిపోనటువంటి జీతము ఇస్తూ, 24 గంటలు అతను పని చేయాలి అంటె, ఇది అసలు మానవతా దృష్టితో చూస్తున్నామా! మనము ఏ యుగంలో ఉన్నాము అనేదికూడా ఆలోచించాలి. Rules frame చేసేటప్పుడు, ఉన్నటువంటి వాస్తవాన్ని గమనంలోకి తీసుకొని మనము Rules తయారుచేయాలి. కాకపోతే, వాస్తవానికి విరుద్ధంగా ఏమి చేసినప్పటికీ, అది న్యాయమైనది కాదు. వాళ్లు 24 గంటలు పనిచేసినా, వాళ్లకు సెలవులు లేవు. పాలుమాలితేకూడా అతను వచ్చి పని చేయవలసిందేనా? ఏమిటి, ఈ పరిస్థితి! నికృష్ట పరిస్థితి చిన్న ఉద్యోగస్తుల యెడల యెందుకు మీరు సానుభూతితో, మానవతా దృష్టితో వారికి సెలవు ఇవ్వరు? వారు మనుష్యులు కారా? చిన్న ఉద్యోగస్తులు అయినంతమాత్రాన వీరికి ఈవిధంగా ఏలాంటి Rules లేకుండా, ఏలాంటి సౌకర్యాలు లేకుండా చేయడమేనా? వారి ఇబ్బందులు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అంతేకాదు, ఒకవేళ ఏ పరిస్థితు

లలోనైనా ఆ ఉద్యోగి, ఒక కరణం క్రింద ఉండే servant, పని చేయలేకపోతే absent అంటాడు. ఆ తరువాత తీసివేయడంకూడా జరుగుతుంది. దానికేమీ fool proof లేదా? అట్టడుగున ఉండి పనిచేసేటటువంటి ఆ village servants కు ఆ వెట్టి చాకిరీ చేసేటటువంటి వారికి ఏమాత్రం రక్షణలేదు. పోయిన అసెంబ్లీలో ఈ వెట్టిచాకిరీ పనిచేసేవాళ్లను తీసివేయాలని అన్నారు. అప్పుడు మేమంతాకూడా అది చాలా అన్యాయం. వాళ్లను తీసివేయడానికి వీలులేదంటే stay ఇచ్చారు మంత్రిగారు. అటువంటప్పుడు వారు ఇంకా excess గా ఉన్నారు. వారు పనికిరారు అని వారిని తీసివేయడానికి ఆలోచన చేస్తే ప్రభుత్వము. నాకేమీ అర్థంకావడంలేదు. పని చేసేవాళ్లను తీసివేయడము, పైగా వాళ్లకు ఇచ్చేటటువంటి వేతనము 22, 33 రూపాయలు, అంతేకాదు, మనము ఎప్పుడైతే వాళ్లకు rights ఇస్తున్నామో, duties కూడా వెంటనే follow అవుతున్నాయి. Rights go together with the duties. One is not separate from the other. అవి indispensable గా పోతూ ఉంటాయి. తెలంగాణాలో ఉండేటటువంటి village officers పరిస్థితి చూస్తే, భద్రాచలంలో నాలుగు రూపాయిలట, నాకు అర్థం కావడంలేదు. ఈ నాలుగు రూపాయలలో ఏ విధంగా బ్రతుకుతారు? అసలు దానితో పప్పులు, బెల్లము కూడా రాదే. ఏమిటి ఈ విధానము! అంటె కిస్తు collection లో మీరు కొంత భాగము తీసుకోండి అని. అసలు ఏమిటో ఈ పద్ధతి నాకు అర్థం కావడం లేదు. నీవు పని చేయించుకొన్నావు, పని చేయించుకొనిన తరువాత కిస్తులో కొంత భాగము తీసుకొమ్మని చెప్పడము, అన్యాయా, drought affected areas లో అసలు కిస్తు వసూలు కావండి. అటువంటి చోట్ల వస్తులు ఉండమనేనా కాబట్టి అలాంటి పరిస్థితి ఉండకూడదు. There must be a rightful base. Base ఎలాఉండాలి, సక్రమంగా ఉండాలి. పనిచేస్తున్నాడు; ఆ పనికి తగిన వేతనము, వేతనానికి తగిన పని అనేటటువంటి పరిస్థితి మనము మరచిపోయి నీవు collection చేసుకోలేకపోతే ప్రజలను దోచుకొమ్మనే పరిస్థితికి దిగజారకూడదు. నాకు తెలుసు, ఎంతోమంది గ్రామస్థులకు, వారు collect చేస్తే తప్ప జీతము ఇవ్వడం లేదు. కనీస వేతనము ఇవ్వడంలేదు ఈరోజువరకు. కనుక Rules లో పకడ్‌బందిగా collections కు వేతనాలకు సంబంధం లేకుండా, salaries వాళ్లు draw చేసేటట్లుగా ఉండాలి. Because he is working, it is a rightful duty to ask.

శ్రీ సి. వి. కె. రావు :—దోపిడీ చేసుకొమ్మనకపోతే, ఇంకేమంటారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఎక్కువగా చేస్తున్నారు, ఇంకా ఎక్కువగా చేయండి అని చెప్పడమే. ఇంకా ఏమిటంటె, amalgamation, bifurcation చేస్తున్నారు. అట్లాంటి పరిస్థితులలో ఈ Rules లో ఎలాంటి provision లేదు. మీరు అందరిని తీసుకొంటాము అంటె మాకేమీ ఫరవాలేదు. మీరు అందరిని మేము తీసుకోము, amalgamation, bifurcation వస్తున్నది అంటె మిగిలిపోయినవారికి alternative గా ఏమి చేస్తున్నారో నాకు ఇందులో ఏమికన్పడడం

లేదు, అందరిని తీసుకొంటాము, ఒకరిని కూడా retrench చేయము అంటె సంతోషమే. అలా కాకుండా bifurcation రీత్యా మిగిలిపోతే వారికి alternative ఏమి చేస్తారో చెప్పాలి. అంతేకాకుండా అక్కడక్కడ స్రోత్రియమ్స్ ఉన్నాయి. Trained officers ఉన్నారు. వారి పరిస్థితి ఈ Rules లో నాకు కన్పడడంలేదు. వారు category I అనా, category II అనా? లేక ఏదీగాక అంతర్మధ్య పిశాచమా? అసలు వాళ్ళ పరిస్థితి ఏమిటి? వాళ్ళ జీతాలు కూడా చాలా స్వల్పంగా ఉన్నాయి. వారి పరిస్థితి కూడా ఆలోచించాలి, చాలా ముఖ్యము. అందువల్ల ఈ Rules సమగ్రంగా comprehensive గా లేవు, పరిస్థితులకు అనుగుణంగా లేవు. కాబట్టి మంత్రిగారు ఇట్లాంటివి తీసుకువచ్చేటప్పుడు, మరి వారితో ఒక సమావేశము జరిపి, పరిస్థితులకు అనుగుణంగా Rules చేయడం ద్వారా న్యాయం జరుగుతుంది. అసలు ప్రధానమైనటువంటి గ్రామోద్యోగుల విషయంలో వారికి ఉన్నటువంటి పని బాధ్యతలలో, మనము ఇస్తున్నటువంటి విషయంలో మరి వారిపైన చర్య తీసుకోవడం అనేటటువంటిది జరగకూడదు. ఒక విషయం, మనము అన్ని కలిగించిన తరువాత అప్పటికీ కూడా embezzlement, misappropriation చేస్తున్నటువంటి పరిస్థితులలో, దానికి కూడా fool proof గా చేయవలసిందే; దానికి పకడ్‌బంద్‌గా ఈ Rules లో చేయవలసిందే. మిత్రుడు వెంకటరెడ్డిగారు చెప్పినటువంటి విషయంలో in a case of moral turpitude, మనము అన్ని వసతులు కల్పించి, అప్పటికి కూడా moral turpitude లో ఉన్నాడంటే మరి పకడుబందిగా ఈ Rules లో ఉండేటట్లు ఆలోచన చేయవలసిందే. In case of moral turpitude, a Village Officer, who embezzles or misappropriates the sums of public, he should be punished very strictly and stringently also, provided all the facilities are provided for the Village Officers. Then only, you can take action or else, your action becomes quite inappropriate, unjust, against, equity and natural justice. Therefore, I request the hon. ble Minister to consider all the facts in the light of the existing circumstances and then incorporate what all that is deficient there and bring out a comprehensive Rules so as to embody such of those which are missing there. అధ్యక్షా! ఇంకొక విషయం. Supreme court వారు ఏమి చేశారు, hereditary system రద్దుచేశారు. చాలా మంచి పని చేశారు. కాని మేము అప్పుడే ప్రభుత్వ దృష్టికి తెచ్చాము, ఏమని hereditary system పోవలసిందేనని. ఎందుకంటె, గ్రామసీమలలో అన్నిటికీ కూడా పట్టుకొమ్మలుగా ఉండి చేస్తున్నారు. అయితే అదే సందర్భంలో వారిని full time గా చేసి transfers కూడా పెటాలని చెప్పాము. అది చాలా ముఖ్యము. లేకపోతే గ్రామసీమలలో జరుగుతున్నటువంటి అన్యాయాలలో వారు సంపూర్ణముగా భాగస్వాములుగా ఉన్నారు. దీనిని మరచిపోవడానికి వీలులేదు. కనుక full time service గా చేసి transfers కూడా చేసినట్లయితే గ్రామసీమలలో ఉండే పరిస్థితి బాగుచేయగలము. అదే విధముగా hereditary

అనేటటువంటి right ను మనము cancel చేశాము. కాని వారిని తీసి వేసేటప్పుడు, compensation on Mysore model or as suggested by the Unithan Committee, అది కూడా ఆలోచించి సక్రమమైన మార్గాలను ఆలోచన చేయాలని లేకపోతే సౌధము కూలిపోతుంది, అధ్యక్షా! కూలిపోయేటటువంటి సౌధాన్ని నమ్ముకొంటె ప్రయోజనం లేదు. దేశము బాగుపడదని మనవిచేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ప్రతాప రుద్రరాజు (నాగూరు) :— అధ్యక్షా, ఈ గ్రామాధికారులు అనేవారు ఎప్పటినుండో ఉన్నారు. మానవులు పుట్టారు అందరు కలసి ఒక గ్రామం చేశారు. ఆ గ్రామంలో ఒక నాయకుడు అని ఉండటం-మానవకోటికి ఉన్నటువంటి స్వభావమే. ఏనాటినుండో గ్రామాలు పుట్టాయి. గ్రామాల పైన అధికారులు పుట్టారు. రానురాను యీ గ్రామాధికారులు గ్రామాలకు పట్టనాయకుడు, నాయుడు, నాయకుడు అనే పేర్లతో వ్యవహరింపబడ్డారు. అది మహమ్మదీయుల గవర్నమెంట్ ముందునుండి ఉన్నట్లు కనబడుతున్నది. మనకు మూసమాన్ లెక్కలలోను, అఫిఖత్ లెక్కలలోను, బాబందులు లెక్కలలోను తుఫాన్ లెక్కలలో కూడ చూస్తే-యీ గ్రామనాయకులు అనేవారు ఉండేవారు వారు ఉంటేగాని, గ్రామాలలో ఆచారాలు, తక్కిన కార్యకలాపాలు నడవవని అప్పటినుండి వారిని గ్రామాలకు అధికారులుగాను, ఉద్యోగులుగాను వేశారు. తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీవారి టైములో నాయుడు కరణాలకు వంశపారంపర్య హక్కులు ఇచ్చారు. ఆ గ్రామ ప్రజలయొక్క మంచిచెడులు చూస్తూ ఆ గ్రామప్రజలను త్రిప్పుకోగలిగిన శక్తి ఉంటుందనే గ్రామాధికారులకు వంశపారంపర్యహక్కులు ఇచ్చారు. ఆ గ్రామాన్ని పడికట్టటానికి అవకాశం కలిగినటువంటి గ్రామాధికారులకు ఆ హక్కు ఇచ్చారు. ఇపుడు ఆ హక్కు తీసివేస్తున్నారు. కొత్తగా వచ్చేవారు ఆ గ్రామంలో ఉన్న బాగోగులు సరిగా చూసుకోలేనప్పుడు ఆ గ్రామంలో ఉన్న ప్రజానీకంయొక్క పరిస్థితులు ఎట్లా ఉంటాయో తమరు చూడాలి. ఇవాళ గవర్నమెంటుతో సంబంధించిన అన్ని వ్యవహారాలకు గ్రామాధికారే మూలకారకుడుగా ఉంటాడు. ఇట్లాంటి గ్రామాధికారి నాలుగు రకాల తెలిసిఉన్నటువంటివాడై ఉండాలి, ఎడ్యుకేటెడ్ అయిఉండాలి అని చెప్పే వారికి గవర్నమెంటు టెస్ట్‌లు పెట్టింది. అలా పాసై యోగ్యతా పూర్వకంగా ఉన్నవారిని ఉంచడం సబబు. వంశపారం పర్యహక్కు లేనప్పుడు-వాడు చదువుకొన్నవాడు కానపుడు ఆ గ్రామంలో ఉన్న వారికే మరొకరికి ఆ ఉద్యోగం యిప్పించాలి. ఇతర గ్రామాలకు చెందినవారికి ఆ ఉద్యోగం ఇస్తే, ఆ గ్రామస్థులకు సౌకర్యాలు జరుగుతాయని నమ్మవద్దు. రానురాను ఉద్యోగాలు అన్నవి టెస్ట్‌లు పాస్ అవటంబట్టి ఇస్తున్నారు. అయితే ఒకే గ్రామంలో నలుగురు టెస్టులు పాసయితే ఎట్లా ? ఇదివరకు జమీందారీ టైమ్‌లో వారికి జమిందార్లు బి-సర్టిఫికేట్స్ ని ఇచ్చేవారు. వారు ఏమి చేసేవారంటే-ఆ గ్రామానికి వారు సక్రమంగా నిచేయగలుగుతారా, ఆ కుటుంబం మంచిదా, కాదా, వాడు ప్రజారంజకమైన

వారు అవునా కాదా అన్నది చేసేవారు. అట్లా ఉన్నవారికే ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చి వేయాలిగాని. ఏదో బి ఏ. పాసైనాడనో, లేక, ఇక్కడి ఉద్యోగులచే మంచి సంపాదించుకొన్నాడనో బయటి నుండి ఎవరినో తీసుకువచ్చి వేస్తే అది ధర్మంకాదు. వంశపారంపర్య హక్కు ఇస్తే సంతోషమే. కాని ఆ వంశంలోని వాడికి ఆ అవకాశం లేనప్పుడు ఆ గ్రామస్థులలోనే ప్రజారంజకుడైన వానికి ఆ ఉద్యోగం ఇప్పించటం ధర్మం. ఇక వీరికి ఏర్పాటు చేసిన జీతం-గ్రామంలో సామాన్యమైన కూలివాడికి వచ్చే కూలిచాలనటువంటి జీతం ఇస్తే ఎట్లా ? వారు చూడవలసిన మనుష్యులు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ స్టేటస్‌తో మెయిన్‌టెయిన్ అవుతున్న గ్రామస్థులు, ప్రభుత్వంలోని అన్ని డిపార్టుమెంట్‌తో సంబంధించిన వారు. అటువంటి గ్రామాధికారులకు బొత్తిగా హీనంగా అంత తక్కువ జీతం ఇవ్వటం చేస్తే-వారు ఇక ఎలా బ్రతకాలి ? అందువల్లనే వారు ఏవో కక్కుర్తులకు పడటానికి కారణం అవుతున్నది ఈ ఉద్యోగాలు ఇప్పించేటప్పుడు దానిపైన తహశీల్‌దార్, సబ్ కలెక్టరు, ఆర్. డి. ఒలకు-అన్నారు. అయితే చదువు; వ్రాతకోత వచ్చినివాడని వారి ఇష్టం వచ్చిన వారికి ఇప్పించటం ధర్మంకాదు. అట్లాంటి వ్యత్యాసములు అనేకం వచ్చాయి. అటువంటి కంప్లెయింట్స్ కొన్ని వచ్చినవి. అవి నేను ముఖ్యమంత్రిగారికి దాఖలు చేశాను. ఇట్లాంటి హెచ్చు తగ్గులు వచ్చినప్పుడు నేను చూస్తాము; దానికి తగిన రక్షణ కలుగజేస్తామని— నాకు 14 ఏప్రియల్‌న వారు చెప్పారు. కాబట్టి ఇట్లాంటి హెచ్చుతగ్గులు విలేజ్ ఆఫీసర్స్‌లో వచ్చేటట్లయితే ఇకముందు రాబోయే అల్లరకు మరింత కారణం అవుతుంది, కాజట్టి వారికి చికాకులు లేకుండా ఉండేటట్లు చేయాలి. వారికి అన్యాయం చేస్తే ఇప్పటి యీ ఆందోళనకు తోడు మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి వారికి అన్యాయం కలుగజేసి ఆందోళన పెరిగి పోకుండా చూడాలని కోరుతున్నాను. ప్రజానురంజకుడైనవాడిని, యోగ్యుడైన వాడిని వేయాలి. పీపుల్స్ యొక్క తెలిసినవాడికి యీ ఉద్యోగం ఇవ్వాలిగాని ప్రజాహితం కానివారికి ఉద్యోగం ఇవ్వటం మంచిదికాదని చెబుతూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :—అధ్యక్షా, ఈ గ్రామోద్యోగుల సమస్య గురించి గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వటము. సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా వంశపారంపర్య హక్కు పోవటం, దానివల్ల గ్రామోద్యోగులలో ఉత్సాహం నశించిన సంగతి తమకు తెలుసు. గ్రామోద్యోగుల సమస్యలు గురించి గ్రామోద్యోగుల సంఘం చాలా కాలం నుండి ఆందోళన చేస్తున్నప్పటికీ, తెలంగాణా ఆందోళన సందర్భంలో గ్రామోద్యోగులు కూడ పన్నులు వసూలు చేయటానికి నిరాకరించినందువల్ల స్ట్రయిక్ ప్రారంభించినందువల్ల యీ తెలంగాణా హడావుడికి ఇది కూడ కలిసిందనే ఉద్దేశ్యంతో అపుడు ఉన్న మాజీ రెవిన్యూ మంత్రిగారు, ప్రభుత్వ పెద్దలు కంగారుపడి కొన్ని అవకతవకలతో

కూడిన రూల్సును ప్రవేశపెట్టారు. దీనివల్ల ప్రభుత్వం ఏ విధంగా తప్పు విధానాలను ప్రోత్సహిస్తున్నదో ప్రజానీకానికి అర్థం అవుతుంది, ఏ నాటినుండో గ్రామోద్యోగులు జీతాలు పెంచమని కోరుతున్నారు. కాని, ప్రభుత్వం వారి జీతాలు గురించి ఏమాత్రం పట్టించుకోకుండా మిగతా విషయాలలో అవకతవక రూల్సు ప్రవేశపెట్టి గ్రామాధికారులను కంగారు పెట్టటం, ప్రభుత్వ పరపతి పాడుచేసుకోవటం జరిగింది సుప్రీమ్‌కోర్టు వారి వంశపారంపర్య హక్కులు తీసివేసినప్పటి నుండి, మొన్న గవర్నర్ జారీ చేసిన ఆర్డినెన్స్ అమలులోకి వచ్చేంత వరకు ప్రభుత్వం ఎన్నో కాన్ఫిడెన్షియల్ జి.ఒ లు కలెక్టర్‌కు జిల్లా రెవిన్యూ ఆఫీసర్స్‌కు ఇవ్వటం జరిగింది సుప్రిమ్‌కోర్టు వంశపారంపర్య హక్కు రద్దు చేసినప్పటికీ—కొత్తగా విలేజ్ ఆఫీసర్స్‌ను ఎపాయింట్ చేసేటపుడు ఆ వచ్చే దరఖాస్తుదారులతో మొదటి ప్రిఫరెన్స్ విలేజ్ ఆఫీసర్స్ ఫేమిలీకి చెందినవారికి ఇవ్వవలసింగని వారికి ప్రత్యేకత చూపించాలని ఆ జి. ఒలో పేర్కొనటం జరిగింది. ఆ విధంగా ప్రత్యేకత చూపించి ఆ గౌరవాన్ని పురాతనం నుండి ఉన్న ఆ గ్రామోద్యోగుల కుటుంబానికి ఇచ్చి జి ఒలు పాస్ చేసిన ప్రభుత్వం యీనాడు అట్టి అవకాశం ఇవ్వకుండా పరీక్ష పాస్ కాకపోయినప్పటికీ, విద్యార్హత లేకపోయినప్పటికీ, ఏ మంత్రియో, ఏ ఎం ఎల్. ఎ. నో, చెప్పినవారికి, లేదా డబ్బు ఖర్చు పెట్టగలిగిన వారికి ఉద్యోగం వచ్చే అవకాశం కల్పించి యీ బిల్లును అసెంబ్లీలో తెచ్చారంటే, ఇది ఎంతవరకు సమంజసంగా ఉన్నదనేది బాధ్యతగలిగిన మంత్రులు శాసనసభ్యులు గుర్తించాలి. వంశపారంపర్య హక్కులు తీసివేసి పరీక్ష పాస్ కానివారికి కూడా ఉద్యోగం ఇవ్వవచ్చును అని అనటానికి కారణం ఏమిటి ? అధికారంలోఉన్న పెద్దలు తమకుకావలసిన కేండిడేట్స్‌ను ఉద్యోగంలో వేయించుకోవాలన్నప్పుడు. తహశీల్‌దార్, ఆర్. డి. ఒలకో చెప్పి చేయించుకోటానికి అవకాశం ఉంచుకొని-యీ రూల్సు-ఇలి ను ప్రవేశపెట్టారని నేను గట్టిగా విమర్శించకతప్పదు. మనం యీ తప్పుడు రూల్సు ప్రవేశపెట్టినవుడు—రేపు హైకోర్టుకు వెళ్ళినప్పుడు, తప్పకుండా హైకోర్టుద్వారా యీ ప్రభుత్వం పైన విమర్శ రాకతప్పదని మనవిచేస్తున్నాను. ఇవాళ అన్ని ప్రభుత్వ డిపార్టుమెంట్సులోగాని, ప్రయివేటు కంపినీలలోగాని, ఉద్యోగాలకు ధరఖాస్తులు వచ్చినప్పుడు చేసేది ఏమిటి ? వచ్చిన దరఖాస్తులన్నీ కలెక్ట్ చేయటము ; అందరిలోనికి ఎవరికి ఎక్కువ యోగ్యతలు ఉన్నవో, ఆ ఎక్కువ యోగ్యతలు ఉన్నవారిని సెలక్ట్ చేయాలనే ఒక జనరల్ ప్రిన్సిపుల్ భారతదేశంలోను ఇతర దేశాలలోను కూడ ఉన్నది. అన్నది ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారు. ప్రపంచం అంతా మార్పులతో నవచైతన్యంతో ముందుకు పోతున్నటువంటి పరిస్థితులలో మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన rules దరఖాస్తుదారు పరీక్ష పాస్ అయినా కాకపోయినా కొన్ని ప్రత్యేక కారణాలవల్ల R.D.O. తాశిల్దారు levelలో ఉద్యోగం యిచ్చివేయవచ్చు. ఉద్యోగం యిచ్చిన తరువాత మూడు సంవత్సరాల లోపల ఆ గ్రామ ఉద్యోగిగా appoint చేయబడ్డవాడు పరీక్ష pass అయి

వచ్చి అప్పుడు continue అవవచ్చునని rule 13లో చూపించింది. ఇది ఎంత వరకు సమర్థనీయంగా ఉన్నదో ఎంతవరకు ప్రజలుహర్షిస్తారో ఆలోచించలేదని నా విచారాన్ని వెలిబుచ్చుతున్నాను. ఒక కిరాణ కొట్టులో తన స్వంత వ్యాపారంలో ఒక షావుకారు మనుష్యులను వేసుకొనేటప్పుడుకూడ ఎవరు ఎక్కువ బాగా పనిచేయగలడు, ఎవరికి ఎక్కువ యోగ్యత ఉన్నదని చూసుకోకుండా ఎవరూ వేసుకోరు. అటువంటి పరిస్థితులలో గవర్నమెంటు తరపున గ్రామాధికారులు land revenue collect చేయాలి, ఇతరత్రా వచ్చే రెవిన్యూలు collect చేయాలి, ప్రజలకు ప్రభుత్వం తరఫున వచ్చే సహాయాన్ని అందజేయడానికి రాయబారిగా గ్రామ ఉద్యోగి ఉండాలి. Suddenగా ఒక గ్రామం కాలిపోతుంది లేకపోతే ఒకమనిషి నూతిలో పడి చచ్చిపోవచ్చు. ఆత్మహత్య చేసుకోవచ్చు. ఇటువంటి కారణాలు ఎన్నో రావచ్చు. ఇవన్నీ వచ్చినప్పుడు గ్రామోద్యోగిగా ఉన్నవాడు మంత్రిగారికో, M.L.A.గారికో, తాశిల్దారుకో, డిప్యూటీ కలెక్టరుగారికో కావలసిన మనిషిని appoint చేస్తే వాడి యోగ్యత, పరీక్ష pass అయి ఉండడం అన్నది కనీస నిబంధనలైనా పాటించకుండా గుడ్డితనంగా యిటువంటి rules ను పెట్టినట్లయితే యిటు ప్రజలలోను ప్రభుత్వంలోను, కోర్టులలోను కూడ రేపు ప్రొద్దున ఏ విధమైన విమర్శ వస్తుందో ఆలోచించకుండా చేయడం చాల పొరపాటు అని దీనిని పునః పరిశీలన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ rules అమలులోకి వచ్చేటప్పటికి unqualifiedman ఉద్యోగంలో ఉన్నప్పటికీ ఆ మనిషిని ఉద్యోగంలోనుండి తీసివేయడానికి వీలులేదు. ఆ మనిషికి ఆ స్థానం permanent అయిపోతుందని rulesలో పేర్కొన్నారు. అది చాల అన్యాయం. Unqualifiedman ఉద్యోగంలో ఉంటే ప్రభుత్వానికి ఎంత ఉపయోగ పడతాడు, ప్రజలకు ఎంత ఉపయోగపడతాడో ప్రభుత్వం యోచించకుండా ఈ rules చేసినది అంటే చాల ఆశ్చర్యంగా ఉన్నదని మనవిచేయకతప్పదు. Village Officersయొక్క appointmentsకు ముందు దరఖాస్తులు తీసుకోబోయేముందు Village Officers familyనుంచి వెళ్ళిన candidatesకు మొదట preference యివ్వాలని Supreme Court తీర్పువచ్చినతరువాత ఎన్నో G.O.లు యిదే ప్రభుత్వం passచేసి యిప్పుడు ఈ rulesలో Village Officers యొక్క familiesకు ఆ గౌరవాన్ని లేకుండా చేయడం మిక్కిలి విచారకరమైన విషయం. మంత్రిగారు దీనిని దీర్ఘంగా ఆలోచించి qualifiedman అయినప్పుడు ఆ దరఖాస్తు దారులు యిద్దరు ముగ్గురు ఉన్నప్పుడు, Village Officers families కు సంబంధించినవారు అయినట్లయితే మొదటి preference యిచ్చి ఒక మార్కు రెండు మార్కులు వేయవచ్చునని rules ను మార్చవలసిన అవసరం ఉన్నదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. Rule 14 లో గ్రామోద్యోగులుగా వచ్చేవారు రెండువేల లగాయతు 5 వేల రూపాయలకు మించకుండా national savings certificates కొని గవర్నమెంటులో deposit చేయాలి. లేకపోతే భూమి తనఖా దస్తావేజు వ్రాసి హామి యివ్వాలని అన్నారు. రూపాయలు deposit అన్నది న్యాయం

కాదు. అది ఎవరూ చేయలేని పని. ఇంతవరకు ఏ డిపార్టుమెంటులో పని చేస్తున్న ఉద్యోగస్థులను ప్రభుత్వం యిటువంటి కఠిన నిబంధనలతో కోరడంలేదు. తగిన హామీ తీసుకోవడం న్యాయమే. అలా హామి తీసుకోకపోయినట్లయితే ప్రభుత్వం యొక్క డబ్బు దుర్వినియోగం అవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని మనవిచేస్తున్నాను. రెండువేలు అయిదువేలు మించకుండా అనేది తగ్గించివేస్తే న్యాయసమ్మతంగా ఉంటుందని, కొంతమంది పేదవాళ్లుకూడ ఉద్యోగంలోకి రావడానికి వీలు ఉంటుందని మనవిచేస్తున్నాను. తదుపరి గ్రామోద్యోగులు 8 కిలోమీటర్ల లోపల ఎక్కడైనా కాపురం చేయవచ్చునని ఈ rules లో పేర్కొన్నారు. 8 కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా అంటే—5, 6 మైళ్ళ లోపల ఎక్కడో ఒకచోట గ్రామోద్యోగి ఉన్నట్లయితే గ్రామానికి అత్యవసర పరిస్థితి లేక ప్రమాదం వచ్చినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు తాలూకా ఆఫీసుకు కలెక్టరుకు తంతిద్వారా తెలియపరచే దాత ఎవరు అని రెవెన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను. గ్రామోద్యోగి ఎప్పుడూ గ్రామం వదలిపెట్టడానికి వీలులేదు. గ్రామంలోనే ఉండాలి. గ్రామంలో ఉన్నప్పుడే యింతో అంతో సేవచేయడానికి గవర్నమెంటుకు వెంటనే తెలియపరచడానికి గ్రామోద్యోగి ఉపయోగపడుతాడుగాని లేని పరిస్థితిలో ఉపయోగపడడు. 5, 6 మైళ్ళలో గ్రామోద్యోగి ఉండవచ్చునని ఎవరో ఏదో కారణాలవల్ల పెట్టిన నిబంధనను తీసుకువచ్చి యిక్కడ పెట్టారు. అంత స్వేచ్ఛ గ్రామోద్యోగికి యిచ్చినట్లయితే ప్రభుత్వ రెవెన్యు collection work ఎలా అవుతుంది. ప్రజలకు ఆపదవస్తే గ్రామోద్యోగులు ఈ ఆపదలలో ఎంత వరకు సహాయ పడతారనేది దూరదృష్టి లేకుండచేయడం మిక్కిలి విచారించ వలసిన విషయం అని దీనిని తప్పకుండా సవరణ చేయాలని గ్రామంలోనే తప్పని సరిగాఉండి తీరాలని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా agency గ్రామాలలో చేస్తే గ్రామోద్యోగులు 8 కిలో మీటర్లు దాటి ఎక్కడైనా ఉండవచ్చునన్నారు. ఎక్కడో 10, 15 మైళ్ళ దూరంలో village officers ఉండేందుకు చట్టంలో మీరు అవకాశం యిచ్చినట్లయితే ఈ గ్రామాలలో ఉన్న అమాయక ప్రజానీకానికి రక్షణ ఎవరు? ప్రభుత్వం తరపున representative గ్రామాధికారి అక్కడ లేకపోయినట్లయితే ఏ time కు ఏమి వస్తుందో కాపాడే మనిషి ఎవరు? గవర్నమెంటుకు తెలియపరచే మనిషి ఎవరు? ఆ మనిషి కోసం మళ్ళీ ఎవరు వెడతారు? ఇది చాల అన్యాయం ఇటువంటి అవకతవకలు ఈ రూల్స్‌లో చాల ఉన్నాయి. గ్రామాలలో గ్రామోద్యోగులను part time workers గా పేర్కొంటూ rules లో చూపించారు. Part time work అంటే వీరికి రాత్రిలేదు, పగలులేదు. అందులో ముఖ్యంగా తలారులు కటిక దరిద్రులు వారు రైతులు దగ్గర పన్నులు వసూలు చేయాలన్నా ప్రభుత్వ orders అమలు జరపాలన్నా, ఖర్చులు వగైరాలు చేయాలన్నా ఎంతో ధైర్యంతో ఎదుర్కొని ప్రభుత్వం తరపున పనిచేయాల్సి యున్నది.

Mr. Speaker :—Now there are number of rules placed before this House. Supposing, some Members want to move some amendments to these rules... ఈ rules గురించి వారంతా మాట్లాడుతున్నారు. ఈ rules సరిగాలేవు. వేరే విధంగా మార్చవలసి ఉంటుందనే అభిప్రాయంతో మాట్లాడుతున్నారు. ఈ rules కు amendment move చేయడానికి scope ఉన్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లేదు.

Mr. Speaker:—If there is no specific provision for giving amendments to these rules, there is no point in criticising these rules.

Sri C. V. K. Rao :—We have got a right to move amendments to these Rules.

Mr. Speaker :—That is true. But if there is no purpose, there is no point in discussing on these Rules.

Sri C V. K. Rao :—The position is like this. Actually there is nothing to talk on the Act or on the Bill. When the Bill accompanied by rules, unless it becomes an Act, anything can be talked on the rules emanating from the Bill That is the position, Sir. Ordinance has become an Act. It is in the Bill form and unless he places we cannot discuss what is what. Therefore, they should have placed the rules. We are discussing it.

Mr Speaker :—As it is no notice of amendments has been issued so far as these rules are concerned.

Shri P. Thimma Reddy .—These rules are there, not to invite any amendments. Rules are there presented for the information of the members and all this criticism, or comment or proposal or suggestion, the Government will certainly make use of and there is scope to act to these rules.

Mr. Speaker :—At any stage in the future is there any possibility for this House to do that if any member comes forward with amendments.

Shri P. Thimma Reddy :—Not as amendments, Sir. They have got all rights and privileges to advise me.

Sri C. V. K. Rao :—Who is he to ask us. The Minister is not here to ask us.

Mr. Speaker :—I am taking up your case. Why don't you give me an opportunity. It is not the question between Mr. Thimma Reddy and C. V. K. Rao or Vavilala Gopalakrishnaiah. It is a matter between the Minister and the Members of this House. You are not asking the personal advice, guidance in this matter. The question is, when he has placed certain rules before this House, whether the members have got the right to move amendments to these rules or not. That is the point now under consideration. Can you enlighten me Mr. Raju?

Sri V. B. Raju -They have got to place the rules on the Table of the House, as is done in other cases also, within a fortnight or so.

Mr. Speaker : -That is what I am asking.

Sri V. B. Raju :-At some stage in future they have got a right to move amendments. This is one aspect Rules framed under the Act have got to be placed on the Table of the House. But as I remember when I was there, these rules have been framed under Article 309 of the Constitution. Whether the rules are placed on the Table of the House or not is the point.

Mr. Speaker :—They have not been placed on the Table of the House. Any rules framed under the Statute, have got to be placed on the Table of the House with the permission of the Speaker. Now no permission of the Speaker has been obtained for placing these rules on the Table of the House.

Sri C. V. K. Rao :—Yesterday the rules .

Mr. Speaker :—Please hear me till the end. These are the rules framed under certain provisions of the Constitution. They are not being placed under a statute on the Table of the House. This is Clause (2)

"(2) Every holder of a village office appointed under the Acts repealed by sub-section (1), before the commencement of this Act shall, not withstanding the repeal of the Acts continue to hold such office subject to such rules as may be made under the proviso to Article 309 of the Constitution."

Now under Article 309 of the Constitution, they are placing these rules on the Table of the House.

Sri V. B. Raju :—It is for the Minister and the Government to decide ...

Mr. Speaker:—It is not correct to say that they have been placed on the Table of the House. But it is correct to say that they are circulated to the Members. Am I right ?

Sri C. V. K. Rao :—I would like to contend that this House has ordered the rules to be made available to the members. When the rules are made available to the Members, it follows that the rules are placed on the Table of the House and as a matter of fact, unless the rules are placed on the Table of the House ...

Mr. Speaker :-No, No, I don't agree with your interpretation thas got to seek the permission of the Speaker under certain provision of the statute. Such a permission has not been obtained from the Speaker. Simply because, members wanted copies of the rules or the bills to be circulated to them, I directed the Minister to circulate

those things to the members. We have got to get the position examined. So, as it is the House is not considering the rules. We don't consider the Bill as it is.

Sri C. V. K. Rao :—Are you giving ruling that the rules are placed on the Table of the House and the rules do not form part of the discussion In that case you should not permit anybody to take up that thing. We have already discussed. How is it that they have not placed on the Table of the House? Is the whole thing going to be expunged ?

Mr. Speaker :—When we discovered that a particular thing has not been done in accordance with the statutory rules, the best thing is to ignore it.

Sri C. V. K. Rao :—The Bill cannot be discussed without the rules. You have ordered the Minister to place the Rules on the Table of the House and make them available to the members. Now the whole question is to make the rules available to the members.

Mr. Speaker :—We are not considering the rules.

Sri V. B Raju :—If you permit me, Sir, I will submit to the House that if they are rules under the Act, the Bill has not become an Act now. The Bill is still under discussion. Only after the Bill has become the Act, rules will be framed and unless it is mentioned in the Act that the Rules shall be placed on the Table of the House, they shall not be placed.

Mr. Speaker :—That is what I am saying.

Sri V. B. Raju :—Otherwise it will become a wrong precedent. Sir, what you have mentioned is correct. They are circulated for the opinion of the members of this House but, technically and legally and constitutionally, they have not been placed on the Table of the House because they are not mandate under the Statute.

Mr. Speaker :—What I am saying is that these rules are not placed on the Table of the House as per any provision under the Statute. What this House is now considering is the Bill as it has come before this House That is all. There is no question of considering these rules. Whether these Rules are framed under Art. 309 of the Constitution or whether they will have the force of law or not, that is a different matter, which this House is not considering at this stage.

Sri C. V. K. Rao :—How are you drawing distinction Sir. The Minister made available these rules to the members to enable them to discuss the Bill.

Mr. Speaker :—Please don't confuse one with the other the Bill with Rules. The Rules are different from the Bill. This House is only considering the Bill ; not the Rules framed under Article 309 of the Constitution. Please don't confuse with the other.

Sri C. V. K: Rao :—While discussing the Bill the rules that have emanated .

Mr. Speaker :—No, no please. There is no question..

Sri C. V. K. Rao :—How could they cease. They are not at our house, not in the hostel. It is here in this House only it has become part and parcel of this House. How can they cease their validity ?

Mr. Speaker :—I will give my ruling later on.

Sri C. V. K. Rao :—It cannot cease to have any validity. If you say that once you have given an order in this House, it must be a valid order, unless you withdraw that order. Therefore on the basis of your order, the Minister has made the rules available to us. We are now discussing these rules. Now I submit our amendments.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇప్పుడు వి. వి. రాజుగారు చెప్పింది ఒక పాయింటు. లెజిస్లేషనులో రూల్సు చేస్తే ఆ రూల్సు టేబిల్ మీద 14 రోజులలో పెట్టాలనే పాయింటు చెప్పారు. అది వేరు. ఇక్కడ వచ్చినది ఏమంటే ఇవి రూల్సా ? లేకపోతే యాక్టా ? మనం యాక్టును డిస్కస్ చేస్తున్నాము. యాక్టులో ఏమి వుందంటే—309 క్రింద రూల్సు చేశాము అని వున్నది.

Sri Vavilala Gopalakrishnaiah :—We are discussing the Act. So it becomes part of the Act.

"(3) Any legal proceeding or remedy in respect of any right, privilege, obligation or liability acquired, accrued or incurred in regard to matter relating to appointment, conditions of service and dismissal or removal under the Acts repealed by sub-section (1) and pending immediately before the commencement of this Act shall be continued or enforced subject to such rules as may be made under the proviso to article 309 of the Constitution". So it is becoming a part of it. రూల్సా, ఇదీ కలిసి ఒకటే పార్టు అయిపోయింది. రిపీల్సు అవన్నీ చేయవచ్చునని 309 క్రింద రూల్సు కూడా చేశారు. కాబట్టి అది వచ్చింది. లేకపోతే సర్క్యులేషనుకు యిబ్బందిలేదు. 309 క్రింద రూల్సు చేస్తేగాని యాక్టు అమలు జరగదు. చేశాము అని ఆక్టులో చెబుతున్నాను. కాన్‌స్టిట్యూషనులో సర్వీసెస్ కు సంబంధించిన రూల్సు తయారుచేసినప్పుడు—పబ్లిక్ సర్వీస్ కమీషను రెగ్యులేషన్సుగాని, ఏ రెగ్యులేషన్సుగాని అసెంబ్లీముందు పెట్టాలి. కాని నేను ఇప్పుడు అది తీసుకోవడంలేదు. 309 క్రింద చేసినవాటిలో రక్షణ యిస్తున్నాం. భేదాలు వున్నాయి అన్నారు. రిపీలు చేస్తున్న ఆక్ట్సు పోతున్నప్పుడు 309 లో వున్న ఆర్టికల్ ప్రకారం చేసిన రూల్సు వుంటున్నాయి. కనుక మనం ఇన్‌వాలిడేట్ చేస్తున్నది రిపీలు, వాలిడేట్ చేస్తున్నది 309 క్రింద చేసిన రూల్సు. అవి లేకపోతే సెక్షనే లేదు.

Sri V. B. Raju :— To one point I wish to draw your attention ఆర్టికల్ 309 క్రింద గవర్నమెంటు ఎంప్లాయీస్‌కుకూడా రూల్సు చేస్తారు. ఆ రూల్సు మనం టేబిల్‌మీద పెట్టలేదు. ఆ రూల్సు మనం డిస్కస్ చేయలేదు ఇప్పుడు ఎంప్లాయీస్‌ను డైరెక్టు చేస్తున్న యాక్టు—స్టాట్యూట్ మీద వున్నది కనుక దానిని రిపీల్ చేసుకుంటూ యీ బిల్లు వచ్చింది. యాక్టు రిపీల్ చేయవలసిన అవసరం వున్నది. లేకపోతే కూడా రూల్సు పబ్లిష్ చేయవచ్చునని వుండె. There was an opinion also, without reference to that Act, these rules can be actually published. But at that time, as I remember the Government thought that when the Act is under the Statute, when it is dead, why should it continue to be under the Statue? Let it be repealed. There are two aspects now. One is framing of rules under Article 309 of the Constitution and the other is repealing the Act which is a dead Act.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రాజుగారు చెప్పింది చాలా కరెక్టు. 302 ఇందులో మెన్షన్ చేయకుండావున్నట్లయితే యాక్టుకు సంబంధం లేకుండా ఒరిజినల్‌గా చేసేవారే. కానీ, దానికీ దీనికీ లింకు పెట్టారు. ఇంతవరకు ఏయే ఆక్టులలో అపీల్సు, రిపీల్సు వున్నాయో అవన్నీకూడా 308 లో ఇన్‌వాల్వ్ చేశామన్నారు. చేసినా రూల్సు వుంటాయని చెప్పాక, అది చెప్పకపోతే లేదు.

Mr. Speaker :—Have you understood properly and correctly. Those rules are made under particular Article only till the Act is passed by the Legislature. They will be in force only till the Act is passed by the Legislature. Now once that Act is passed by the Legislature those rules will not be in force. So separately that Bill is being brought forward to replace those rules.

Sri Vavilala Gopalakrishnaiah :—Please see Art. 309.

Sri C. V. K. Rao :—The Ordinance is there. For these amendments the ordinance will be in operation. It is not effected.

Sri Vavilala Gopalakrishnaiah :—Article 309 of the Constitution reads as follows;

"... ..in connection with the affairs of the State, to make rules regulating the recruitment and the conditions of service of persons appointed, to such services and posts until provision in that behalf is made by or under an Act of the appropriate Legislature under this article......"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— యాక్టు చేసిన తరువాత 30 క్రింద చేసినవి వుండవు అంటారా? ఆ రూల్సుకూడా యీ యాక్టుతో పోయాయి అంటే ఏమవుతుందో ఆలోచించాలి.

Mr. Speaker :—That is what I mean.

Sri V. B. Raju :—Legislature is competent to make the law. When that law is made, the rules become actually redundant.

Mr. Speaker :—That is exactly what I am saying.

Sri V. B. Raju .—The Bill is not for that Act.

Mr. Speaker ;—That is entirely a different thing.

Sri V. B. Raju :—This Bill is entirely a different Bill. It is not to replace the rules under Article 309. They are two independent entities. What Mr. Gopalakrishnaiah has said is that since it is mentioned here that the House is seized of the actual affair, why should not we discuss. That is what he meant actually as I understand. It was not necessary for the Government to incorporate actually or mention that Art. 309 in this. It was not necessary, he said. ..That is what I understood.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 309 మెన్షన్ చేశారు కనుకనే రూల్సు వచ్చాయి. అది మెన్షన్ చేయకపోతే యాక్టు రద్దు అవుతుంది కాని ఫర్దర్ ప్రొసీడింగ్సు వుండవు.

Mr. Speaker :—Whatever it may be this Bill is intended to replace certain rules framed under Article 309. But the provisions of the Bill are entirely different. It is not as though the Bill seeks to replace the rules under Art. 309.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దీనిలో 309 క్రింద చేసిన రిపీల్ అయిపోయాయంటారా? మంత్రి గారిని చెప్పమనండి.

Mr. Speaker :—It is clear. Why should he say that? What I am saying is, so far as this bill is concerned, this Bill is not intended to repeal those rules or whatever it may be, nor affirm those things or approve those things, so far as this House is concerned with the Bill as it is.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇందులో అపీల్సు అవి అందులోకి యిచ్చామన్నారు.

Mr. Speaker :—Unless they come forward with separate provision in the Act to enable the Government to come forward with rules and place them again on the Table of the House, under any other Statute they will not have power in framing the rules.

Sri V. B. Raju :—Let the misunderstanding be cleared, Sir.

Mr. Speaker :—There must be an enabling provision for the Government to frame the rules and place them on the Table of the House.

Sri C. V. K. Rao :—I would like to say that there has been an Ordinance in force. This Bill is intended to replace that Ordinance. The Ordinance is in force. Under that Ordinance and under the provisions of the Constitution, the rules have been framed and they are before this House. The Ordinance will be continued for six months. So along with the Bill we are discussing the rules. These rules were framed and printed in June and they are being discussed and we have a right to move amendments within the stipulated time.

Mr. Speaker :—In the history of legislation, anywhere not only in this country or in any country, has there been one single instance where the Act as well as the rules have been considered together?

Sri C. V. K. Rao :—Here there is Ordinance.

Mr. Speaker :—What is what I am saying. Is it the question of Bill and the Rules? Here the rules are emanated.

Sri C. V. K. Rao :—I agree with you, Sir.

Mr. Speaker :—There is an enabling provision and under that provision, the Government will frame rules and place them before the House.

(Sri C. V. K. Rao stands to say)

Mr. Speaker :—Mr. Rao, only Bill contains clauses. These clauses are considered first and the rules which are legally to be framed are considered afterwards.

Sri C. V. K. Rao :—The ordinance was there. Was it not a fact that the Governor has passed the ordinance on 22-5-1969?

Sri V. B. Raju :—This is a bill. It is clearly said in the short-title and in the subsequent clauses also that it is a Bill to repeal a particular Act which is on the statute. In fact, no rules may be framed in this Bill when it becomes an act. Now no rules are before this House. Sri Vavilala Gopalakrishnayya has said that Article 309 is mentioned in this Bill, under which rules have been made and so this may be considered because it is mention in the Bill. I do not think the House has a right to go into the rules unless they are placed on the table of the House They have not been placed on the table of the House. With your permission, I can say that many papers are circulated in the House and every paper is not placed on the Table of the House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమరు ఒక ప్రశ్న మమ్మల్ని అడిగారు— ఎక్కడైనా బిల్లు, రూల్సు కలిపి ఒకే సారి చర్చించడం ఏ శాసన సభలోనైనా ఉన్నదా అని. ఒక ఆక్టును రూల్సు ద్వారా రిపీల్ చేస్తున్నారు.

శ్రీ వి. బి. రాజు :—రూల్సు ప్రకారం కాదు. బిల్లు ప్రకారం రిపీలు చేస్తున్నాము.

Sri G. Sivaiah :—Article 309 of the Constitution reads like this :

"309. Subject to the provisions of this Constitution, Act of the appropriate Legislature may regulate the recruitment, and conditions of service of persons appointed, to public services and posts in connection with the affairs of the Union or of any state."

This clearly shows that the Legislature has got a right to frame rules under an Act. As far as this Bill is concerned, it is not concerned with any rules. Further, the proviso says: "Provided that

it shall be competent for the President or such person as he may direct in the case of services and posts in connection with the affairs of the Union, and for the Governor of a State or such person as he may direct in the case of services and posts in connection with the affairs of the State, to make rules regulating the recruitment and the conditions of service of persons appointed, to such services and posts until provision in that behalf is made by or under an act of the appropriate Legislature under this Article, and any rules so made shall have effect subject to the provisions of any such a Act·"

Mr. Speaker :—The Ordinance issued by the Governor does not contain any rules. All the rules which are now before the House do not form part of the Ordinance.

శ్రీ సి. వి. కె. రావు :— పార్ట్ ఆఫ్ ది ఆర్డినెన్సు అనడంలేదు.

Mr. Speaker :—Whatever Ordinance was passed by the Governor is sought to be replaced by this Bill, and after this Bill is passed in this House and in the Council then the Government have to come forward with the rules.

శ్రీ సి. వి. కె. రావు :— అర్డినెన్సుకు రూల్సు భాగం అనడంలేదు. "Every Holder of village office appointed under the Acts repealed by sub-section (1) before the commencement of this Act shall, notwithstanding the repeal of the Act, continue to hold such office subject to such rules as may be made under the proviso to Article 309 of the Constitution·

ఆర్డినెన్సులో ఇది భాగం. 309 క్రింది ప్రభుత్వం వారు రూల్సు ఫ్రేమ్ చేశారు. ఆర్డినెన్సు మే 22 వచ్చింది. రూల్సు జూన్ 26న వచ్చాయి.

Mr· Speaker ;—As has been rightly observed by Sri V· B. Raju there was no need for the Government to mention that portion at all in that Clause. I can tell you for your information that, even if you pass as it is, those rules will not get the force of law.

Sri C. V. K. Rao :—That is not our contention. Our contention is that the rules have been placed here.

Mr. Speaker :—I have given my ruling that these rules have been circulated to the Members only for favour of information; they are not being placed on the Table of the House, nor is this considered as those rules at all, as they are. We are only concerned with this Bill. Under this, rules are placed on the Table of the Houses and Members will get a right to give notice of amendments and then move also amendments; as it is, these rules will not acquire the force of law, unless they are again placed before the House.

Sri C. V. K. Rao :—Without any reference to the rules, discussion becomes irrelevant. I can raise a point of Order.

Mr. Speaker :—Unnecessary.

Sri C. V. K· Rao : —No reference to these rules need be made here?

Mr. Speaker :—Because it is unnecessary·

Sri G. Sivaiah :—It is clearly stated here: "Every holder of a village office appointad under the Acts repealed by sub-section (1) before the commencement of this Act shall, notwithstanding the repeal of the Act, continue to hold such office subject to such rules as may be made under the proviso to Article 309 of the Constitution." Here, it is specifically said that the rules will continue because the Acts have been repealed, and the rules will continue notwithstanding the fact that the Government will make rules in future.

Mr. Speaker :—Whatever is stated in the clause, as per Article 309 of the Constitution the moment the Bill is passed by the Legislature, those rules framed under Art. 309 of the Constitution cease to have any force of law.

Sri G. Siviah :—Kindly pardon me in my differing from you

Mr. Speaker :— They have got to be substituted by a Act of the Legislature.

Sri G. Siviah :—Even otherwise, Sir, under the Article, till the President or the Governor makes rules regulating the recruitment and the conditions of service of persons appointed, to such services and posts until provision in that behalf is made by or under an Act of the appropriate Legislature under the Article, any rules so made shall have effect subject to the provisions of any such Act. Therefore, Sir, no provision is made in this Bill, and till such a provision is made in the Act, the rules shall continue. Now, the Government is referring to the rules made under Article 309. Therefore, since this Bill refers to the rules already made, those rules also may be discussed whether they have been placed on the Table or not.

శ్రీ పి. సుబ్బయ్య :— అసలు ఈ రూల్సు చర్చించేందుకు వీలున్నదా లేదా అనేది పాయింటు. వీలున్నది అని ఒప్పుకోవాలి. పాత చట్టాలు వాటి క్రింద రూల్సు ఆర్డినెన్సు క్రింద రపీలైనవి. ఐన తరువాత మన పొజిషనుఏమిటి Government cannot be in a vaccum. ఏదోఒకటి ఉండాలి. దానికే 309 క్రింద రూల్సు తెచ్చారు వాటికి లీగల్ ఫోర్సు ఉంది.

Mr. Speaker :—After the Bill is pased by this House replacing the Ordinance, there is no question of framing rules under the Constitution.

Sri P. Subbayya :—It is being framed.

Mr. Speaker :—There is a provision made under the Constitution to cover a particular emergency, when there was no Act or legislation. Those rules will be in force till a Bill is passed by the Legislature.

Sri P. Subbayya :—What is the Act in force now?

Mr. Speaker :—Once the Act is passed, then the question of framing rules arises.

Sri P. Subbayya :—What is the Act in force now?

Mr. Speaker :—There is a Bill to replace the Ordinance.

Sri P. Subbayya :—How can the Government run? It cannot run in a vacuum. So, they have come under Article 309. After the Bill is passed, there is no question of framing the rules under the Constitution.

Sri V. B. Raju :—Even without repealing this Act—and this was passed in Madras State, the rules under Article 309 of the Constitution can be in operation. That is an entirely an independing thing which is not before the House. Those rules will actually survive till legislation is made by the Assembly. As a subsequent thing if the Government wants legislation they may bring it. Otherwise, rules under Article 309 will remain.

శ్రీ సి. వి. కె. రావు :— నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను రెయిజ్ చేస్తున్నాను.

The Andhra Pradesh (Andhra Area) Proprietary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Officers Laws (Repeal) Ordinance, 1969.

వచ్చినదానిమీద జి. ఓ. నం. 608 రెవెన్యూ డేటెడ్ 20-6-69 క్రింద ఫ్రేమ్ అయినాయి. ఆర్డినెన్స్‌క్రింద ఫ్రేమ్ అయినాయి కనుక అవి ఆపరేషనులో ఉన్నాయా లేవా? ఉన్నాయని నా ఉద్దేశ్యము. తమరు ఏమంటారు?

Mr. Speaker :—I have already given my ruling. These rules do not form part of the Bill. And this present Bill is intended only to replace the Ordinance and no rules form part of the Ordinance. That is all. Copies of the rules which have been circulated to the Members do not form part of the Bill, That is what I have been telling. And this provision, "subject to such rules ..." is redundant Now, we can go ahead.

శ్రీ సి. వి. కె. రావు :—తమరు డిస్కషనుకు చెప్పారు.

Mr. Speaker :—I am asking the Government another thing. I think they should provide some kind of an enabling provision in this Bill for framing rules under this legislation.

Sri V. B. Raju :—It is not necessary. As I have submitted, this Bill is to repeal the Act which is on the statute. Suppose this Act is not repealed, the Bill would not have been there and the Ordinance would not have been there.

Even then rules framed under Article 309 would be there, till the Legislature feels necessary to prepare a law replacing those rules. Now, that is not being done. The only misunderstanding hereis, as you have correctly put it, the rules have been circulated for the information of the Members; it is because Article 309 is

mentioned in this repealing Act, and that may not be necessary. Even without that, repeal could have been made. That led to a misunderstanding. Therefore, it is not correct to say that the rules should be discussed by this House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆర్డినెన్సుకి బిల్లుకి ఒక అక్షరంకూడా తేడా లేదు. ఆ విషయం మాజీ రివిన్యూ మంత్రిగారు, ఇప్పటి మంత్రిగారుకూడా ఒప్పుకుంటారనుకుంటాను. ఆర్టికలు 309 దానిలో ఎందుకు మెన్షను చేశారంటే కొన్ని ప్రావిజన్సు రద్దు చేస్తున్నామన్న వాటిక్రింద యిదివరకు సంక్రమించిన హక్కులు పోకుండా గార్డు చేస్తాయి. రూల్సు టేబిలు మీద పెట్టారా లేదా అనే క్వశ్చను లేదు. దానిమీద చెప్పడానికి వీలులేకపోతే డిస్కషన్ లేదు. వి.బి. రాజు గారు ఆర్టికల్ 309 గురించి మెన్షన్ చేయకుండా.......

శ్రీ వి. బి. రాజు :— ఈ బిల్లు రాలేదు అనుకోండి. ఆర్టికల్ 309 క్రింద అధికారం లేదా ?

శ్రీ సి. వి. కె. రావు :—ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆర్టికల్ 309 క్రింద చేయకపోతే ఆక్టులో హక్కులు వున్నాయి, సుప్రీంకోర్టు పారిశీటరీ పాయింటు స్ట్రయిక్ డౌన్ చేసినది కాని తక్కిన పాయింట్సు చెయలేదు. దానిని రిపీలు చేయడం ఎప్పుడు అవసరం అంటే రెండు ప్రొవిజన్సు ఉన్నప్పుడు ఒకటి రిపీల్ చేయాలి. చేయక పోతే పేరలల్‌గా ప్రొవిజన్సుకు చోటు లేకపోతుంది. ఆర్టికల్ 309 క్రింద ఆక్టు చేసినా చేయకపోయినా అవి శాసనంగా ఉంటాయి. They stand as equal to the law.

శ్రీ వి. బి. రాజు :—ఈ రూల్సును డిస్కస్ చేయడమా, చేయకపోవడమా అనేది మన ముందు వున్నది.

శ్రీ సి. వి. కె. రావు :—కన్సిడర్ చేశాము.

Mr. Speaker :—I have already given my ruling that the rules do not form part of the Bill. This House cannot discuss those rules; that is the end of it. The ques ion is :

"That the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill, 1969, be read a first time".

The motion was adopted.

Sri P. Thimma Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill, 1969, be read a second time",

Mr. Speaker :—Motion moved.

Sri C. V. K. Rao :—Yes, Sir. I beg to move:

"That the Bill be circulated for eliciting public opinion."

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The rules are more important. The rules when they come we can certainly consider. As it is, I don't think you are pressing your amendment.

Sri C. V. K. Rao :—Sir, I am pressing my amendment.

Mr. Speaker :—The question is :

"That the Bill be circulated for eliciting public opinion".

The amendment was declared negatived.

Sri C. V. K. Rao pressed for Division.

[The House then divided.]

Ayes: 23 Noes; 34

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill, 1969, be read a second time."

The motion was adopted.

CLAUSES 2 TO 4

Mr. Speaker :—The question is :—

"That Clauses 2 to 4 do stand part of the Bill",

The motion was adopted.

Clauses 2 to 4 were added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :—The question is :

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Thimma Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill, 1969, be read a third time."

Mr. Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: —అధ్యక్షా, ఇప్పుడు ఫార్మలుగా ఇది పాస్ అయిపోతుంది. పాత ఆక్టు రద్దు అయిపోతుంది. తమరు చెప్పినట్లు ఆర్టికల్ 309 క్రింద వచ్చినరూల్సు ప్రధానముగా మిగిలిపోతాయి. ఇదివరకు అప్పాయింటు అయినవారు ప్రొటెక్ట్ కావడానికి అవకాశమువుంది. దీనిలో విలేజి ఆఫీసర్లకు కొన్నియిబ్బందులువున్నవి. సామాన్య ప్రజానీకానికి కొన్ని ఇబ్బందులున్నవి. ఒకసారి కన్సల్టుచేసి ఏమైనా మార్పుచేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి: —తప్పనిసరిగా ఆలోచిస్తాము.

Mr. Speaker :— The question is.

"That the Andhra Pradesh (Andhra Area) Proprietary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill 1969, be read a third time."

The motion was adopted.

Mr. Speaker ;-- The House now stands adjourned till 8.30 A. M, tomorrow.

(The House then adjourned till Half-Past-Eight of the Clock on 23rd August. 1969)